అక్షర విజేత
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
జిల్లాల అనుబంధం

B. ANIL KUMAR
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
కావలెను
విజేత చానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు: 7702866885, 9059324231

సంపుటి - 04 సంచిక - 242 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ ఆదివారం 29 సెప్టెంబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 16 వెల రూ. 6/-

## కాంగ్రెస్ కొరివితో తల గోక్కుంటోంది

- హైడ్రా కూల్చివేతల్లో అంతా హిందూ బాధితులే
- కేంద్రమంత్రి బండి సంజ్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్ అక్షర విజేత,**
చెరువుల్లో అక్రమ నిర్మాణాలపై ఫోకస్ పెట్టిన హైడ్రా జెట్‌స్పీడులో కూల్చివేతలు చేపట్టింది. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో పేదలకు చెందిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. దీంతో హైడ్రాపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా హైడ్రా కూల్చివేతలపై కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. హైడ్రా తీరుపై కేంద్ర మంత్రి స్వయంగా పాట పాడి వినిపించారు. 'పారాణి ఇంకా ఆరలేదు. తోరణాల కల వాడనేలేదు అంటూ పాట పాడి సెటైర్లు విసిరారు. ఇప్పటి వరకు జరిగిన కూల్చి వేతలన్నీ హిందువులవే అంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. ముస్లింలకు సంబంధించిన ఏ ఒక్క బిల్డింగ్ కూల్చలేదన్నారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ కొరివితో తల గోక్కుంటోందని అన్నారు. హైడ్రాకు బీజేపీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. కానీ హైడ్రా నిర్ణయం వల్ల పేదలు రోడ్డున పడ్డారని మండిపడ్డారు. రేపు మూసీ వల్ల పేద ప్రజలకు తీరని అన్యాయం జరగనుందన్నారు. మూసి పేరిట లేని ఇబ్బందులు తెస్తున్నారని తెలిపారు. గతంలో ఒకాయన ఇలా అని ఫామ్ హౌస్ లో పడుకున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. జీతాలు ఇవ్వడానికి, రుణమాఫీ, ఆరు గ్యారెంటీలకు డబ్బులు లేవని.. లోకల్ బాడి ఎన్నికల్లో కాంగ్రెస్ పూర్తిగా డౌన్ అవుతుందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ఒకటే గతి పడుతుందని హెచ్చరించారు. తెలంగాణ మరో

2లో

# వేర్పాటువాదం.. రక్తపాతానికి చోటులేదు

- బిజెపి పాలన కోరుకుంటున్న కాశ్మీర్‌లో ప్రజలు
- మూడో విడత ప్రచారాంలో ప్రధాని మోడీ



**హైదరాబాద్ అక్షర విజేత,**
తొలి రెండు విడతల పోలింగ్ అనంతరం జమ్మూకశ్మీర్లో తొలిసారి పూర్తి మెజారిటీతో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమైందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. అక్టోబర్ 1న తుది విడత పోలింగ్ నేపథ్యంలో శనివారంనాడిక్కడ జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ పాల్గొన్నారు. ఉగ్రవాదం, అవినీతి అంశాలకు సంబంధించి కాంగ్రెస్, దాని భాగస్వామ్య పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్, మెహబూబా ముఫ్తీ
సారథ్యంలోని పీడీపీపై విమర్శలు గుప్పించారు. మొదటి రెండు విడతల పోలింగ్ సరళితో బీజేపీ తొలిసారి జమ్మూకశ్మీర్‌లో పూర్తి మెజారిటీ సాధించడం ఖాయమైంది. బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు. రెండు విడతల్లో ప్రజలు భారీగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో బీజేపీ గెలుపు తథ్యమైందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ప్రజల అభిమతంతో తొలిసారి జమ్మూకశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పడనుందని, ఇక్కడ ఎన్నో ఆలయాలు ఉన్నాయని, ఈ అవకాశాన్ని వదులుకోవద్దని, బీజేపీ ప్రభుత్వం ప్రజల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తుందని భరోసా ఇచ్చారు. జమ్మూకశ్మీర్‌లోని కాంగ్రెస్, ఎన్‌సీ, పీడీపీల 'మూడు కుటుంబాల' పాలనతో ప్రజలు విసిగిపోయారని, ప్రజలు శాంతిని కోరుకుంటున్నారని ప్రధాని అన్నారు. అవినీతి, ఉద్యోగాల్లో వివక్ష తిరిగి చోటుచేసుకోరాదని, వేర్పాటువాదం, రక్తపాతానికి ఇంకెంత మాత్రం చోటులేదని ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడి ప్రజలు శాంతిని కోరుకుంటున్నారు. తమ పిల్లలకు మంచి భవిష్యత్తును

2లో

## డిక్లరేషన్ ఇచ్చే ఉద్దేశ్యం లేక తిరుమల పర్యటన రద్దు

- పూటకో మాట మాట్లాడడం జగన్‌కు అలవాటే
- హోంమంత్రి అనిత ఘాటు విమర్శలు




2

**గుంటూరుఅక్షర విజేత,**
డిక్లరేషన్ ఇచ్చే ఉద్దేశం లేకనే జగన్ తిరుమల పర్యటనను ఆపేసుకున్నారని ఏపీ హోంమంత్రి అనిత ఆరోపించారు. శనివారం ఉదయం మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ పూటకో మాట జగన్‌కు బాగా అలవాటుగా మారిందని విమర్శించారు. జగన్ ఆఖరి నిమిషంలో తిరుమల పర్యటన ఆపేసుకున్నారని, నోటీసులు ఇచ్చారంటూ అబద్దాలు చెబుతున్నారని ఆరోపించారు. అసత్యాలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని దుమ్మెత్తిపోశారు. ఒక్క నాయకుడినైనా గృహనిర్బంధం చేశారా అని ప్రశ్నించారు. జగన్‌ను రావద్దని ఎవరూ నోటీసు ఇవ్వలేదే అని అన్నారు. తిరుమలకు వెళ్లడానికి జగన్‌కు ఇష్టం లేదనీ, డిక్లరేషన్ ఇచ్చే ఉద్దేశం లేకనే పర్యటన ఆపేసుకున్నారనీ అనిత అన్నారు. పూటకో మాట జగన్‌కు బాగా అలవాటుగా మారిందని అనిత విమర్శించారు. జగన్ ఆఖరి నిమిషంలో తిరుమల పర్యటన ఆపేసుకున్నారు. నోటీసులు ఇచ్చారంటూ అబద్దాలు చెబుతున్నారు. అసత్యాలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారు. ఒక్క

## తెలంగాణలో బతుకమ్మ సందడి

- తొమ్మిది రోజుల పాటు సాగనున్న పూలపండగ



**వరంగల్,అక్షర విజేత,**
తెలంగాణ పూల జాతరకు వేళైంది..తెలంగాణ ఆడబిడ్డలు ఎంతో సంబురంగా జరుపుకునే పండుగ బతుకమ్మ రానే వచ్చేసింది. ప్రతీ యేటా భాద్రపద అమావాస్య మొదలు ఆశ్వీయుజ శుక్ల అష్టమి వరకు తొమ్మిది రోజులు బతుకమ్మ పండుగ జరుపుకుంటారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు జీవన విధానానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ వేళ తొమ్మిది రోజుల పాటూ రాష్ట్ర వ్యాప్తంగా ఊరూ వాడా ఎక్కడ చూసినా సందడే కనిపిస్తుంది. మహిళలు ఆడిపాడి ఆనందిస్తారు. ఊరూరా మహిళల సందడి కనువిందు చేయనుంది. ఈ తొమ్మిది రోజుల పాటు మహిళలు రోజుకో విధమైన బతుకమ్మను పేర్చి పండుగ సంబరాలు

2లో

## కాంగ్రెస్‌లో బిసిలకు పెద్దపీట

- త్వరలోనే కార్యవర్గం కూర్పుపై చర్చిస్తా
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



2

**హైదరాబాద్ అక్షర విజేత,**
భవిష్యత్‌లో బీసీలకే ఎక్కువ సీట్లు ఇస్తామని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. గాంధీభవన్‌లో మీడియా ప్రతినిధులతో మహేష్ కుమార్ గౌడ్ చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలోనే టీపీసీసీ కార్యకర్గ విస్తరణ చేపడతామని.. డీసీసీ బాధ్యతలు ఎమ్మెల్యేలకు ఇవ్వాలనే ప్రతిపాదన ఉందని వెల్లడించారు. పీసీసీ కార్యకర్గ విస్తరణపై త్వరలోనే ఏఐసీసీ

# కాంగ్రెస్ కొరివితో తల గోక్కుంటోంది

శ్రీలంక కాబోతోందంటూ కేంద్రమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ నిధులే అంశంగా ఎన్నికలకు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు సిద్ధమా అంటూ సవాల్ విసారారు. గతంలో ఇచ్చిన నిధులపై లోకల్ బాడి ఎన్నికలకు రావాలి అంటూ రెండు పార్టీలకు బండి ఛాలెంజ్ విసిరారు. బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని మనవి చేశారు. అలాగే హిందువులపై జగన్ మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి నైతికంగా ఫెయిల్ అయ్యారన్నారు. మక్కా , వాటికన్ సిటీలకు వెళితే కొన్ని నిబంధనలు ఉంటాయని.. దానిమీద మాట్లాడే దమ్ము జగన్మోహన్ రెడ్డికి ఉందా అని ప్రశ్నించారు. హిందువులపై మాట్లాడి జగన్‌మోహన్ రెడ్డి మరింత అపవాదు మూటగట్టు కున్నారన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో దళితులకు గుడి ప్రవేశం ఇవ్వలేదని.. అదే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ఫాలో అవుతున్నారన్నారు. మదర్సలపై మాట్లాడే అర్హత ఒవైసీకి లేదన్నారు. ఓల్డ్ సిటీ న్యూ సిటీ ఎందుకు కాలేదని ప్రశ్నించారు. గతంలో కేసీఆర్.. బండి సంజయ్‌ను బచ్చగాడు అన్నాడు.. బచ్చగాడి దమ్ము ఏంటో చూశారు అంటూ బండి సంజయ్ పేర్కొన్నారు.

# డిక్లరేషన్ ఇచ్చే ఉద్దేశ్యం లేక తిరుమల పర్యటన రద్దు

డిక్లరేషన్ ఇచ్చే ఉద్దేశ్యం లేక తిరుమల పర్యటన రద్దు
పూటకో మాట మాట్లాడడం జనగ్‌కు అలవాటే

నాయకుడినైనా గృహనిర్బంధం చేశారా ఆయన్ను రావద్దని ఎవరూ నోటీసు ఇవ్వలేదే? తిరుమల వెళ్లేందుకు జగన్‌కు ఇష్టం లేదు. డిక్లరేషన్ ఇచ్చే ఉద్దేశం లేకనే పర్యటన ఆపేసుకున్నారు. ప్రసాదం ఇస్తే పక్కన పెట్టేవాళ్లు రుచి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. లడ్డూ రుచిపై మాట్లాడిన జగన్.. ఏరోజైనా తిరుమల లడ్డూ తిన్నారా? ఆయనకు ప్రసాదం ఇస్తే టిష్యూ పేపర్‌లో చుట్టి పక్కన పెట్టేస్తారు. అక్షింతలు వేస్తే దులుపేసుకున్న సందర్భాలు ఎన్నో చూడలేదా? డిక్లరేషన్ ఇవ్వమంటే దళితుల అంశాన్ని ముడిపెడుతున్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. మానవత్వంపై ఆయన మాట్లాడుతుంటే.. ఆ పదమే సిగ్గుపడుతుంది. శుక్రవారం జగన్ పర్యటన సందర్భంగా ఒక్కరినైనా బైండోవర్ చేశామా? సెక్షన్ 30 యాక్ట్ చేస్తే తనకే అది జారీ చేసినట్లు కథలు అల్లారని అనిత తెలిపారు.

# తెలంగాణలో బతుకమ్మ సందడి

జరుపుకుంటారు. చిన్నా పెద్దా వేడుకలలో పాల్గొంటారు. ముచ్చటగా ముస్తాబై బతుకమ్మలు తయారు చేసి అంతా కలసి ఆడిపాడతారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మతో సంబరాలు ముగుస్తాయి. అలిగిన బతుకమ్మ ఒక్క రోజు మినహా మిగతా ఎనిమిది రోజులు వైవిధ్యమైన నైవేద్యాలు అమ్మవారికి సమర్పిస్తారు. తీరొక్క పూలను అందంగా స్తూపం, శంఖం, గోపురం ఆకారంలో అమర్చుకుంటారు. బతుకమ్మను ప్రధానంగా తంగేడు పూలు, గునుగు, గుమ్మడి, మందార, బంతి, చేమంతి, అడవి చామంతి, గోరింట, బీర పువ్వులతో పేరుస్తుంటారు. ఈ ఏడాది బతుకమ్మ పండుగ అక్టోబర్ 2 నుంచి 10 తేదీ వరకు జరుపుకోనున్నారు. ఈ యేడు విస్తారంగా కురిసిన వర్షాలతో ఎటు చూసిన అడవి పూలు అందంగా విరబూసి పలకరిస్తున్నాయి. అలాగే చెరువుఉల జలకళను సంతరించుకున్నాయి. భక్తితో బతుకమ్మను పూజించేందుకు మహిళలు సిద్ధంగా ఉన్నారు. తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి సమర్పించే నైవేద్యాలకు అనుగుణంగా బతుకమ్మ పేర్లు కూడా ఉంటాయి. సద్దుల బతుకమ్మ చివరి రోజు పోయిరా బతుకమ్మ అంటూ వాటిని నీటిలో వదిలి ఆడవాళ్ళు అమ్మవారికి నమస్కారం చేసుకుంటారు.

# కాంగ్రెస్‌లో బిసిలకు పెద్దపీట

హైదరాబాద్ అక్షర విజేత,

పెద్దలను కలుస్తామని పేర్కొన్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేల చేరికలతో స్థానిక కాంగ్రెస్ నేతలు ఇబ్బంది పడుతున్నది వాస్తవమేనని.. కొత్త పాత నేతల మధ్య సమన్వయం కోసం ప్రయత్నిస్తు న్నామని చెప్పారు. మల్లన్న సాగర్ బాధితులకు న్యాయం చేయాలన్న బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు మల్లన్న సాగర్ బాధితుల కన్నీళ్లు హరీష్ రావుకు కనిపించలేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మల్లన్న సాగర్ నిర్వాసితులను పరామర్శించేందుకు మేము వెళ్తే మమ్మల్ని పోలీసులు అరెస్ట్ చేయలేదా అని నిలదీశారు. మల్లన్న సాగర్ బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివిధాలా న్యాయం చేస్తోందన్నారు. హైడ్రా, మూసీ అభివృద్ధితో సామాన్యులకు కొంత ఇబ్బందైనా.. హైదరాబాద్ మొత్తానికి లాభం జరుగుతుందని స్పష్టం చేశారు.

# వేర్పాటువాదం..రక్తపాతానికి చోటులేదు

హైదరాబాద్ అక్షర విజేత,

తొలి రెండు విడతల పోలింగ్ అనంతరం జమ్మూకశ్మీర్లో తొలిసారి పూర్తి మెజారిటీతో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమైందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. అక్టోబర్ 1న తుది విడత పోలింగ్ నేపథ్యంలో శనివారంనాడిక్కడ జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ పాల్గొన్నారు. ఉగ్రవాదం, అవినీతి అంశాలకు సంబంధించి కాంగ్రెస్, దాని భాగస్వామ్య పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్, మెహబూబా ముఫ్తీ సారథ్యంలోని పీడీపీపై విమర్శలు గుప్పించారు. మొదటి రెండు విడతల పోలింగ్ సరళితో బీజేపీ తొలిసారి జమ్మూకశ్మీర్‌లో పూర్తి మెజారిటీ సాధించడం ఖాయమైంది. బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు. రెండు విడతల్లో ప్రజలు భారీగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో బీజేపీ గెలుపు తథ్యమైందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ప్రజల అభిమతంతో తొలిసారి జమ్మూకశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పడనుందని, ఇక్కడ ఎన్నో ఆలయాలు ఉన్నాయని, ఈ అవకాశాన్ని వదులుకోవద్దని, బీజేపీ ప్రభుత్వం ప్రజల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తుందని భరోసా ఇచ్చారు. జమ్మూకశ్మీర్‌లోని కాంగ్రెస్, ఎన్సీ, పీడీపీల 'మూడు కుటుంబాల' పాలనతో ప్రజలు విసిగిపోయారని, ప్రజలు శాంతిని కోరుకుంటున్నారని ప్రధాని అన్నారు. అవినీతి, ఉద్యోగాల్లో వివక్ష తిరిగి చోటుచేసుకోరాదని, వేర్పాటువాదం, రక్తపాతానికి ఇంకెంత మాత్రం చోటులేదని ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడి ప్రజలు శాంతిని కోరుకుంటున్నారు. తమ పిల్లలకు మంచి భవిష్యత్తును ఆశిస్తున్నాను. ఆ కారణంగానే జమ్మూకశ్మీర్ ప్రజలు బీజేపీ పాలన రావాలని కోరుకుంటున్నారు' అని మోదీ అన్నారు. 2016 సెప్టెంబర్ 18న భారత్ చేపట్టిన సర్జికల్ దాడులను ప్రధాని గుర్తుచేస్తూ, సరిహద్దు ఉగ్రవాదంపై సర్జికల్ దాడులతో ప్రపంచానికి తాము విస్పష్టమైన సందేశం ఇచ్చామని, ఇది న్యూ ఇండియా అని, ఉగ్రవాదాన్ని సహించేది లేదని చాలా స్పష్టంగా తెలియజేశామని అన్నారు. ఉగ్రవాదులు తెగబడితే వారెక్కడున్నా మోదీ వెతికి పట్టుకుంటారనే విషయం వారికి బాగా తెలుసునన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం సర్జికల్ దాడులకు ఆధారాలు చూపెట్టమని ఆర్మీని నిలదీస్తోందని ప్రధాని విమర్శించారు. కాగా, అక్టోబర్ 1న జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల తుది (మూడవ) విడత పోలింగ్ జరుగనుంది. అక్టోబర్ 8న ఫలితాలు వెలువడతాయి.

# ధరలు పెరుగుతున్నా

దేశ రాజధాని ఢిల్లీ-ఎన్సీఆర్ సహా దేశంలోని ఎనిమిది ప్రధాన నగరాల పరిధిలో ఇండ్ల ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. గతేడాదితో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో దేశవ్యాప్తంగా సగటున 12 శాతం ధరలు వృద్ధి చెందాయి. ఢిల్లీ-ఎన్సీఆర్ పరిధిలో గరిష్టంగా 30 శాతం ఇండ్ల ధరలు పెరిగాయని క్రెడాయ్, రియాల్టీ కన్సల్టెంట్ సంస్థ కొల్లియర్స్, డెటా అనలిటిక్స్ సంస్థ లియాసెస్ ఫోరాస్ సంయుక్త నివేదిక తెలిపింది.ప్రతి ఒక్కరూ సొంతింటి కల సాకారం చేసుకునేందుకు ప్రయత్నిస్తుండటంతో రియల్ ఎస్టేట్ రంగం పాజిటివ్ గా ఉందని క్రెడాయి అధ్యక్షుడు బొమన్ ఇరానీ తెలిపారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్ పరిధిలో ఎస్ఎఫ్టీ ధర ఏడు శాతం వృద్ధితో రూ.10,530 నుంచి రూ.11,290లకు చేరుకుంది. గుజరాత్ లోని అహ్మదాబాద్ లో 13 శాతం ధరలు పెరిగాయి. గతేడాది జూన్ త్రైమాసికంలో ఒక ఎస్ఎఫ్టీ రూ.6505 పలికితే ఈ ఏడాది తొలి త్రైమాసికంలో రూ.7,355లకు పెరిగింది.ఢిల్లీ తర్వాతీ స్థానంలో కర్ణాటక రాజధాని బెంగళూరు నిలిచింది. బెంగళూరులో ఇండ్ల ధరలు 28 శాతం పెరిగాయి. గతేడాది జూన్ త్రైమాసికంలో ఒక ఎస్ఎఫ్టీ రూ.8688 ఉంటే 2024-25లో రూ.11,161లకు చేరాయి. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఆరు శాతం ధరలు పెరిగాయి. గతేడాది రూ.7315 పలికిన ఒక ఎస్ఎఫ్టీ.. ఈ ఏడాది రూ.7,745లకు చేరుకున్నది. ముంబై మెట్రో పాలిటన్ రీజియన్ (ఎంఎంఆర్) పరిధిలోనూ ఆరు శాతం ధరలు పెరిగాయి. ఎంఎంఆర్ పరిధిలో ఒక ఎస్ఎఫ్టీ ధర రూ.19,111 నుంచి రూ.20,275లకు చేరుకున్నది. పుణెలో ఒక ఎస్ఎఫ్టీ ధర 13 శాతం వృద్ధి చెందింది. గతేడాది రూ.8,540 పలికితే ఈ ఏడాది రూ.9,656లకు దూసుకెళ్లింది.ఇక తమిళనాడు రాష్ట్ర రాజధాని చెన్నైలో ఇండ్ల ధరలు ఫ్లాట్ గా కొనసాగుతున్నాయి. ఇండ్ల ధరలు పెరిగినా సేల్స్ లో వృద్ధి రేటు



నమోదవుతుందని లియాసెస్ ఫోరాస్ ఎండీ పంకజ్ కపూర్ తెలిపారు. గత కొన్ని త్రైమాసికాలుగా ఇండ్ల మార్కెట్ ఆరోగ్యకరమైన పురోగతి సాధిస్తోందని కొల్లియర్స్ ఇండియా సీఈఓ బాదల్ యాగ్నిక్ తెలిపారు. సుస్థిరంగా వడ్డీరేట్లు కొనసాగడంతోపాటు బడ్జెట్ లో రాయితీలు ప్రకటించడంతో హౌసింగ్ మార్కెట్ పుంజుకుంటున్నదన్నారు.

# భూ.. భూ.. భూకంపం!

ఎండకాలం.. సాయంత్రం దాటి రాత్రి అడుగుపెడుతున్న సమయం. మా ఇంటి వాకిట్లో ఎప్పటిలాగానే నీళ్లు చల్లి.. నులక మంచాలు, వాటిమీద దుప్పట్లూ పరిచారు. ఆరోజు నేనూ, నాన్న ఏడింటికే అన్నం తినేసి.. ఎవరి మంచంపైన వాళ్లం పడుకున్నాం.అప్పటికి మూడు రోజులైంది.. అక్క మా చిన్న మేనత్తవాళ్ల ఊరికి వెళ్లి. ఆడుకోవడానికి అక్క లేదనే బెంగ కలిగింది. మంచంలో పడుకొని ఆకాశంలో నక్షత్రాలను లెక్కబెడుతూ.. నాన్నను ఏవో పనికిమాలిన ప్రశ్నలు అడుగుతున్నాను. నాన్న ఏ మాత్రం విసుక్కోకుండా జవాబులు చెబుతున్నాడు. అమ్మ, నానమ్మ వంటింట్లో అన్నాలు తింటున్నారు. అప్పటికే రాములు వచ్చి పశువుల దొడ్డిలో బర్రె పాలు పిండుతున్నాడు.ఇంతలో అకస్మాత్తుగా పెద్ద శబ్దం! మేము ఎటో కదిలి పోతున్నట్టుగా అనిపించింది. కరెంట్ పోయినట్టుంది. స్ట్రీట్ లైట్ ఆరిపోయింది. మేఘాలు ఉరిమినట్టూ, కొండలు విరిగిపడ్డట్టూ, సముద్రాలు పొంగినట్టూ.. ఒకటే చప్పుడు! దెబ్బకు లేచి, మంచంలోనే కూర్చుని చెవులు మూసుకున్నాను. హైద్రాబాదులో చూసిన లవకుశ, మాయాబజార్ సినిమాల్లో యుద్ధాలప్పుడు చూసినట్లుగా చాలా పెద్దగా చప్పుడైంది. ఉన్నట్టుండి పక్క మంచం వచ్చి.. నేను పడుకున్న మంచానికి దడదడా కొట్టుకుంది. అలాగే నానమ్మ పడుకునే మంచం కూడా.. పక్కనున్న మరో మంచానికి కొట్టుకుంటూ.. టక్కుటక్కుమని చప్పుడు చేస్తున్నది. చూస్తే అక్కడ ఎవరూ లేరు. దయ్యాలు, భూతాల సినిమాల్లోలా మంచాలు వాటికవే కొట్టుకుంటున్నాయి. మాయాబజార్ సినిమాలో తల్పం ఉన్నట్టుండి గిల్పం అయి బోర్లా పడ్డట్టు.. ఈ మంచాలెందుకు ఇలా కొట్టుకుంటున్నాయో నాకు అర్థం కాలేదు. ఇక వంటింట్లోంచి గిన్నెలు, కంచాలు, బిందెలు అమాంతం కింద పడ్డట్టుగా పెద్ద చప్పుళ్లు వినిపించాయి. నాన్న మంచంలోంచి గబుక్కున లేచి, దర్వాజా దాకా పరిగెత్తి ఇంట్లోకి విన్పించేలా.. "దబ్బున బయటికి రాండి. చేతులు కడుక్కోకుంటె మానె! దబ్బున ఉరికి రాండి, భూకంపం ఒచ్చేటట్టున్నది!" అని అరిచాడు. అమ్మా, నాన్నమ్మ బయటికి వచ్చేలోపునే.. మళ్లీ నాన్నకు ఏం గుర్తొచ్చిందో ఏమో.. పశువుల కొట్టం దగ్గరికి పరిగెత్తుకు వెళ్లాడు. అప్పటికే ఆవులు, ఎద్దులు, బర్రెలు 'అంబా' అని అరుస్తున్నాయి. గుంజలకు కట్టేసి ఉన్న పశువులన్నీ పలుపు తాడు తెంపుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాయి.ఇంతలో పాలు పిండుతున్న రాములు కూడా పరిగెత్తుకుంటూ వచ్చి.. "అయ్యా! గిప్పుడే పాలు పిండి పట్టుకస్తాంటె ఎవలో నూకేశినట్టు అయింది. నా చేతుల చెంబు అమాంతం కిందపడ్డది. నేనూ ఎవలో తోసేసినట్టు పడ్డ. పాలన్నీ కిందబోయినయి!" అని చెబుతూ వణికిపోతున్నాడు. నాన్న వెంటనే.. "మొదలు రేకుల కొట్టంల ఉన్న గొడ్ల తలుగులు ఇప్పుదాం పా!" అంటూ తనుకూడా పరిగెత్తి రాములుతోబాటు కలిసి పశువుల తాళ్లన్నీ గబగబా విప్పేశాడు. ఈలోగా అమ్మ వచ్చి నన్ను దగ్గరికి తీసుకుంది. నానమ్మ కూడా ఎన్నడూ లేనిది పరిగెత్తి వచ్చింది.

ఇంతలో ఊర్లో కొందరు ఆసాములు దుడ్డుకర్రలు పట్టుకొని పరిగెత్తుకుంటూ వచ్చారు. "అయ్యా! ఎవరన్న దొంగలు వచ్చిండ్రా? ఏమన్నా అయిందా? ఏందో బాగ సప్పుడు అయితాంది. ఊరంత ఎవలో ఉరికినట్టు ఇనబడ్డది" అని నాన్నను అడిగారు. అప్పటికి మంచాలు కొట్టుకోవడం, హోరుమనే శబ్దాలు తగ్గిపోయినాయి. నాన్న వాళ్లతో.. "ఏం భయపడకండి. భూకంపం ఒచ్చింది. మీ ఇళ్లకు పోండి. కాకపోతే జాగ్రత్త. ఇండ్లల్ల ఎవ్వరు ఉండకండి, ఒకవేళ మళ్ల ఒస్తే రావచ్చు!" అని చెప్పాడు. "గట్లనా!? మన ఊరి మీదికి దొంగలు గిట్ల పడ్డరు గావచ్చు అనుకుంటానం. గీ బూకంపం అంటె ఏందయ్యా?!" అని వాళ్లు ఆశ్చర్యపోతూ అడిగారు. అప్పుడు నాన్న వాళ్లకు వివరించి చెప్పాడు. ఇక నానమ్మకు అమ్మకు మళ్లీ వంటింట్లోకి వెళ్లాలంటేనే భయమేసింది. నేను కాసేపటికి నిద్రపోయాను గానీ.. నాన్న, అమ్మ మళ్లీ భూకంపం వస్తుందేమోనని ఆ రాత్రంతా నిద్రే పోలేదట.మాది చాలా పాత ఇల్లు. కట్టి అప్పటికే దగ్గర దగ్గరగా వంద సంవత్సరాలు అయి ఉండవచ్చని నాన్న చెబుతూ ఉండేవాడు. ఆ మర్నాడు ఇంట్లోకి వెళ్లి చూస్తే.. రెండుమూడు దూలాలు పూర్తిగా వంగిపోయి, వాసాలు ఒకటి రెండు విరిగి కిందపడి ఉన్నాయి. నాన్న ఏమాత్రం కంగారు పడకుండా వడ్రంగులను పిలిపించి.. ఆ దూలాలకు సపోర్టుగా పొడవాటి గుంజలు ఏర్పాటు చేయించాడు. "పాత ఇల్లు గదా.. దీన్ని పడగొట్టి కొత్తిల్లు కట్టుకోండి దొరా!" అని ఊరివాళ్లు ఎప్పుడూ చెబుతుండేవారు. అయినా కూడా మేము ఆ ఇంట్లోనే ఇంకో పదేళ్లు ఉన్నాం.అయితే నాకు ఒకపక్కన అక్క దగ్గరలేదనీ, తనకు ఎంత భయం అయిందోననీ, తనతో ఈ విషయం పంచుకోవాలనీ, మరోపక్క ఆ ఊర్లో కూడా ఇలాగే భూకంపం వచ్చిందా!? వేరేలాగా వచ్చిందా!? అని తెలుసుకోవాలనీ అనిపించింది. నాన్న మర్నాడే ఒక ఉత్తరం రాసి.. ఓ మనిషికి బస్సు చార్జీలు ఇచ్చి అమ్మాపురం పంపాడు. ఆ మర్నాడు మనిషి వచ్చి అందరూ బాగానే ఉన్నారని చెప్పేదాకా.. నాన్న పైకి చెప్పకపోయినా ఎంతో కంగారు పడి ఉంటాడు. అమ్మ సరేసరి! 'ఈ సమయంల పిల్ల దూరంగ ఉండె. భయపడ్డదో ఏమో!' అని ఎన్నోసార్లు అనుకుంది.ఆ మర్నాడు వార్తల సమయానికి మేమందరం రేడియో చుట్టూ కూర్చొని ఎంతో ఆసక్తితో వార్తలు విన్నాం. తీరా ఆ సంగతి రెండే నిమిషాల్లో చెప్పారు. 'నిన్న రాత్రి ఏడుగంటలకు మహారాష్ట్రలో భూకంపం వచ్చింది. ఈ భూకంపం ప్రభావం ఆంధ్రప్రదేశ్‌లోని దక్కనులో కనిపించింది. భూమి కంపించడంతో ప్రజలు భయభ్రాంతులయ్యారు!' అని విన్నాక.. నాకు భూకంపం వచ్చిందన్న భయం కన్నా.. 'మన దగ్గర జరిగిన విషయం వార్తల్లో వచ్చిందే!' అని చెప్పరానంత థ్రిల్ కలిగింది! లాతూరు భూకంపం, ఇండోనేషియా సునామీ వంటి విపత్తుల గురించి విన్నప్పుడల్లా.. నా చిన్నతనంలో వచ్చిన ఆ భూకంపమే గుర్తుకువస్తుంది.

**నెల్లుట్ల రమాదేవి రచయిత్రి**

# రాములోరికి రాబడి కరువు-సీతమ్మ చింతిస్తుంది

# భూములు ఉన్న దేవాలయానికి ఆదాయం గండి

# ప్రభుత్వం దేవాలయంపై దృష్టి పెట్టాలి



**అక్షరవిజేత,చారకొండ:**
తెలంగాణ రాష్ట్రంలో రెండవ అపర భద్రాదిగా పేరుగాంచిన శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం చారకొండ మండలం సిరసనగండ్ల గ్రామపంచాయతీ అయోధ్య నగర్(గుట్ట) లో ఏకశిలా కొండపై వెలసినది.దేవస్థానం ఏకశిలా కొండ దాదాపు 300 ఫీట్ల ఎత్తులో,60 ఎకరాల విస్తీర్ణంలోశ్రీసీతారామలక్షమణులుకొలువుతీరినారు.కొండపైపురతనగోపురాలు,హనుమంతుడు,పోచమ్మదవాలయం,పడమరనఅఖండంగుట్ట,దిగువనమైసమ్మదేవాలయంకలదు.దేవాలయానికిజాతరసమయంలోహైదరాబాద్,నల్లగొండ,రంగారెడ్డి,ఉమ్మడిమహబూబ్నగర్ జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు.దేవాలయ భూములు ఉన్న ఆదాయంకరువుసీతారామచంద్రస్వామి ఆలయానికి భక్తులు నాగర్ కర్నూలు,నల్లగొండ,రంగారెడ్డి జిల్లాల పరిధిలో ఆలయం పేరుపై భక్తులు ఇచ్చిన భూములు దాదాపుగా 1600 వందల ఎకరాల భూములు ఉన్నాయి.ఇందులో సగానికి పైగా అక్రమార్కుల చేతులు ఉన్నాయి,దేవాలయ శాఖకు ఇంకా ఎన్ని ఎకరాల భూములు ఉన్నాయని లెక్క తెలవదు.కొందరు భూమిని కౌలు చేస్తున్నారు,కానీ రైతులు కౌలు కట్టడం లేదు దేవాలయానికి భూముల ద్వారా ఆలయం రాకపోవడంతో గండి పడుతుంది.
ప్రభుత్వం సీతారాములపై దృష్టి పెట్టాలిసీతారామచంద్రస్వామి దేవస్థానానికి జాతర సమయంలో భక్తుల హడావిడి తర్వాత భక్తులు అంతంత మాత్రమే,దేవాలయానికి సరి అయిన వసతులు లేక,కింద జాతరలో భక్తులు సేద తీరడానికి స్థలం లేకపోవడంతో భక్తుల సంఖ్య తగ్గిపోయింది.దేవాలయభూములు అన్యక్రాంతమయ్యాయి,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ,కల్వకుర్తి శాసనసభ్యులు కాసిరెడ్డి నారాయణరెడ్డి, పార్లమెంటు సభ్యులు మల్లు రవి సంబంధిత నాయకులతో కలిసి దేవాలయం అభివృద్ధి కొరకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో మాట్లాడి నిధులు తెస్తామని జాతరసమయంలోనాయకులుఅన్నారు. కానీ ఇప్పటివరకు దేవాలయం అభివృద్ధి కొరకు ఎలాంటి నిధులు రాలేదని కనుక నాయకులు చొరవ తీసుకుని అభివృద్ధికి సహకరిస్తారని కోరుచున్నారు.శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా, పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్ది నిత్యం భక్తులు వచ్చే విధంగా భక్తుల మేలు కోరాలని భక్తులు,ప్రజలు దేవాలయ అర్చకులుకోరుతున్నారు.దేవాలయం క్రింద భూములు(జాతర) కబ్జాకు గురి అయ్యాయి,ఇట్టిభూములపై ఇదివరకు కోర్టు తీర్పించిన భూములు ఆక్రమించుకున్న వారు పట్టించుకోవడం లేదు,అదేవిధంగా దేవాలయ చైర్మన్ దేరం రామశర్మ పై బెదిరింపు ధోరణి జరుగుతుందని,చట్టం తన పని తను చేసుకుంటుంది,హైడ్రాలో భాగంగా హైదరాబాద్ లో జరుగుతున్న అక్రమ కట్టడాలను తెలంగాణ ప్రభుత్వం కూల్చివేస్తుంది,కనుక అన్ని ఆధారాలు ఉన్న శిరసనగండ్ల సీతారామచంద్ర స్వామి దేవస్థానం భూములు అదే మాదిరిగా జరుగుతే జరగవచ్చు.దేవాల వంశస్థులు అర్చకులుదేవాలయం అభివృద్ధి కొరకు గుట్టపై భక్తుల సౌకర్యాల కొరకు 50 గదులు,50 టాయిలెట్లు, స్నానపు గదులు,స్వామి వారి కళ్యాణం కొరకు మండపం,కోనేరు,వాహనాలు క్రింది నుండి పైకి రావడానికి రహదారి,పెళ్లిళ్లు చేయడానికి ఫంక్షన్ హాల్,గుట్టపై పార్కు,అన్నదాన సత్రం,నీటి సౌకర్యం కొరకు మినీ రిజర్వాయర్ ఇవి అన్ని దేవాలయం అభివృద్ధికి పనులు చేయించాలని ప్రజాప్రతినిధులు అధికారులు చొరవ తీసుకోవాలి.తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మన నియోజకవర్గ ముద్దుబిడ్డ కనుక దేవాలయం అభివృద్ధిచేయుటకు దృష్టి పెట్టి అభివృద్ధి చేస్తారని మీ దేవాలయ వ్యవస్థాపకులు,దేరం వంశాస్తులు దేవాలయ అర్చకులు లక్ష్మణ్ శర్మ కోరుతున్నారు.



# అశోక్ రెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభను విజయవంతం చేయాలి

## పీఆర్ టీయూ మండల అధ్యక్షులు అమీరొద్దీన్

**అక్షరవిజేత,పాపన్నపేట** అందోల్ నియోజకవర్గం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, పీఆర్టీయు టీయస్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు, ఎల్లుపేట ఎంపిపిఎస్ ప్రధానోపాధ్యాయులు పట్లోళ్ల అశోక్ రెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభ సోమవారం మధ్యాహ్నం 12:30 గంటలకు పాపన్నపేటలోని మంజీర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించబడుతుందని టేక్మాల్ పీఆర్ టీయూ మండల అధ్యక్షుడు ఎండి అమీరొద్దీన్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ సహాదేవ్ లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సభ్యులు కూర రఘోత్తమ్ రెడ్డి, పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి, పి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్, మెదక్ జిల్లా డీఈవో రాధాకిషన్, విశిష్టత అతిథులుగా పి ఆర్ టి యు టి ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు సబ్బని శ్రీనివాస్, పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ,పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆకులపల్లి దుర్గయ్య, ఆత్మీయ అతిథులుగా టేక్మాల్ తహసిల్దార్ వి తులసీరామ్, మండల విద్యాధికారి పి సుజాత, ఎంపీడీవో విఠల్ నాయక్, ఎల్లుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎస్ శ్రీనివాస్, ఎల్లుపేట ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఎ నర్సింలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సాయమ్మ తదితరులు హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు తప్పకుండా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అమీరొద్దీన్,సహాదేవ్ లు విజ్ఞప్తి చేశారు.




# ఇంకా జలదిగ్బంధంలోనే ఏడుపాయల దుర్గమ్మ

## ఏడుపాయల ఆలయం చుట్టూ మంజీర వరద ఆరు రోజులైనా తగ్గని నీటి ఉధృతి

### ఘనపురం డ్యామ్ పై పొంగిపొర్లుతున్న మంజీర

### రాజగోపురంలో పూజలందుకుంటున్న వన దుర్గామాత





**అక్షరవిజేత,పాపన్నపేట**
ఎం బాగారెడ్డి సింగూర్ ప్రాజెక్టు నుండి నీటి విడుదలతో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఏడుపాయల వనదుర్గా భవానీ మాత ఆలయం చుట్టూ ఆరు రోజులుగా మంజీరా వరద చేరి ఉధృత స్థాయిలో ప్రవహిస్తుంది. దీంతో వన దుర్గాదేవి ప్రధాన ఆలయం జలదిగ్బంధంలో ఉంది. ఆలయ రాజగోపురం మీదుగా, ప్రధాన ఆలయంలోకి మంజీరా చేరి నీరు ప్రవహిస్తోంది. ఉధృతంగా నీరు వస్తుండడంతో మంజీర పరవళ్లు తొక్కుతుంది. ఘణపురం వనదుర్గా ప్రాజెక్టు పై నుండి మంజీర పొంగిపొర్లుతూ, పరవళ్లు తొక్కుతూ ఉధృతంగా ప్రవహిస్తుంది. సింగూర్ డ్యాం మంజీరా బ్యారేజ్ నుండి గేట్లు ఎత్తి 24,250 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేశారు. దీంతో ఏ క్షణానైనా భారీగా వరద వచ్చే అవకాశం ఉంది.శనివారం సాయంత్రం మంజీర ప్రవాహం ఉధృతి పెరిగింది. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వనదుర్గ ఆలయ పరిసర ప్రాంతాల్లోకి ఎవరు వెళ్లకుండా చర్యలు చేపట్టారు. ప్రాజెక్టు పై నుండి మంజీరా పరవళ్లు తొక్కుతూ నిజాంసాగర్ వైపు పరుగులిడుతూ దుర్గాదేవి అమ్మవారి ఆలయం ముందు నుండి ఉధృతంగా నీరు ప్రవహిస్తుంది.ఎల్లాపూర్ బ్రిడ్జి కింది నుండి మంజీర ఉధృతితో ప్రవహిస్తుంది. మంజీర పరివాహక ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆలయ ఈఓ చంద్రశేఖర్,ఇరిగేషన్ ,రెవిన్యూ, పోలీస్, దేవాదాయ శాఖ అధికారులు సూచించారు. ఏడు పాయలకు వచ్చే భక్తులు రాజగోపురం వద్ద దేవస్థానంవారు ఏర్పాటు చేసిన ఉత్సవమూర్తి వన దుర్గాదేవిని దర్శించుకొని పూజలు నిర్వహిస్తున్నారు.ఏడుపాయలకు వచ్చిన భక్తులు,పర్యాటకులు ఉధృతంగా ప్రవహిస్తున్న మంజీరను తిలకిస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ, రాజగోపురంలో ఉన్న దుర్గాదేవిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.

## ఏ ఆర్ కానిస్టేబుల్ తన వెపన్ తో కాల్చుకొని ఆత్మహత్య.

## రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో తెల్లవారుజామున జరిగిన ఘటన.

### ఆన్లైన్ గేమ్స్ కి బానిసై ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**
రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం తెల్లవారుజామున ఏ ఆర్ కానిస్టేబుల్ దూసరి బాలకృష్ణ గౌడ్ (28) తన గన్ తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నారు. తెల్లవారుజామున బాత్రూం గదిలోకి వెళ్లి, తలుపులు మూసివేసి, తన సొంత ఆయుధంతో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని ఆదిభట్ల పోలీసులు, నగరంలోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మృతి చెందినప్పుడు మృతులతోపాటు సహ ఉద్యోగులు ముగ్గురు ఉన్నట్లు సమాచారం. మృతుడు స్వగ్రామం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని మంచాల మండల కేంద్రం మృతుడు బాలకృష్ణ ఆన్లైన్ గేమ్స్ బానిసై చేసుకున్నట్లు సమాచారం.

## మైనర్ బాలికపై అఘాయిత్యం ఉరిశిక్ష వేయాలని

# విద్యార్థుల ఆందోళన

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**
కొమురంభీం జిల్లా ఆసిఫాబాద్ మండలంలో ఓ మైనర్ బాలికపై అఘాత్యానికి పాల్పడిన సాగర్ అనే యువకుడిని బహిరంగంగా ఉరి శిక్ష వేయాలని కుటుంబ సభ్యులు విద్యార్థులకు ఆందోళన చేపట్టారు శనివారం ఉదయం బురుగూడ గ్రామం వద్ద గల జాతీయ రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించిన పాఠశాల విద్యార్థులు గ్రామస్తులు జిల్లా కలెక్టర్ రావాలని డిమాండ్ చేశారు.



# రవాణా శాఖ మంత్రి ని కలిసిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

**అక్షర విజేత అయిజ:**
హైదరాబాదులోని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నీ కలసి నియోజకవర్గంలోని ఉండవెల్లి మండలం అలంపూర్ చౌరస్తాలో ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు చేయాలని ఆర్టీసీ బస్సులకు డిజిల్ బంకు ఏర్పాటు చేయాలని రవాణాశాఖ మంత్రి కి వినతి పత్రం అందజేశారు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో బస్సు సౌకర్యం లేక విద్యార్థులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యాలను కల్పించాలని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మంత్రి కి విన్నవించారు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సానుకూలంగా స్పందించడం జరిగింది.ఎమ్మెల్యే తో పాటు నరేందర్ రెడ్డి మాజీ ఎంపీపీ అశోక్ రెడ్డి పుల్లూరు రఘురెడ్డి పాల్గొన్నారు.



## మృతురాలి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన

**అక్షర విజేత గట్టు:**
జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గం గట్టు మండలం మిట్టదొడ్డి గ్రామానికి చెందిన ప్రసంగి భార్య ఎస్.మణెమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది వెంటనే విషయం తెలుసుకొని, నేడు వారి స్వగృహానికి వెళ్లి ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు వీరి వెంట నూరు పాషా రాజు నాయుడు మాజీ సర్పంచ్ సమ్మెలు లోకేష్ పొగాకు ఈరన్న సుందర్ రాజు ఇమ్మానుయేలు శాంతప్ప రాజు తిమ్మ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటికి టి.బి.సర్వేలు టి.బి.నోడల్ అధికారి జయప్రకాశ్

అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో:
జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిద్ధప్ప ఆదేశాల మేరకు జిల్లా క్షయ వ్యాధి నివారణ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రాజు సూచనల మేరకు రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు సారథ్యం లో రాజోలి మండల పరిధిలోని అన్ని గ్రామాలలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది టిబి సర్వే లు చేస్తున్నారని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టి.బి నోడల్ పర్సన్ జయప్రకాశ్ తెలిపారు.గత వారం రోజులుగా దగ్గు జ్వరము ఆయాసము బరువు తగ్గడం ఆకలి మందగించటం తదితర లక్షణాలు ఉన్న అనుమానితులను గుర్తించడానికి టి.బి సర్వేలు నిర్వహిస్తున్నామని చెప్పారు మత్తు పానీయాలు సేవించేవారు పొగ త్రాగేవారు రైస్ మిల్లు లో పనిచేసేవారు పత్తి పొలాలలో పనిచేసే కూలీలు పిండిగిర్నీ దగ్గర పనిచేసే వారు కారంపొడి మిషన్ దగ్గర పనిచేసే వారు తప్పకుండా గళ్ళ పరీక్షలను చేయించుకోవాలని ఆయన చెప్పారు మా సిబ్బంది ఇంటింటికీ తిరిగి క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వారి వివరాలు నమోదు చేస్తున్నారని వారికి మీ వివరాలు చెప్పాలని ఆయన అన్నారు ప్రతీ రోజూ గళ్ళ డబ్బాలను సేకరించి వారి వివరాలు టి.బి ల్యాబ్ రిజిష్టర్ లో నమోదు చేసి టి హబ్ వాహనంలో జిల్లా కేంద్రమునకు తరలించడం జరుగుతుందని ఆయన చెప్పారు.జిల్లా కేంద్రము లో ల్యాబ్ టెక్నీషియన్ పరీక్షలు నిర్వహించిన తరువాత గళ్ళ పరీక్షలో గానీ ఎక్స్ రే లో గానీ క్షయ వ్యాధి నిర్ధారణ అయితే వారికి 6నెలల వరకు ఉచితంగా టి.బి మందులు ఇవ్వడం జరుగుతుందని ఆయన చెప్పారు అందుకుగాను టి.బి రోగి యొక్క ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్లు జీరాక్స్ కాపీ లు ఇవ్వాలని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రతి



నెల 500రూపాయలు చొప్పున 6నెలలకు 3వేల రూపాయలు టి.బి రోగి యొక్కబ్యాంక్ ఖాతా నెంబరు లో జమ చేస్తారని ఆయన వివరించారు టి.బి మందులు క్రమం తప్పకుండా వాడాలని మందుల తో పాటుగా పౌష్టిక ఆహారాన్ని ఎక్కువగా తీసుకుంటే త్వరగా కోలుకొని ఆరోగ్యంగా ఉంటారని ఆయన అన్నారు టి.బి రోగి యొక్క అన్నీ వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఆయన చెప్పారు క్షయ వ్యాధి వచ్చినంత మాత్రాన భయపడవలసిన అవసరం లేదని టి.బి మందులు క్రమం తప్పకుండా వాడితే త్వరగా నయం అవుతుందని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టి.బి నోడల్ అధికారి జయప్రకాశ్ తెలియజేశారు.

# విద్యార్థి దశ చాల కీలకం గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా

అక్షర విజేత గజ్వేల్
గజ్వేల్ సెంట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాల గురించి, ర్యాగింగ్ ఇవిటీజింగ్ పోక్సో షీ టీమ్స్ యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, గజ్వేల్ షీటీమ్ బృందం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా కీలకం అని చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావద్దన్నారు., ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. కష్టపడి చదవాల్సిన వయస్సులో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు, కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు.నూతన చట్టాలతో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగింది. నూతన చట్టాలలో నేరం చేసిన నేరస్తులకు కఠినమైన శిక్షలు అమలు చేయడం జరుగుతుందన్నారు. మరియు బాధితులకు అండగా చట్టాలు నిలుస్తాయని పేర్కొన్నారు. మహిళలు మరియు పిల్లలు ఎవరితోనైనా హింసకు ఎవరైనా హేళనంగా మాట్లాడిన మౌనం వీడి తల్లిదండ్రులకు కానీ స్నేహితులకు కానీ చెప్పుకోవాలని సూచించారు. లేనిపక్షంలో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని




సూచించారు. మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. పిల్లలు మహిళలు ఏమైనా సమస్యలు ఇంట్లో కానీ బయట కానీ ఎదుర్కొంటే వెంటనే షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667343 మహిళా పోలీస్ స్టేషన్ నెంబర్ 8712667435, సమాచారం అందించాలని, సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ సిస్టర్ సుష్మ, అధ్యాపకులు,గజ్వేల్ షీటీమ్ ఏఎస్ఐ శ్రీరాములు, మహిళా కానిస్టేబుల్ శ్యామల, కానిస్టేబుల్ రామచంద్రారెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేట హస్తం లో అల్లకల్లోలం ముఖ్య కార్యకర్తల సమావేశంలో డిష్యుం డిష్యుం

అక్షర విజేత అశ్వారావుపేట
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో శ్రీ సత్య సాయి బాబా కళ్యాణ మండపంలో జరిగిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో గందరగోళం నువ్వెంత అంటే నువ్వెంత అనుకున్నా నాయకులు, సమావేశానికి పిలిచారు కదా అని కార్యకర్తలు ఎంతో ఆనందోత్సవంతో అశ్వారావుపేట మండల కేంద్రానికి తరలివచ్చారు ఎమ్మెల్యే అడిగిన సమాధానాలకు. కార్యకర్తలు తమ తమ అభిప్రాయాలు తెలియజేశారు. కానీ మండల వ్యాప్తంగా ఎన్నికలు జరిగిన సమయం నాటి నుంచి ఈరోజు వరకు ప్రతి కార్యకర్త కూడా చాలా అసహనంతో ఉన్నారు ఈరోజు వారి బాధలు విన్నవించుకోవడానికి వచ్చిన కార్యకర్తలు స్టేజి మీద నాయకులు పడే గొడవ నువ్వెంత అంటే నువ్వెంత అనుకునే స్థాయికి చేరింది ఇంతలో పోలీసులు రంగ ప్రవేశం చేసి నాయకులను కార్యకర్తలను శాంతింప చేశారు.నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సమావేశానికి హాజరైన అనంతరం మాటల తూటలతో రెచ్చిపోయిన కాంగ్రెస్ కార్యకర్తలు. మాకు న్యాయం జరగట్లేదు అంటే మాకు న్యాయం జరగట్లేదని కార్యకర్తల సమావేశం మొత్తం రసాభాసగా మారింది . ఒక్కొక్క కార్యకర్తని ఒక్కోరకంగా చూస్తున్నారని ఒక్కసారిగా కార్యకర్తలు అందరూ మండిపడ్డారు. సమావేశానికి వచ్చిన మహిళలను కూడా అగౌరపరిచారని మాజీ ఎంపిటిసి వేముల భారతి సమావేశం నుంచి వెనుదిరిగి వెళ్లిపోయారు. అనంతరం ఎమ్మెల్యే జోక్యం చేసుకొని కార్యకర్తలందరూ నిబద్ధతతో పార్టీ కోసం గ్రూపు రాజకీయాలు లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పంచాయతీ ఎన్నికల్లో మండలంలోని 30



పంచాయతీలు కూడా కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునే విధంగా కార్యకర్తలు కష్టపడాలని సభా ప్రాంగణంలోనే నాయకులు కూడా దిశా నిర్దేశం చేసి పార్టీ కోసం కష్టపడేలాగైతేనే ఉండండి లేకపోతే పార్టీ నుంచి తప్పుకోండి తప్ప పార్టీలో ఉండి పక్క. బి ఆర్ ఎస్ పార్టీతో కుమ్మక్కు అవకూడదని కార్యకర్తల సమక్షంలోనే నాయకులకు హెచ్చరించారు ఏది ఏమైనప్పటికీ పేట కాంగ్రెసులో మూడు ముక్కలాట తప్పదా సార్వత్ర ఎన్నికల్లో పార్టీకి ఓటం తప్పదని కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఏమి జరుగుతుందో వేచి చూడాల్సిందే ?

# పంటలకు తెగుళ్లు సోకుతున్నాయని, వెంటనే నివారణ చర్యలు చేపట్టాలి

అక్షర విజేత, ఆర్మూర్ :
రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడం వల్ల అద్భుతమైన పంట దిగుబడులను సాధించవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ రైతులను ఉద్దేశించి అన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్ బాల్కొండ మండలంను సందర్శించి పలు గ్రామాలలో బాల్కొండ మండల వ్యవసాయ అధికారి ఏవో లావణ్య, వ్యవసాయ విస్తరణ అధికారిని నిహారికతో కలిసి బాల్కొండ మండల పరిధిలోని బోదేపల్లి, పలు గ్రామాలలో పర్యటించి వివిధ పంట క్షేత్రాలను పరిశీలించారు. రైతులు తాము సాగు చేస్తున్న పంటలను, ప్రతిరోజు విధిగా పరిశీలిస్తూ ఉండాలనీ, ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితుల వల్ల వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు, అగ్గి తెగులు, సుడిదోమ ఉధృతి ఎక్కువగా ఉందని, వ్యవసాయ అధికారుల సూచన మేరకు పిచికారి చేసి స్ప్రే చేసి తెగుళ్ల నివారణకు రైతులు వెంటనే చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాధికారి రైతులకు వివరించారు. జిల్లావ్యాప్తంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు కలిసి, మండలాల వారీగా పంట పొలాలను పరిశీలిస్తూ, ఆయా మండలాల్లో ఎక్కువగా వస్తున్న చీడపీడల యాజమాన్యంపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్టుగా జిల్లా వ్యవసాయ అధికారి వివరించారు. బాల్కొండ మండలంలో ప్రస్తుతం వరిలో బాక్టీరియా ఆకు ఎండు తెగులు, అగ్గి తెగులు, సుడిదోమ, తదితర చీడపీడలను గమనించినట్టుగా ఆయన రైతులకు సూచించారు. పంటలపై సోకే తెగుళ్లను, చీద పీడలను, పంటలకు సోకుతున్న తెగుళ్లను, తొలిదశలోనే గుర్తించి,



పటిష్టమైన నివారణ చర్యలు రైతులు తీసుకోవాలని, మండల వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు, అన్ని విధాలుగా రైతులకు తెగుళ్ళ నివారణ పై పర్యవేక్షిస్తూ, సలహాలు, సూచనలు అందించాలని, మండలాల వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఆయన వెంట డీఏవో మండల వ్యవసాయ అధికారి లావణ్య, వ్యవసాయ విస్తరణ అధికారి నిహారిక, ఆయా గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈడి దాడులకు భయపడేది లేదు జూపల్లి రమేష్

రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై జరుగుతున్న బి ఆర్ ఎస్ బిజెపి కుట్రలు



అక్షర విజేత అశ్వారావుపేట
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట తెలంగాణలో సుపరిపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలపై కుట్ర చేస్తున్నారని అశ్వారావుపేట మండల సీనియర్ నాయకులు జూపల్లి రమేష్ బాబుఅన్నారు. బీజేపీలో అభద్రతాభావం పెరిగిందనడానికి నేడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై జరుగుతున్న ఈడి దాడులే నిదర్శనమన్నారు. దేశంలో బీజేపీ పై వ్యతిరేకత వ్యక్తం అవుతున్న వేళ కాంగ్రెస్ నేతలను భయాందోళనకు గురి చేసేందుకే ఐటి, ఈడీ, పోలీసుల దాడులను బిజెపి నేతలు చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు. పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆత్మీయ బంధువు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనన్న పై ఎన్ని సార్లు దాడులు చేసిన ఆయన్ని, ఆయన అనుచరగణాన్ని, ఆయన వెనకున్న ప్రజాసైన్యాన్ని భయపెట్టలేరని ఆయన అన్నారు. కాళేశ్వరం సహా, అనేక అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా ఉన్న కేసీఆర్ అండ్ కో లపై మోడీ ఈడి ని పంపగలరా అని సవాల్ చేశారు,

## ఏడుపాయల వనదుర్గను దర్శించుకున్న ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

అక్షరవిజేత, పాపన్నపేట
శ్రీ ఏడుపాయల వనదుర్గా భవాని మాత అమ్మవారిని శనివారం ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు,సిబ్బంది ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏడుపాయల ఆలయ రాజగోపురంలో వనదుర్గాదేవి అమ్మవారికి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమీషన్ సభ్యులు దుర్గాదేవి అమ్మవారికి కుంకుమార్చన విశేష పూజలను నిర్వహించారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బి వెంకటయ్య, కమిషన్ సభ్యులను ఆలయ కార్యనిర్వాహణాధికారి ఏ చంద్రశేఖర్ శాలువాలతో ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ వెంట అడిషనల్ కలెక్టర్ జి వెంకటేశ్వర్లు, ఆర్డిఓ రమాదేవి, పాపన్నపేట పోలీస్ సిబ్బంది, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ద



## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత - కాంగ్రెస్ నాయకులు సాయిరెడ్డి చెంద్రశేఖర్ రెడ్డి

అక్షర విజేత గజ్వేల్ :
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రనికి చెందిన రాళ్ల బండి అంజయ్యచారి,అలాగే ములుగు నర్సవ్వ అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్నకాంగ్రెస్ నాయకులు సాయిరెడ్డి చెంద్రశేఖర్ రెడ్డి శనివారం రోజు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి ఇరు కుటుంబాలకు 5000 రూపాయలు చొప్పున 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.వారితో పాటు శివకుమార్,ఆంజనేయులు,కిరణ్,కరుణాకర్ గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.



## దేశం కోసం జీవితాన్నే అంకితం చేసిన వీరుడు భగత్ సింగ్ చిత్రంతో ఘన నివాళులు అర్పించిన రామకోటి రామరాజు

అక్షర విజేత గజ్వేల్:
భగభగ మండే అగ్నిఖనిక, విప్లవ వీరకిశోరం షాహిద్ భగత్ సింగ్ 117 వ జయంతి సందర్భంగా సుద్ద ముక్కలను ఉపయోగించి 2రోజులు శ్రమించి భగత్ సింగ్ అపురూప చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు. సిద్ధిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, అవార్డు గ్రహీత రామకోటి రామరాజుఈ సందర్భంగా మాట్లాడుతూ 24 ఏళ్ల వయసులో నిండు నూరేళ్ల జీవితాన్ని ఆనందంగా ఉరికంబానికి అంకితం చేసిన మహా దేశభక్తుడు భగత్ సింగ్ అన్నాడు. అయన జన్మించిన రోజు మనకందరికి పండుగ రోజు అన్నారు. ఒకటే ఆవేదన భరతమాత నీ కోసం నేనేం చేయగలను నీ నుదుటిన సింధూరం చెరిగిపోకుండా నా రక్తాన్ని దర్పణంగా ఇస్తున్నా నా ఒంట్లో ఉన్న చివరి రక్తపు బొట్టు నీ కోసమీ అన్న మహానీయుని మాట మరువొద్దన్నారు.




# అక్టోబర్ 3 నుండి 12 వరకు ఏడుపాయల్లో వన దుర్గాదేవి దసరా దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలు ఏడుపాయల ఈఓ చంద్రశేఖర్

**అక్షరవిజేత, పాపన్నపేట**

తెలంగాణ రాష్ట్రం లో అత్యంత ప్రసిద్ధిగాంచిన శ్రీ ఏడుపాయల పుణ్యక్షేత్రం లో అక్టోబర్ 3 నుండి 12 వరకు వనదుర్గాదేవి దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఏడుపాయల ఆలయ ఈఓ చంద్రశేఖర్ వెల్లడించారు.అక్టోబర్ 3 నుండి ఏడుపాయల్లో వనదుర్గాదేవి శరన్నవరాత్రుల దసరా మహోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. ఏడుపాయల్లోని గోకుల్ షెడ్ ఫంక్షన్ హాల్ లో దేవీ నవరాత్రుల ఉత్సవాల నిర్వహణకు ప్రత్యేక మండపాన్ని ఏర్పాటు చేసి, ఉత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహించేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. 10 రోజుల పాటు వన దుర్గాదేవి అమ్మవారు రోజుకో అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 3 గురువారం ఉదయం 9:30 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచన, రుత్విక్ వరణం, అఖండ దీపారాధన, కలశ స్థాపన, దేవి చతుష్షష్టి ఉపచార సహిత మహా పూజలతో దేవి శరన్నవరాత్రి దసరా మహోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. ఉత్సవాల సందర్భంగా వనదుర్గాదేవి అమ్మవారికి ఆలయం తరఫున పట్టు వస్త్రాలను సమర్పించనున్నట్లు తెలిపారు. వేద బ్రాహ్మణ పండితులు, అర్చకుల ఆధ్వర్యంలో అక్టోబర్ 3 నుండి 12 వరకు ప్రాత కాల సమయంలో మూలవిరాట్ వనదుర్గాదేవి అమ్మవారికి అభిషేకములు, విఘ్నేశ్వర పూజ, చతుష్షష్టి సహిత ఆవరణ అర్చనలు జరుగుతాయని పేర్కొన్నారు.అక్టోబర్ 3 న గురువారం శ్రీ బాలాత్రిపురసుందరి దేవి- శైలపుత్రీ దేవిగా, 4 న శుక్రవారం శ్రీ గాయత్రీదేవి- బ్రహ్మచారిని, 5 న శనివారం శ్రీ అన్నపూర్ణ- చంద్రఘంట దేవిగా, 6 న ఆదివారం శ్రీ వనదుర్గా- కూశ్మ౦డ దేవిగా- 7 న సోమవారం శ్రీ మహాలక్ష్మీదేవి - స్కందమాత దేవిగా, 8 న మంగళవారం శ్రీ దుర్గాదేవి-క్యాత్యాయనీదేవీగా, 9 న బుధవారం శ్రీ సరస్వతీదేవి-కాళరాత్రిదేవిగా, 10 న గురువారం శ్రీ మహిషాసురమర్ధిని-మహాగౌరీ దేవీగా, 11 న శుక్రవారం సర్వనారాయని సిద్దిరాత్రిదేవి గా, 12న శనివారం విజయదశమి రోజున శ్రీ రాజరాజేశ్వరిదేవిగా రోజుకో విశేష అలంకారంలో దుర్గాదేవి అమ్మవారు దర్శనమిస్తారని ఈఓ చంద్రశేఖర్ వివరించారు. అక్టోబర్ 8 న మంగళవారం



వనదుర్గాభవాని మాత అమ్మవారికి బోనాలు తీసే కార్యక్రమం ఉంటుందన్నారు.



అక్టోబరు 11 న శుక్రవారం ఉదయం 11 గంటలకు సుహాసిని పూజ,చండీహోమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.దేవీ నవరాత్రుల్లో భక్తులు రూ.1116 చెల్లించి గోత్రణామాలతో దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించుకోవచ్చన్నారు. దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో పది రోజుల పాటు అన్నదాన కార్యక్రమం భక్తులకు ఏర్పాటు శామన్నారు.దేవీశరన్నవరాత్రుల ఉత్సవాలలో ప్రతీరోజు భక్తిరసమయ సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలునిరంతరం కొనసాగుతాయన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పవిత్ర దేవీశరన్నవ ఉత్సవాల్లో పాల్గొని వన దుర్గాదేవి అమ్మవారి ని దర్శించుకొని తీర్థప్రసాదాలు ను స్వీకరించి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఈఓ చంద్రశేఖర్,ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది విజ్ఞప్తి చేశారు.

## దళిత బంధు పేరు చెప్పి లక్షలు దండుకున్న బిఆర్ఎస్ దళారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి.

### జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎస్ మద్దిలేటి డిమాండ్

**అక్షర విజేత అయిజ:**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు దళిత బంధు పథకాన్ని ఇప్పిస్తామని కొందరు బిఆర్ఎస్ దళారులు అలంపూర్ తాలూకాలో లక్షల రూపాయలు దండుకొని దళితులను మోసం చేశారని ఎఐసిసి కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు అయిజ మున్సిపాలిటీ కేంద్రం పాత బస్టాండ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్ మద్దిలేటి బిఆర్ఎస్ దళారులపై బిఆర్ఎస్ పార్టీ పై విరుచుకుపడ్డారు ఈ సందర్భంగా మద్దిలేటి మాట్లాడుతూ దళిత బంధు పేరు చెప్పి సామాన్య దళిత సోదరుల నుండి లక్షల రూపాయలు వసూలు చేసి దళిత జాతిని మోసం చేసిన బిఆర్ఎస్ నాయకులను దళారులను సంబంధిత జిల్లా కలెక్టర్ ఎస్పీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు దళిత బందు పేరుపై వచ్చిన అరకొర కొన్ని యూనిట్లను టిఆర్ఎస్ లీడర్లు దళారులు తమ పేర్లపై దండుకొని నిజమైన అర్హులకు మొండి చేయి చూపారు మరో విడతలో ఎక్కువ మందికి దళిత బంధు ఇప్పిస్తామని సామాన్య దళిత బిడ్డల దగ్గర రెండు నుండి మూడు లక్షల రూపాయలు వసూలు చేసి చేతులెత్తేశారు.అప్పులు తెచ్చి ఇచ్చిన సామాన్య దళిత బిడ్డలు వాటి వడ్డీలు కట్టలేక ఇటు జీవనం గడవక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు మోసపోయిన నా దళిత జాతి



బిడ్డలకు తగిన న్యాయం చేయాలంటే లక్షల రూపాయలు వసూలు చేసిన డబ్బులను తిరిగి టిఆర్ఎస్ దళారుల నుండి ఇప్పించాలని అట్టి నాయకులపై సంబంధిత జిల్లా అధికారులు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాణమ్మ,జిల్లా అధికార ప్రతినిధి మైనర్ బాబు యూత్ కాంగ్రెస్ నాయకులు దేవేంద్ర బుక్కు దేవరాజు మల్లీకార్జున్ మునిస్వామి మల్దకల్ చిన్నబాబు దేవదాసు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థి హక్కుల గొంతుక జార్జిరెడ్డి

**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో:**

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు గద్వాల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పిడిఎస్యు 50వసంతాల స్వర్ణోత్సవ సభను విజయవంతం చేయాలని దాదాపుగా 500మంది విద్యార్థులతో పాత బస్టాండ్ నుంచి కృష్ణవేణి చౌక్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు హరీష్ మాట్లాడుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు చరిత్ర ఘనమైనదని విద్యార్థులు విద్యారంగ సమస్యలకై పోరాడాలని పిలుపునిచ్చారు పిడిఎస్యు శాస్త్రీయ విద్యా విధానం కై పోరాడుతుందని అన్నారు విద్యార్థులంతా కుల మతాల బేధాలు లేకుండా అందరూ సమ సమాజ స్థాపనకై ఉద్యమించాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని విస్మరిస్తున్నాయని విద్యార్థులు ఐక్యంగా పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు కులోన్మాద మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలని కోరారు గత నాలుగు సంవత్సరాలుగా స్కాలర్షిప్స్ ఫీ రియాంబర్స్మెంట్ లు పెండింగ్లో ఉన్న బకాయిలు రాష్ట్ర ప్రభుత్వ విడుదల




చేసేంత వరకు విద్యార్థులు ఉద్యమించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి జమ్మిచేడు కార్తీక్ పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు చందు పిడిఎస్యు నాయకులు రాజు అబూత్ రవి చరణ్ నాయకురాలు 500మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ ప్రతి ఉద్యోగికీ సహజమే.

### ఉద్యోగ విరమణ కార్యక్రమానికి హాజరైన మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు

**అక్షర విజేత గట్టు:**

జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గ గట్టు మండలం చాగదోన గ్రామంలో ఉపాధ్యాయుడు యస్.డి.రేచల్ ఉద్యోగ విరమణ ఈ కార్యక్రమానికి హాజరైవారిని శాలువ తో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా బాసు శ్యామల మాట్లాడుతూ ఉద్యోగ విరమణ ప్రతి అధ్యాపకుడికి తప్పనిసరి అని తన పదవీ కాలంలో చేసిన సేవలు చిరకాలం గుర్తుంటాయని అన్నారు కర్ణాటక సరిహద్దు చివరన ఉన్న గట్టు మండలం అక్షరాస్యతలో వెనకపడి ఉంది.ఇలాంటి మండలంలో విద్య కొరకు ఎంతో కృషి చేశారు అదే విధంగా ఆడ పిల్లల విద్య కొరకు చాగదోణ గ్రామంలో హై స్కూల్ స్థాపించడానికి కృషి చేసిన రేచల్ టీచర్ కు అభినందనలు తెలియజేస్తున్నాను అని అన్నారు.



## దేవరకొండ పట్టణంలో పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి విద్యార్థి బాధ్యత ప్రిన్సిపల్...

**అక్షరవిజేత, దేవరకొండ రూరల్**

దేవరకొండ మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ రమావత్ రవి మాట్లాడుతూ చదువు తోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించడం ప్రతి విద్యార్థి బాధ్యతని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం కళాశాలలో వన మహోత్సవంలో భాగంగా కళాశాల విద్యార్థులతో అధ్యాపక బృందంతో మొక్కలు నాటించారు. మున్సిపల్ అధికారులు ఉన్నారు.




## గురుకుల డిగ్రీ మహిళా కళాశాలలో స్వచ్ఛతా హీ సేవా...

**అక్షరవిజేత, దేవరకొండ రూరల్**

దేవరకొండ గురుకుల డిగ్రీ మహిళా కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు సాయిబాబా గుడి చుట్టూ, తండా ప్రాంతాలలో సంయుక్తంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శ్రమదానం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ ఎన్. శ్వేత మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి నష్టం కలుగుతుందని, ప్రతిఒక్కరూ ప్లాస్టిక్ నిషేధించాలన్నారు. కార్యక్రమంలో యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ ఏ శ్యామల, మీనేశ్వరి, కృష్ణవేణి, సరిత పాల్గొన్నారు.



## భగత్ సింగ్ పోరాట స్ఫూర్తిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి ఏఐఎస్ఎఫ్....

**అక్షరవిజేత, దేవరకొండ రూరల్**

ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ సమితి ఆధ్వర్యంలో శనివారం షాహిద్ భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వలమల్ల ఆంజనేయులు మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ నిర్వహించిన పాత్ర యావత్తు దేశం విస్మరించరానిదని, 12ఏళ్ళ అతి చిన్న వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని 23 ఏళ్ళ వయసులో దేశం కోసం ప్రాణాలర్పించారన్నారు.

## మహిళా హక్కుల సాధనకై పోరాడుదాయి -ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల భారతి పిలుపు.

**అక్షర విజేత ఖమ్మం:-**

మహిళా హక్కుల సాధనకై విశాల ఐక్య ఉద్యమాలను చేపట్టాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల భారతి పిలుపునిచ్చారు. శనివారం న ఐద్వా ఖమ్మం టూ టౌన్ మహాసభ 57 డివిజన్ రమణ గుట్టపైన నందిపాటి పావని అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ మహాసభలో ముఖ్య అతిథులుగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల భారతి, జిల్లా అధ్యక్షురాలు బండి పద్మ లు పాల్గొని మాట్లాడుతూ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మహిళలపైన దాడులు పెరిగిపోయాయని వారు విమర్శించారు. మహిళల రక్షణ, హక్కుల సాధనకై విశాల ఐక్య ఉద్యమాలను చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈ మహాసభలో ఐద్వా టూ టౌన్ నూతన అధ్యక్ష, కార్యదర్శులు గా నందిపాటి పావని, నకరికంటి కుమారి లతో పాటు మరో 18 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

ఈ మహాసభలో ఐద్వా జిల్లా నాయకురాలు మెరుగు రమణ, ఎస్. కె. బీబీ, టౌన్ నాయకురాలు మొగిలి విజయ, కృష్ణవేణి, శైలజ, మర్రి శ్రీదేవి, పడిశాల కృష్ణకుమారి, రమ తదితరులు పాల్గొన్నారు.






## పీఆర్టీయూ టిఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో నూతన ఎంఈఓ లకు సన్మానం

**అక్షర విజేత, మోర్తాడ్ :**
బాల్కొండ నియోజకవర్గం ముప్కాల్ మండల శాఖ నూతన కార్యవర్గం ఏర్పడిన సందర్భంగా, ముప్కాల్ మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జక్కుల రవి కుమార్ ను, మెండోరా మండల ఇంఛార్జి మండల విద్యాశాఖ అధికారిగా దేగాం శ్రీనివాస్ లను, ఆయా మండలాల పిఆర్టియు మండల శాఖ ఆధ్వర్యంలో నూతన ఎంఈఓ లుగా బాధ్యతలు చేపట్టిన విద్యాశాఖ అధికారులను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ముప్కాల్, పోచంపాడ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులైన యం.గంగారాం, జి.శుభ లను సైతం ఈ సందర్భంగా సన్మానించడం జరిగిందని పిఆర్టియు నాయకులు తెలిపారు. అనంతరం ఆయా మండలాల మండల విద్యా వనరుల కేంద్రంలో గల సిఆర్పిలు, సైతం నూతన విద్యాశాఖ అధికారులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి కొండ్రు నవీన్, జిల్లా మాజీ అసోసియేట్ అధ్యక్షులు టీ.లక్ష్మణ్, ముప్కాల్ కే.జీ.బీ.వీ. స్పెషల్ ఆఫీసర్ వినోద, పీఆర్టీయూ సీనియర్ నాయకులు శ్రీనివాస్, శైవ శ్రీనివాస్, బషీరుద్దీన్, ఇంద్రసేనా రెడ్డి, శాంతి కుమార్, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు అండగా నిలిచిన లయన్స్ క్లబ్ రద బాధితులకు నిత్యావసరాల కిట్లు పంపిణీ.

### -ఆపదలో మేమున్నాం లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ.

**అక్షర విజేత ఖమ్మం :-**
విపత్కర పరిస్థితులలో వరద ముంపు బాధిత జర్నలిస్టులకు ఖమ్మం లయన్స్ క్లబ్ అండగా నిలిచింది. ఖమ్మం మున్నేరు వరద ముంపులో నిరాశ్రయులైనటువంటి బాధిత ప్రజలను ఆదుకుంటూన్నారు. అందులో భాగంగానే మున్నేరు వరద ముంపు బాధితులైనటువంటి జర్నలిస్టులకు చేయూతగా నిలిచారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, గతంలో ఐఎంఏ జిల్లా కమిటీతో మాట్లాడి వరద ముంపు బాధిత జర్నలిస్టులకు నిత్యావసరాలు వస్తువుల కిట్లను అందించారు. శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 21 మంది బాధిత జర్నలిస్టులకు నిత్యావసరాల వస్తువులతో పాటు రెండు దుప్పట్లను అందజేశారు. స్థానిక లయన్స్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. మున్నేరు వరద ముంపు నాటినుండి నగరంలోని వరద ముంపు ప్రాంతాల ప్రజలను ఆదుకున్నామన్నారు. ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ సహకారంతో నిత్యవసర వస్తువులతో పాటు అవసరమైన వస్త్రములు దుప్పట్లను తమ పరిధిలో వారికి అందజేసి ఆపద సమయంలో తోడుగా ఉన్నామన్నారు. ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని తమ సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తుందన్నారు. జర్నలిస్టులకు తాము అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి గెల్లా శ్రీనివాసరావు, కోశాధికారి ఆర్తి గోవిందరావు, లయన్స్ రీజనల్ కోఆర్డినేటర్ డిపిసి రావు, లయన్స్ క్లబ్ సభ్యులు విశ్వేశ్వరరావు ఎం దుర్గం నాగేశ్వరరావు టీ కృష్ణారెడ్డి, కవి రచయిత సీనియర్ జర్నలిస్టు కట్టెకోల చిన నరసయ్య, ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కి గోపి, వెంకట కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.





## పలు కుటుంబాలను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేసిన మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే





**అక్షర విజేత, మోర్తాడ్ :**
బాల్కొండ నియోజకవర్గంలోని మోర్తాడ్ మండలంలో గల దోన్ పాల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త సుమన్ తాత కాలం చేయడంతో, మండలంలోని సుంకెట్ గ్రామానికి చెందిన తీగల గణేష్ తండ్రి అకాల మరణం చెందడంతో, మోర్తాడ్ గ్రామానికి చెందిన బేల్దారి మోహన్ క్యాన్సర్ తో అనారోగ్యానికి గురైన ఆత్మీయ కుటుంబాలను మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సందర్శించి పరామర్శించారు. అనంతరం భీంగల్ మండలంలోని జాగిరాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్దోళ్ల రాజేందర్ తండ్రి మృతి చెందిన ఆత్మీయ కుటుంబాన్ని, భీంగల్ మండల కేంద్రానికి చెందిన చింతలూరి హరీష్ తల్లి అకాల మరణం చెందడంతో, ముచ్కూర్ గ్రామానికి చెందిన నాయకులు తండ్రికి హార్ట్ సర్జరీ కావడంతో ఆయా కుటుంబ సభ్యులను పరమార్శించారు. ముచ్కూర్ గ్రామానికి చెందిన వీర్నపల్లి సాగర్ గౌడ్ అనారోగ్యానికి గురికావడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. పల్లికొండ గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ ఎనుపోతుల గంగారం అకాల మరణం చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని అందజేశారు. ఆయన వెంట భీంగల్ మండల, ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, మండల, గ్రామాల, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర క్రీడోత్సవాలను ప్రారంభించిన మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే

**అక్షర విజేత, ఆర్మూర్ :**
బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో శనివారం ఎస్.జి.ఎఫ్ మండల అంతరాష్ట్ర క్రీడోత్సవాలను మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్లమానసిక ఉల్లాసానికి, ఆరోగ్యకరమైన జీవితానికి ఉన్నతంగా మన కెరియర్ తీర్చిదిద్దుకోవడానికి క్రీడలు ఎంతో అవసరమని ఆయన అన్నారు. క్రీడలు అనేవి కేవలం ఫిట్ నెస్ కోసమే కాదని జీవితంలో మనకు ఎదురు దెబ్బలు తగిలినపుడు, వాటిని తట్టుకొని నిబ్బరంగా, మనోధైర్యంగా ఉండటానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజం అన్నింటిని సమానంగా తీసుకోవాలి. అప్పుడే స్పోర్టింగ్ స్పీరిట్ విద్యార్థుల్లో అలవడుతుంది. క్రీడోత్సవాలను జరుపడానికి కృషి చేసిన అన్ని పాఠశాల ఉపాధ్యాయ బృందం, పిఈటి ల, బృందానికి అభినందనలు, సహకరించిన మండల ప్రజలకు అభినందనలు తెలియజేశారు. రాజ్ కుమార్, మల్లేష్ లాంటి క్రీడా ప్రేమికులు ఉండటం వల్లనే, ఇంకా క్రీడలు గొప్పగా నిర్వహిస్తున్నారు అని కొనియాడారు. క్రీడలు సజీవంగా ఉండటానికి మీ కృషి అభినందనీయం.గ్రామీణ స్థాయి నుండి క్రీడల్లో రాణించి, రాష్ట్ర, దేశ స్థాయిలో ఆడిన వాళ్ళు ఉన్నారు. వారిని మీరంత స్ఫూర్తిగా తీసుకోవాలి అని మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే సూచించారు. మా వియ్యంకుడు, వ్యాపారవేత్త దయానంద రెడ్డి దాతృత్వానికి అవధులు లేవు..ఆయన జిల్లా వ్యాప్తంగా ముఖ్యంగా బాల్కొండ నియోజకవర్గంలో అనేక పాఠశాలల కు,అవసరమైన డెస్క్ బెంచ్ లు,స్పోర్ట్స్ డ్రెస్లు,స్పోర్ట్స్, మెటీరియల్, కంప్యూటర్ లు, అందిస్తూనే ఉంటూ సేవలు చేస్తున్నారని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కొనియాడారు. ఇంక అవసరమైన వారికి ఆయన ద్వారా అందజేయడానికి కృషి చేస్తానని తెలిపారు. తల్లుదండ్రులు మీ పిల్లలను విద్యల్లో, క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం, పీఈటీలు, విద్యార్థిని, విద్యార్థులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.




## బీజేపీ కుట్ర లో భాగంగానే పొంగులేటి పై ఈడీ దాడులు-

### ముదిగొండ మైనారిటీ సెల్ నాయకులు సయ్యద్ రఫీ.



**అక్షర విజేత ముదిగొండ:-**
బీజేపీ పార్టీ కుట్ర లో భాగంగానే నిజాయితీ, నిబద్ధత కు మారు పేరు బడుగు బలహీన వర్గాల సంక్షేమ సారథి అయిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంటి పై జరిగిన ఈడీ దాడులు అని ముదిగొండ కాంగ్రెస్ మైనారిటీ సెల్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు, పొంగులేటి ముఖ్య అనుచరుడు సయ్యద్ రఫీ అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై కేంద్రం లో ఉన్న బీజేపీ ప్రభుత్వం కుట్ర పన్నిందని ఆయన ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది అని దానిని దృష్టి మళ్ళించేందుకు కాంగ్రెస్ ముఖ్య నేత అయిన పొంగులేటి పై ఈడీ, ఐటీ దాడులు చేయిస్తున్నారని ఆయన వివరించారు. బీజేపీ నైరాశ్యం, అభద్రతా భావంతో చేస్తున్న దాడులకు పొంగులేటి భయపడరని ఈ సందర్భంగా సయ్యద్ రఫీ అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా లో తిరుగులేని నాయకుడిగా గుర్తింపు పొందిన పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంటి పై ఓర్వలేక బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ఈడీ దాడులు చేస్తున్నారని ఆయన విమర్శలు చేశారు.

## ఘనంగా భగత్ సింగ్117వ జయంతి వేడుకలు



**అక్షర విజేత గజ్వేల్ :**
నేటి యువత సర్దార్ భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని మాజీ ఎంపిటిసి మంజుల మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బిక్షపతి పేర్కొన్నారు.జగదేవపూర్ మండలంలోని తిగుల్ గ్రామంలో భగత్ సింగ్117వ జయంతి సందర్భంగా మాజీ ఎంపిటిసి మంజుల మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బిక్షపతి ఆధ్వర్యంలో భగత్ సింగ్ వేడుకల ను ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులోనే భగత్ సింగ్ దేశకోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. దేశం కోసం ప్రాణాలనే త్యాగం చేసి ఘనత భగత్ సింగ్ కే దక్కిందన్నారు. నేటి యువత చెడు దారిన వెళ్లకుండా భగత్ సింగ్ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు బిక్షపతి, లింగం, ఈశ్వర్, మహేందర్ రెడ్డి, ఆంజనేయులు, నితీష్ రెడ్డి, సైదయ్య, మల్లారెడ్డి, సిద్దారెడ్డి, కృష్ణమూర్తి, జర్నలిస్టు పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.



## సూర్య బాలగౌడ్ దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు

**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో:**
పెద్దకొత్తపల్లి మండలం వెన్నచెర్ల గ్రామానికి చెందిన పెద్దకొత్తపల్లి మండల మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్ గౌడ్ సోదరుడు కీ.శే. సూర్య బాలగౌడ్ గత పదిరోజుల క్రితం అనారోగ్య కారణంతో మరణించడం జరిగింది నేడు కీ.శే.సూర్య బాలగౌడ్ దశదిన కర్మ కార్యక్రమం లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించిన కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ ఉపా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి పెద్దకొత్తపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# అసమానతలపై తిరగబడ్డ అక్షర యోధుడు గుర్రం జాషువా..

**అక్షర విజేత ఎర్రుపాలెం:**

ఆధునిక తెలుగు కవుల్లో మరొక ప్రముఖ స్థానం సంపాదించిన నవయుగ కవి గుర్రం జాషువా(1895 సెప్టెంబర్28 నుండి 1971 జూలై 24) సమకాలీన కవిత్వ ఒరవడి నుండి కొంచెం పక్కకు జరిగారు. సామాజిక ప్రయోజనం ఆశించి రచనలు చేశాడు.ఆ క్రమంలో బ్రాహ్మణులు కుట్రలతో కుల బలిమితో సృష్టించిన వివక్షత తక్కువ కు కులంగా భావించబడ్డ కులములో జన్మించి అకారణంగా అనేక అవమానాలు చిత్కారాలను ఎదుర్కొన్నాడు. కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని లక్ష్యసాధనలో ఈ మూఢాచారులపై తిరగబడ్డాడు. మనుషుల్లో పెరుగుతున్న అమానవీయలను ఖండిస్తూ.. మనజులార మాది ఘనమైన మతం అని, ఒకడు తరిమి తరిమి ఉగ్గడించు , పెక్కు మతమలిట్లు సాగింప మార్గమేది ...అని మహాకవి గుర్రం జాషువా అన్ని మతాల వారిని ఆనాడే ప్రశ్నించాడు..?మతం కంటే మానవత్వం గొప్పదని మానవత్వానికి మకుట ధారణ చేయమన్నాడు.. బ్రహ్మ నుండి పుట్టినవి నాలుగే జాతులన్నారే..? మరి నేను పంచముడిని ఎలా అవుతానని ప్రశ్నిస్తాడు ? 'వడగాల్పులు నా జీవితమైతే వెన్నెల నా కవిత్వం అంటాడు. అవమానించిన చోట అవరోధాలను ఎదిరించి చిత్కారాలఎదురైన చోటనే సత్కారాలను పొందిన విశ్వ నరుడు గుర్రం జాషువా. సెప్టెంబర్ 28న వీరయ్య లింగమ్మ దంపతులకు ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లా వినుకొండ మండలం చాట్రాగడ్డపాడులో జన్మించారు. వీరి తల్లిదండ్రులు వేరువేరు కులాలకు చెందిన వారు. తండ్రి యాదవ, తల్లి మాదిగ ఈ ఒక్క విషయం చాలు మూఢాచారాలతో నిండిన సమాజంలో అవమానాలు,చిత్కారాలు ఎదుర్కోవటానికి.బాల్యం వినుకొండలో గ్రామంలో పచ్చని పొలాల మధ్య హాయిగానే సాగింది. చదువుకోడానికి బడిలో చేరిన తర్వాత జాషువాకు కష్టాలు మొదలయ్యాయి. ఉపాధ్యాయులు తోటి పిల్లలు నుండి ఎన్నో అవమానాలను ఎదుర్కొని ఎదురు నిలిచాడు.. అయితే జాషువా ఊరుకునే వాడు కాదు తిరగబడేవాడు అగ్రవర్ణాల పిల్లలు కులం పేరుతో హేళన చేస్తే తిరగబడి వాళ్లను కొట్టేవాడు. 1910 మేరీని పెళ్లి చేసుకున్నాడు మిషనరీ పాఠశాలలోనేలకు మూడు రూపాయల జీతం పై ఉద్యోగం చేసేవాడు తరువాత ఆ ఉద్యోగం పోవడంతో రాజమండ్రి వెళ్లి 1915 -16 లో అక్కడ సినిమా వాచకుడిగా పని చేశాడు.టాకి సినిమాలు లేని ఆ రోజుల్లో తెరపై జరుగుతున్న కథకు అనుగుణంగా నేపద్యంలో కథను, సంభాషణలను చదువుతూ పోవడమే ఆయన పని.తరువాత గుంటూరులోనే లూథరన్ చర్చినడుపుతున్న ఉపాధ్యాయ శిక్షణాలయంలో ఉపాధ్యాయుడిగా చేరి 10 సంవత్సరాల పాటు పని చేశాడు.అనంతరం 1928 నుండి 1942 వరకు గుంటూరులోనే ఉన్నత పాఠశాలలో తెలుగు పండితుడిగా పనిచేశాడు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో యుద్ధ ప్రచారకుడిగా కూడా పనిచేశారు. 1957-59 మధ్యకాలంలో మద్రాస్ రేడియో కేంద్రంలో కార్య క్రమ నిర్మాతగా పనిచేశారు.



సభలో అవమానం..? ఒకసారి వినుకొండలో జరిగిన ఒక అవధాన సభలో ఆయన పద్యాలు చదివాడు .ఆయన్ని చదవటానికి ఎవరు అనుమతి ఇచ్చారని,తక్కువ కులం వాడిని సభలో ఎందుకు రాణించారంటూ కొందరు ఆదిపత్యపు కులం వారు ఆయనను అవమానించారు. ఆయనకు జరిగిన అవమానం ఒక మచ్చుమాత్రమే. అంటరాని వాడని హిందువులు ఈసడిస్తే, క్రైస్తవుడై ఉండి హిందూ మత సంబంధ రచనలు చేస్తున్నాడని క్రైస్తవ మతాధిపతులు ఆయన్ను నిరసించారు.ఆయన కుటుంబాన్ని క్రైస్తవ సమాజం నుండి బహిష్కరించారు. ఆ బాధ నుండి తీరుకొని క్రమంగా ఆయన నాస్తికత్వం వైపు మొగ్గు చూపాడు.జీవనం కోసం ఎన్నో రకాల ఉద్యోగాలు చేసిన జాషువాకు 1964 లో ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో సభ్యత్వం లభించింది 1971 జులై 24న గుంటూరులో గుర్రం జాషువా మరణించారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతి ని సెలవు దినంగా ప్రకటించాలని

## బీజేపీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్, బంజారా సేవ సంఘం

**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-**

బంజారా సేవా సంఘం కమిటీ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ మహబూబాబాద్ భారతీయ జనతా పార్టీ ఎంపీ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్ బంజారా ఆరాధ్య దైవం శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మరియు మాత జగదంబ మరమయ్యాడి గుడి నిర్మాణము కమ్యూనిటీ హాల్ గురించి కమిటీ ఆధ్వర్యంలో చర్చించడం జరిగింది. రాష్ట్రంలో దేశంలో ప్రతి తండాలోనూ బంజారా కమిటీ లోను సేవలాల్ మహారాజ్ మాతా జగదంబ మరియమ్మ యాడి మరియు బంజారా కమ్యూనిటీ హాల్ నిర్మాణం జరిగే విధంగా అటు కేంద్ర ప్రభుత్వంతో ఇటు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి నిధులు సమకూర్చే విధంగా ప్రయత్నిస్తామన్నారు. ఐదువేల సంవత్సరాల బంజారా జాతి లను ఇప్పుడు ఏకం కావాల్సిన అవసరం ఉంది అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో నాలుగు కోట్ల జనాభా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం ద్వారా ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఏర్పాటు అయిందని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు బంజర నాయకులను గుర్తించి ఎమ్మెల్యేలను సంక్షిప్త స్థానం మరియు బంజారా కమ్యూనిటీని గౌరవించి అన్ని బంజారా సొసైటీ తండాలలో గుడి నిర్మాణానికి నిధులు కేటాయించాలని. సేవలాల్ మహారాజ్ ఫిబ్రవరి 14 జయంతి సందర్భంగా పూజ భోగ్ బందర్ కార్యక్రమానికి ప్రత్యేక నిధులు కేటాయించి జయంతి సందర్భంగా సెలవు దినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ బంజారా సేవా సంఘం అధ్యక్షులు మరియు కార్పొరేటర్ బాలాజీ నాయక్,



ప్రధాన కార్యదర్శి రాష్ట్ర సేవాలాల్ సేన ప్రధాన కార్యదర్శి రామచంద్ర నాయక్, ఉపాధ్యక్షులు పరమేష్ నాయక్, ముఖ్య సలహాదారులు హర్యానాయక్, బంజారా కవి జాతీయ సేవల సేన వ్యవస్థాపకులు డాక్టర్ ఎస్పీ నాయక్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ ఒకటో డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు నరేంద్ర చౌదరి, బంజారా సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్ నాయక్, కార్యదర్శి పందు నాయక్, సంతోష్ నాయక్, ఆర్ రవి నాయక్,ఎం రవి నాయక్, వినోద్ నాయక్, గిరి సింగ్ నాయక్ ఇతర ముఖ్య నాయకులు కార్యక్రమంలో పాల్గొంటారు.

# అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి -దిశా సమావేశంలో ఎంపీ ధర్మపురి అర్వింద్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

ప్రజలకు ఉపయుక్తంగా నిలిచే అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయించేందుకు అధికారులు పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో శనివారం ఎంపీ అర్వింద్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిపై ఎజెండా అంశాల వారీగా సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, ఆయా ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ఎనలేని తాత్సారం జరుగుతోందని అన్నారు. మాక్లూర్ మండలం అడవిమామిడిపల్లి వద్ద రోడ్డు నిర్మాణంతో పాటు ఆయా చోట్ల రహదారుల నిర్మాణ పనులు మందకొడిగా సాగుతున్నాయని అన్నారు. ఈ పెండింగ్ పనుల విషయమై చర్చించేందుకు అక్టోబర్ రెండవ వారంలో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సంబంధిత శాఖల అధికారులందరూ ఈ సమావేశానికి హాజరయ్యేలా చూడాలన్నారు. సకాలంలో పనులు పూర్తయి ప్రజలకు వసతులు అందుబాటులోకి వచ్చేలా అధికారులు చొరవ చూపాలని హితవు పలికారు. వివిధ పథకాల కింద కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన ఆయా పనులు ఏ దశల్లో కొనసాగుతున్నాయి, వెచ్చించిన నిధుల వివరాలను తెలుపుతూ సమగ్ర నివేదికలు తనకు సమర్పించాలని ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, జాతీయ రహదారులు, ఫారెస్ట్ తదితర శాఖల అధికారులను ఆదేశించారు. విద్యాశాఖకు సంబంధించి కేంద్రం ద్వారా మంజూరైన నిధుల గురించి ఎం.పీ ప్రశ్నించగా, పీఎంశ్రీ పథకం కింద జిల్లాలో 40 పాఠశాలలకు కేంద్రం ద్వారా రూ. 20 కోట్ల నిధులు మంజూరయ్యాయని, వాటిని అదనపు తరగతి గదుల నిర్మాణాలు, లైబ్రరీలు, ప్రయోగశాలలు, క్రీడా పరికరాలు, మైదానాల అభివృద్ధి కోసం వెచ్చిస్తున్నామని డీఈఓ దుర్గాప్రసాద్ తెలిపారు. అదేవిధంగా అమృత్ పథకం కింద జిల్లాలోని నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీలకు రూ. 335 కోట్ల నిధులు మంజూరయ్యాయని ప్రజారోగ్య శాఖ ఈఈ తిరుపతికుమార్ ఎంపీ దృష్టికి తెచ్చారు. ఈ నిధులతో తాగునీటి సరఫరా వ్యవస్థను మరింతగా మెరుగు పరుస్తున్నామని, భూగర్భ డ్రైనేజీ పెండింగ్ పనుల పూర్తికి కూడా అమృత్ పథకం నిధులను వెచ్చిస్తున్నామని అన్నారు. అటవీ శాఖకు 'కాంపా' పథకం ద్వారా మంజూరైన నిధులను సక్రమంగా వెచ్చిస్తూ పచ్చదనాన్ని పెంపొందించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఎం.పీ అర్వింద్ ఫారెస్ట్ అధికారులకు సూచించారు. పీ.ఎం విశ్వకర్మ పథకం అమలు తీరు గురించి ఎం.పీ ఆరా తీయగా, జిల్లాలో 23583 మంది దరఖాస్తులు చేసుకున్నారని, నల్గొండ తరువాత నిజామాబాద్ జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉందని పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ సురేష్ కుమార్ తెలిపారు. ఇప్పటివరకు 2592 మందికి శిక్షణ కూడా పూర్తి చేశామని వివరించారు. కాగా, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రొటోకాల్ పాటించడం లేదని ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ, పైడి రాకేష్ రెడ్డి సమావేశంలో ఆక్షేపణ తెలిపారు. దీనిపై ఎం.పీ స్పందిస్తూ, ప్రొటోకాల్ ఉల్లంఘన జరుగకుండా అధికారులు సంబంధిత ఎం.పీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులకు తప్పనిసరి ముందస్తుగానే తగిన సమాచారం అందించాలని అన్నారు. ప్రజాప్రతినిధుల గౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.ఆర్ అండ్ బీ చీఫ్ ఇంజనీర్ కు సన్మానం...కాగా, రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ హన్మంత్ రావు పదవీ విరమణ చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని దిశా సమావేశం ముగిసిన అనంతరం ఎం.పీ అర్వింద్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయనను ఘనంగా సన్మానించారు. సుమారు 38 సంవత్సరాల పాటు హన్మంత్ రావు అందించిన సేవలను కొనియాడారు. సుదీర్ఘ కాలంపాటు విధులు నిర్వర్తించిన సందర్భంగా ఎదురైన అనుభవాలను హన్మంత్ రావు ఈ వేదికగా పంచుకున్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, డీఆర్డీఓ సాయాగౌడ్, వివిధ శాఖల అధికారులు, దిశా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# చారకొండ మండలంలోని ఓటర్ల తుది జాబితా విడుదల

## ఎంపీడీవో ఎండి ఇసాక్ హుస్సేన్

**అక్షరవిజేత,చారకొండ:**

చారకొండ మండల గ్రామాలలోని ఓటర్ల తుది జాబితాను శనివారం ఎంపీడీవోకార్యాలయంలో ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ అధికారులతో కలిసి విడుదల చేశారు.మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఓటర్ల ప్రక్రియను సవరణ, ఓటర్లు కుటుంబం ఒకే వార్డులో ఉండే విధంగా గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామంలో గ్రామ పెద్దలు,యువకులసమక్షంలోఓటర్అభ్యంతరాలను సేకరించి తుది జాబితాను ఎంపీడీవో కార్యాలయానికి అందించారు.ఎంపీడీవో అధికారితో కలిసి ఓటరు జాబితాను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో వెంకటేష్, ఏపీవో లక్ష్మయ్య,ఏపీఎం బాలచందర్, ఎంపీడీవో సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.ం



# మోర్తాడ్ వ్యవసాయ సహకార సంఘంలో మహాసభ

**అక్షర విజేత, మోర్తాడ్ :**

బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవన కార్యాలయంలో మహాజన సభ కార్యక్రమాన్ని సొసైటీ చైర్మన్ బద్దం అశోక్ రెడ్డి అధ్యక్షతన, పాలకవర్గ సభ్యులు, సహకార సంఘం సిబ్బంది నిర్వహించారు. ఈ మహాజన సభలో రైతులకు ప్రభుత్వం ద్వారా అందించిన సేవలను, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, పంటలను కొనుగోలు చేసిన విధానంపై, ఎరువులు సబ్సిడీపై అందించిన వాటిపై మహాజనసభలో పాలకవర్గ సభ్యుల సమక్షంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోర్తాడ్ సొసైటీ డైరెక్టర్గా విధులు నిర్వర్తించిన భూత్పూర్ మహిపాల్ నూతన కమ్మర్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియామకం కావడంతో, సొసైటీ చైర్మన్ బద్దం అశోక్ రెడ్డి, వైస్ చైర్మన్ దడివే నవీన్, డిసిసిబి డైరెక్టర్ మోర్కు భూమన్న, సొసైటీ పాలకవర్గ సభ్యులు ఎలాల భూమారెడ్డి, కుంట అశోక్ రెడ్డి, న్యాకపుసాయన్న, ముత్యాల లక్ష్మణ్, సంకూరి భూమేశ్వర్, బైతా బాల మల్లేష్, సొసైటీ కార్యదర్శి కాశిరాం, సొసైటీ సిబ్బంది నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బూత్ పురం మైపాల్ ను పూలమాలలు, శాలువలు వేసి ఘనంగా సన్మానించారు.





# శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారికి పాదపూజ

## చేసిన బొమ్మ ప్రసాద్ దంపతులు

**అక్షరవిజేత, పాపన్నపేట**

రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారికి శనివారం నాగసాన్ పల్లి గ్రామానికి చెందిన ఆర్య వైశ్యులు బొమ్మ ప్రసాద్ దంపతులు పాదపూజ చేశారు. ప్రసిద్ధ క్షేత్రం పాపన్నపేట మండలం నాగసాన్ పల్లి శ్రీ ఉమా కేదారేశ్వర ఆలయం లో ప్రతినెల స్వామి వారికి జరిగే పూజా కార్యక్రమాల్లో భాగంగా బొమ్మ ప్రసాద్ గుప్తా దంపతులు పాద పూజ, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతకుముందు మాధవానంద సరస్వతీ స్వామి వారు శ్రీ ఉమాకేదారీశ్వరుడిని దర్శించుకొని విశేష పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి నుండి తీర్థప్రసాదాలు తీసుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాజశేఖర్ శర్మ, శ్యాంసుందర్ శర్మ, రామ్ శర్మ, యాబన్న గుప్తా, నర్సింలు గుప్తా, ఇంద్రసేనారెడ్డి, ప్రసాద్ గుప్తా, రవీందర్ గుప్తా, వీరేశం గుప్తా, రమేష్ గుప్తా, కృష్ణమూర్తి గుప్త, భూషణం గుప్తా వీరేశం గుప్తా, రామాంజనేయులు, సాయిబాబా, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



## రోగులకు మందుల వాడకం పై అవగాహన.

## సెయింట్ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ ఫార్మకో విజిలెన్స్ వారోత్సవాలు.






**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ప్రభుత్వ వైద్య శాలలో సెయింట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ కళాశాల చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి ఆద్యర్యంలో కళాశాల ప్రధాన అధ్యాపకులు ఇ.హరికృష్ణ అధ్యక్షతన 4వ జాతీయ ఫార్మాకోవిసైలెన్స్ వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రోగులకు మందులు ఎలా వేసుకోవాలి డాక్టర్ అనుమతి లేనిదే మందులు వేసుకోరాదని తెలిపారు. హెచ్ ఓ డి డాక్టర్ నీలాఫర్ షామ మాట్లాడుతూ అవసరానికి మించి ఎక్కువ మందులు వాడడం వల్ల ఆరోగ్యానికి కలిగే దుష్పరిమానాలను నివారించడానికి మనమందరం కృషి చేయాలని దీనిపై రోగులకు వివరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెయింట్ కళాశాల డైరెక్టర్ పి.వేణుగోపాల్ రెడ్డి, హెచ్ ఓ డి స్రవంతి, అధ్యాపకులు పి.శ్రవణ్ కుమార్, మాధవరెడ్డి, రాఘవేశ్వరి, చంద్రుడు, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ గొప్ప దేశభక్తుడు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**
మన దేశానికి స్వాతంత్ర్యం తెచ్చేందుకు ఎందరో మహానుభావులు తమ జీవితాలను త్యజించారు ప్రాణాలను సైతం అర్పించారు వీరిలో ఎప్పటికీ గుర్తుండిపోయే మహనీయులు భగత్ సింగ్ అని ప్రజా సంఘాల నాయకులు అన్నారు ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో భగత్ సింగ్ చిత్రపటానికి పుల మల వేయడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ ఆయన పేరు వింటే చాలు యావత్ భారతీయుల రక్తం గర్వంతో ఉప్పొంగుతుంది ఆయన ఆశయాలు ఆలోచనలు ఆవేశం ఎంతోమంది యువతలో స్ఫూర్తి నింపింది గొప్ప విప్లవకారుడిగా స్వాతంత్ర్య సమరయోధుడిగా చరిత్రలో నిలిచిపోయే వీరుడు మన భగత్ సింగ్ భగత్ సింగ్ పంజాబ్‌లోని ఖత్కర్ కలాన్ అనే గ్రామంలో 1907, సెప్టెంబరు 28న జన్మించారు ప్రస్తుతం ఈ ప్రాంతం పాకిస్తాన్‌లో ఉంది చిన్న వయస్సులోనే దేశ స్వాతంత్ర్యం కోసం తెల్లదొరలతో పోరాడారు మహాత్మా గాంధీ పిలుపుతో 13 ఏళ్ల వయసులోనే సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్నాడు 1919లో జరిగిన జలియన్ వాలాబాగ్ ఉదంతంతో భగత్ సింగ్ బ్రిటిషర్ల పట్ల ఆగ్రహాన్ని పెంచుకున్నారు లాహోర్‌లోని నేషనల్ కాలేజీలో చేరిన భగత్ సింగ్ పెళ్లిని తప్పించుకోవడం కోసం నా జీవితాన్ని దేశం కోసమే అకింతం చేస్తాను నాకు మరో కోరిక లేదు అని ఉత్తరం రాసి ఇంట్లో నుంచి పారిపోయారు23 ఏళ్ల వయసులోనే ఉరి కొయ్యను ముద్దాడి తన ప్రాణాలను అర్పించిన ధైర్యశీలి భగత్ సింగ్ సరిగ్గా ఇదే రోజు 1931, మార్చి 23న రాత్రి 7.30 గంటలకి భగత్ సింగ్‌తోపాటు విప్లవకారులు సుఖ్ దేవ్ రాజ్ గురులను పాకిస్థాన్‌లోని లాహోర్‌లో హుస్సైన్‌వాలా జైల్లో బ్రిటీష్ పాలకులు ఉరి తీశారు చిరునవ్వుతోనే మృత్యువును



కౌగిలించుకుని దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేశారు ఉరి తర్వాత వారి భౌతిక కాయాలను సగం కాల్చి, సట్లెజ్ నదిలో విసిరేశారు అక్కడే ఓ స్మారకాన్ని నిర్మించారు అందుకే మార్చి 23వ తేదీని 'షహీదీ దివాస్'గా పాటిస్తారు లాహోర్లోనూ ఘనంగా భగత్ సింగ్‌కు నివాళులు అర్పిస్తారు ఈ రోజు భగత్ సింగ్, సుఖ్ దేవ్ రాజ్‌గురుల ప్రాణ త్యాగాలను గుర్తుచేసుకున్నారు భగత్ సింగ్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో డివైఫ్ఐ జిల్లా అధ్యక్షకార్యదర్శులు గేడం తికనంద్.గోడిసెల కార్తీక్ కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం.దినకర్.సిఐటీయు జిల్లా అధ్యక్షులు రాజేందర్ జిల్లా అధ్యక్షురాలు కోరంగే. మలాశ్రీ. డివైఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రావణి.నిఖిల్.చిట్టి పాల్గొన్నారు

# కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

**అక్షర విజేత నందిపేట్ :**
అర్హులైన పేదలందరికీ ఇండ్లను ఇప్పిస్తామని, ఎవరు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. నందిపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారాక్ చెక్కుల పంపిణీ కార్యక్రమనికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారి సంక్షేమమే ముఖ్యమని అందుకే దగ్గరుండి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ నిధులను మంజూరు చేయించడం జరుగుతుందని అన్నారు. ఎవరికైతే కళ్యాణ లక్ష్మి డబ్బులు రాకపోతే వారికి కూడా ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. పైరవీకారులు కళ్యాణ లక్ష్మి డబ్బులు, ఇండ్లు మంజూరు చేయిస్తానని చెబుతూ మిమ్మల్ని మోసం చేస్తున్నారని, ఎవరిని నమ్మవద్దని అన్నారు. ఎలాంటి పథకాలు అయినా మంజూరు చేయించేది నేనే ఇచ్చేది నేనే అని అన్నారు. జనవరి నుండి ఇండ్ల స్థలాలు, ఇండ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. గత 11 సంవత్సరాలుగా పేద ప్రజలు ఇండ్ల కోసం బాధపడ్డారని కొన్ని నెలల్లో 87 గ్రామాల్లోని అర్హులకు ఇండ్లు మంజూరు అవుతాయని నియోజకవర్గంలో ఇండ్లు లేని వారుండారని అన్నారు. అలాగే వచ్చేనెల 16 నుంచి రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని వీటిలో ఉన్న వారికి లేని వారికి రెండు రకాల కార్డులు వస్తాయని అన్నారు. కొత్తగా వచ్చే కార్డులకు ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని ఈ కార్డు అన్ని పథకాలకు సంబంధించినది ఉంటుందని కాబట్టి ప్రతి ఒక్కరూ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఐలాపూర్ హాస్టల్ కొరకు రెండు కోట్ల 49 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. ఇప్పటివరకు 380 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులు. 3,500 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఇవ్వడం జరిగిందని. ఈ సందర్భంగా తెలిపారు. మీరందరూ ఆశీర్వదించారు కాబట్టి మీ కుటుంబ సభ్యుడిగా ఉంటూ అన్ని విధాలుగా సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో: తాసిల్దార్ ఆనంద్ కుమార్, డిప్యూటీ తాసిల్దారు, వసంతరావు, బిజెపి మండల అధ్యక్షుడు సాయిరెడ్డి, డొంకేశ్వర్ మండల అధ్యక్షుడు సురేందర్, కార్యదర్శి సాయి కిరణ్, మాజీ ఎంపీటీసీ రాజు,





నరసాగౌడ్, నాగ సురేష్, లక్కంపల్లి చిన్నయ్య నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి.భావితరాలకు చెట్లను కానుకగా ఇవ్వాలి.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**
స్వచ్ఛంద సేవా కార్యక్రమంలో భాగంగా యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామంలో శనివారం హెచ్.ఎస్.బి.ఎస్, బి.ఏ.ఐ.ఎఫ్ సంస్థల ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. అనంతరం పర్యావరణ పరిరక్షణకై అవగాహన నిర్వహించారు. ఈ సంస్థ వారు మాట్లాడుతూ పర్యావరణహితమైన జీవనశైలి అలవర్చుకుంటేనే భూగోళంపై మానవాళి జీవన మనుగడ సాధ్యమని అన్నారు. భవిష్యత్తు తరాలకు ఏమైనా ఇవ్వాలనుకుంటే చెట్లు నాటడం కన్నా మించిన కానుక లేదు. ప్రతిఒక్కరు రెండెసి మొక్కలు నాటి పర్యావరణ వాతావరణంలో స్వల్ప మార్పులు వస్తున్న నేపథ్యంలో అందరూ మొక్కలు నాటడం గానీ లేదా నీటి సంరక్షణ చూసుకోవడం చేయాలి. సహజ వనరులను కొల్లగట్టడాన్ని నివారించగలిగితేనే భవితరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు అందించగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎస్ బి ఎస్, బి ఏ ఐ ఎఫ్ తరఫున పీటర్ పాట్రిక్స్, సాయికుమార్, ముత్యం రాజు, రవీందర్, శివరాజ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## ఎర్రుపాలెంలో దివ్యాంగుల బస్ పాస్ మేళ



**అక్షర విజేత ఎర్రుపాలెం:**
మదిర ఆర్టీసీ డిపో మేనేజర్ డి శంకర్రావుఆదేశాలతోఎర్రుపాలెం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం స్థానిక గ్రామ సెక్రెటరీ యల్లేశ్వరరావు మధిర ఆర్టిసి సూపర్వైజర్లు బంధం వెంకటేశ్వర్లు, రామచంద్రరావు కలసి దివ్యాంగుల బస్ పాస్ మేళ నిర్వహించారు. దివ్యంగుల అయినటువంటి వారు ఆర్టీసీ బస్సులో ప్రయాణించుటకు50%తో. కూడినరాయితీ కల్పించనున్నారు.అందుకు కావలసిన ధృవపత్రాలు సదరం సర్టిఫికెట్ జిరాక్స్ కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ, ఒక పాస్ ఫోటోతో కూడిన నకళ్ళను జత చేసి ఎర్రుపాలెం గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన క్యాంపులో అందజేయాలన్నారు.వీరు పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్, డీలక్స్ బస్సులలో రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా ప్రయాణించ వచ్చున్నారు. అదేవిధంగా 100% దివ్యాంగులైనటువంటి వారికి సహాయకులు కూడా 50% రాయితీ ఉందన్నారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులైనటువంటి వారు సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ డి శంకర్రావు కోరారు.

## ఉచిత రాబిస్ వ్యాధి టీకాలు వేసిన పశు వైద్యా సిబ్బంది



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ మండల కేంద్రంలోని పశు వైద్య కార్యాలయంలో పశు సంవర్ధక శాఖ, పశు వైద్య ఆధ్వర్యంలో శనివారం సునకాలకు ఉచిత రాబిస్ వ్యాధి టీకాలను బాల్కొండ మండల పశు వైద్యాధికారి గౌతమ్ రాజ్, పశు వైద్య సిబ్బంది టీకాలను వేశారు. ప్రపంచ రాబిస్ డే ను పురస్కరించుకొని బాల్కొండలోని పశు వైద్యశాలలో 20 పెంపుడు ఉచిత రాబిస్ వ్యాధి టీకాలు వేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి బాల్కొండ గ్రామ ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ విజయభాస్కర్, ఎంపీఓ గంగ మోహన్ ముఖ్యఅతిథిగా విచ్చేశారని ఆయన తెలిపారు. మండల అధికారుల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పశువైద్యాధికారి గౌతమ్ రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది మల్లేష్, బషీర్, శూనకాల పెంపకం దారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏర్గట్ల ఉన్నత పాఠశాలలో ఎల్ఈడి ట్యూబ్ లైట్ వర్క్ షాప్



**అక్షర విజేత, ఏర్గట్ల :**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏర్గట్లలో ఎల్ఈడి ట్యూబ్ లైట్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణాచారి మాట్లాడుతూ పాఠశాలకు కావలసిన 50 ఎల్ఈడి ట్యూబ్ లైట్ మెటీరియల్ తెప్పించి ఫిజికల్ సైన్స్ టీచర్ గాండ్ల రాజశేఖర్ పర్యవేక్షణలో విద్యార్థుల చేత తయారు చేయించినట్లు తెలియజేశారు. అదేవిధంగా నేర్చుకున్న సైన్సును నిత్యజీవితంలో అనువర్తింప చేయడమే నిజమైన జ్ఞానం అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి గైడ్ టీచరుగా వ్యవహరించినటువంటి గాండ్ల రాజశేఖర్ మాట్లాడుతూ ఎల్ఈడి ట్యూబ్ లైట్లను వాడడం వలన విద్యుత్ శక్తిని ఆదా చేయవచ్చుని, మన ఇండ్లలో కూడా ఎల్ఈడి బల్బులని వాడే విధంగా తల్లిదండ్రులకు చెప్పాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిరుద్దీన్, ప్రసాద్, పవన్, రాజేందర్, రాజ నర్సయ్య, ఎస్.శ్రీనివాస్, సమిత, కే.శ్రీనివాస్, విజయ్ కుమార్, ప్రవీణ్ శర్మ, ఇందిరా, గంగాధర్, సబిత పాల్గొన్నారు.






# నిషేధిత మత్తు పదార్థాల నివారణకై ప్రజా అవగాహన కొరకు నిరాహార దీక్ష

## మత్తు పదార్థాలను బహిష్కరిద్దాం సమాజ హితానికి పాటుపడదాం

### గొంగళ్ల రంజిత్ కుమార్ నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్

**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో:** జిల్లాలో అక్రమంగా గంజాయి వాడుతున్నారన్న వార్తల నేపథ్యంలో మరియు నిషేధిత ఆల్ప్రాజొలం,డైజోఫాం మరియు సి. హెచ్ లాంటి వాడకం పెరుగుతున్న నేపథ్యంలో యువత వీటికి బానిసలయితే కుటుంబాలు విచ్ఛిన్నం కావడమే గాక సమాజ అభివృద్ధికి ఆటంకం కలిగించిన వాళ్ళవుతారని కాబట్టి మత్తు పదార్థాలకు యువత బానిసలు కావద్దనె ఉద్దేశంతో వాటి వాడకం వల్ల కలిగే నష్టాలను ప్రజా అవగాహన కోసం సోమవారం నాడు ఉదయం 10గంటలకు గద్వాల పట్టణం పాత బస్టాండ్ సర్కిల్ నందు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ నిరాహార దీక్ష చేపడుతున్నట్లు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తెలిపారు ఈ నిరాహార దీక్షకు ఆయా పార్టీలు మరియు ప్రజా కుల మరియు సామాజిక సంఘాలు మేధావులు విద్యార్థి సంఘాలు మీడియా మిత్రులు హాజరై సంఘీభావం తెలపాల్సిందిగా విజ్ఞప్తి చేశారు



జిల్లాను నిషేధిత మత్తు పదార్థాల భారిన పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు లవన్న విష్ణు వెంకటేశ్ మౌలా పరుష తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారి సేవలో తరించిన భక్తులు

**అక్షర విజేత ఎర్రుపాలెం:** ఎర్రుపాలెం మండలం జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారినీ శనివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. తెల్లవారుజామున 4:30 నుండి సుప్రభాత సేవతో ప్రారంభించి తదుపరి సర్వాంగ అభిషేకం సహస్రనామార్చన, అనంతరం ఏడు గంటల నుండి భక్తులకు ముత్యాల కవచలంకారంలో స్వామివారి దివ్య దర్శనం కల్పించారు. భక్త కళ్యాణం నందు ఇరువురు దంపతులు పాల్గొన్నారు.స్వామివారి దర్శన భక్తులకు సుమారు 400 మందికి అన్నదానం గావించారు.అలివేలు మంగమ్మ అమ్మవారికి విజయవాడకు చెందిన కుప్ప వెంకట శ్రీనివాసరావు దంపతులు ముత్యాల కవచ అలంకారం తయారు చేయించి అమ్మవారికి సమర్పించారు. భక్తి శ్రద్ధలతో తయారు చేయించిన ముత్యాల కవచం అలంకారాన్ని దేవస్థానం ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి,ఆలయ పర్యవేక్షకురాలు కె విజయ కుమారి,ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ చేతుల మీదుగా అమ్మవారికి అలంకరించారు. ముత్యాల కవచలంకారానికి సుమారు రెండు లక్షల రూపాయలు ఖర్చయినట్లు దాతశ్రీనివాసరావు తెలిపారు.



దంపతులను వేద పండితులు ఆశీర్వదించి అమ్మవారి ప్రసాదం అందజేశారు.

# గ్రామాలలో ఆణిముత్యాలు తయారు చేస్తాం

## ఎంఈఓ నాగారం శ్రీనివాస్

**అక్షర విజేత,నారాయణఖేడ్ :** సంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన హెచ్ఐవి , ఎయిడ్స్ జిల్లా స్థాయి పోటీలో లో సిర్గాపూర్ విద్యార్థికి తృతీయ స్థానం జిల్లా స్థాయి లో నిర్వహించిన పైన పోస్టర్ తాయారీలో సిర్గపూర్ పాఠశాలకు చెందినవంశీ నాదం అనే ఎనిమిదవ తరగతి విద్యార్థికి తృతీయ స్థానం లభించఢ%శీ% గర్వకారణంగా ఉందని ఎంఈఓ నాగారం శ్రీనివాస్ ఒక ప్రకటనలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పట్టణాల లోనే కాదు మారు మూల గ్రామాల్లో కూడా ఆణి ముత్యాలు ఉన్నారని వంశీ నాదం నిరూపించాడని తెలిపారు. కష్టపడే వారికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుంది అనడానికి ఇతనే ఉదాహరణ అన్నారు . విద్యార్థికి పాఠశాల స్టాఫ్, విద్యార్థి,విద్యార్థులు అభినందించారు.



# పేటలో భగత్ సింగ్ జయంతి వేడుకలు...

**అక్షర విజేత,పెద్ద శంకరంపేట:** పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భగత్ సింగ్ జయంతి సందర్భంగా పెద్ద శంకరంపేట మండలం బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్. మండల బిజెపి నాయకులు భగత్ సింగ్ చిత్రపటానికి శనివారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. స్వాతంత్ర సంగ్రామంలో చిన్న వయసులోని స్వాతంత్రం కోసం భగత్ సింగ్ ప్రాణాలు అర్పించాడని.. ఆయన చేసిన త్యాగం మరువలేనిది అని వారి పేర్కొన్నారు.. యువత ప్రజలు భగత్ సింగ్ బాటలో పయనించాలని భారతదేశ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు శ్రవణ్ కుమార్.. మంగళి కృష్ణ సుభాష్. బుగుడాల కృష్ణ.. శ్రీహరి సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మ కథను వెలికి తీయడానికి మేళాలు దోహదపడతాయి..

## మండల విద్యాధికారి వెంకటేశం.

**అక్షర విజేత,పెద్ద శంకరంపేట:** పెద్ద శంకరంపేట్ గ్రామీణ ప్రాంత విద్యార్థులు దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి విద్య వైజ్ఞానిక మేళాలు ఎంతో తోలుపడతాయని మండల విద్యాధికారి వెంకటేశం అన్నారు.. శనివారం పెద్ద శంకర్పేటలోని మంత్రి పాఠశాలలో నిర్వహించిన విద్యార్థులు ప్రదర్శించిన మేళాను ఆయన పరిశీలించారు.. గ్రామీణ ప్రాంతాల్లో దాగివున్న విద్యార్థుల్లోని సమర్థాన్ని వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహత పాడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మంథని పాఠశాల కరస్పాండెంట్. ప్రిన్సిపల్ నాగనాథరావు. వినోద్.. సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మైనర్ బాలికపై అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడి అరెస్ట్



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:–** అసిఫాబాద్ మండలంలోని ఒక గ్రామంలో శుక్రవారం రోజున సాయంత్రం అందాజా నాలుగున్నర గంటలకి మైనర్ బాధితురాలు ప్రభుత్వ స్కూల్ నుండి ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన బొమ్మేన సాగర్ తండ్రి.బాలేష్ వయసు.28 సంవత్సరాలు అను అతను మైనర్ బాధితురాలని అడ్డగించి ఆమెకి మాయ మాటలు చెప్పి తన ఇంట్లోకి తీసుకొని పోయి అత్యాచారం చేసినాడు ఇట్టి విషయాన్ని బాధితురాలు తన తల్లిదండ్రులకు చెప్పగా బాధితురాలు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిపై సెక్షన్ 65 (1) బి ఎన్ ఎస్ మరియు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేయడం జరిగినది, ఈరోజు ఉదయం బూరుగూడ క్రాస్ రోడ్ వద్ద నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ తరలించనైనది.

## రాయినబోయిన వెంకట్ మృతి బాధాకరం నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు

## రమావత్ రవీంద్ర కుమార్...

**అక్షరవిజేత, దేవరకొండ రూరల్** పిఏపల్లి మండలం వద్దిపట్ల గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ రాయినబోయిన వెంకట్ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం వద్దిపట్ల గ్రామంలో వెంకట్ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వెంకట్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వెంకట్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెలుగురి వల్లపు రెడ్డి, మాజీ సర్పంచ్ దేపవత్ నరేందర్,శ్రీను యాదవ్,బొడ్డుపల్లి మహేందర్, రమావత్ తులిసిరాం,రవి,తదితరులు ఉన్నారు.



## జాషువా భగత్ సింగ్ జయంతిలను నిర్వహించిన దళిత సంక్షేమ సంఘం నాయకులు



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ లో గల మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహం వద్ద దేశ స్వాతంత్ర పోరాట వీరులు జాషువా 120వ జయంతి, కామ్రేడ్ భగత్ సింగ్ 118వ, జయంతి వేడుకలను మండల దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శనివారం నిర్వహించారు. జాషువా, భగత్ సింగ్ చిత్రపటాలకు, జ్యోతులను వెలిగించి, పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశం కోసం పోరాటాలు చేసి ప్రాణాలను త్యాగం చేసిన జాషువా, భగత్ సింగ్లను యువత వారి ఆశాయల మేరకు ముందుకు సాగాలని ముహూర్తాలు మండల దళిత సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం నాయకులు మల్లూరి రాజారాం, డి.బాబురావు, జాంబవ, మౌర్య, తదితరులు పాల్గొన్నారు.

## బూరుగు పెద్ద మల్లయ్య విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్...



**అక్షరవిజేత, దేవరకొండ రూరల్**దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండలం నెల్వలపల్లి గ్రామంలో బూరుగు పెద్ద మల్లయ్య విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....బూరుగు పెద్ద మల్లయ్య చేసిన సేవలు చిరస్మరణీయం అని ఆయన అన్నారు.బూరుగు మల్లయ్య ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,మాజీ రైతు బంధు అధ్యక్షుడు ఉజ్జిని విద్యాసాగర్ రావు,బిఆర్ఎస్ నాయకులు కుంభం శ్రీశైలం గౌడ్,రమావత్ తులిసిరామ్, తీదేడు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సోనగంటి గోవర్ధనాచారి,సోసైటి డైరెక్టర్ తిరుమణి పాపయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉలుపాల శేఖర్ రెడ్డి,ఉలుపాల పురుషోత్తం రెడ్డి,మద్రు రామారావు,శిమర్ల శ్రీను యాదవ్,తదితరులు ఉన్నారు.

# ఎస్ఎఫ్ఐ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**

ఛలో హైదరాబాద్ విద్యార్థి మహాగర్జనలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ నాయకులను అక్రమంగా అరెస్టులు చేయడాన్ని నిరసిస్తూ శనివారం కాగజ్ నగర్లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వసాకె సాయికుమార్ చాపిలె సాయిక్రిష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలు పరిష్కరించమని అడిగితే అరెస్టులు చేయడం రాష్ట్ర ప్రభుత్వం చేతగాని తనమని భేషరతుగా వారిని విడుదల చేయాలన్నారు.

# గురునానక్ విద్యాసంస్థలలో “యాంటీ డ్రగ్స్ అవేర్నెస్.

## యువత లక్ష్యంగా పొరుగు దేశాలు డ్రగ్స్ కు బానిసలు చేస్తున్నాయి.

## తెలంగాణ స్టేట్ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో సుబ్బ రామిరెడ్డి.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ విద్య సంస్థలలో శనివారం తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో “యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రామ్” నిర్వహించడం జరిగింది. తెలంగాణలోని కళాశాల విద్యార్థులు, అధ్యాపకులకు డ్రగ్స్ వినియోగం వాటి పర్యవసానాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, తెలంగాణ స్టేట్ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (టి ఎస్ ఏ యెన్ బి ) సుబ్బ రామిరెడ్డి, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాసరావు, సుబ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ జీవం రెడ్డి లు పాల్గొని విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ భారతదేశ భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉన్నందున పొరుగు దేశాలు యువతను లక్ష్యంగా చేసుకుని మాదక ద్రవ్యాలకు, మత్తు మందులకు బానిసలుగా చేస్తూ మన దేశ భవిష్యత్తును నాశనం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని అన్నారు. డ్రగ్స్ ద్వారా దేశంలోని యువతను నిర్వీర్యం చేయడమే ఆ దేశాల లక్ష్యంగా కనిపిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో, కళాశాలల విద్యార్థుల్లో డ్రగ్స్ దుష్ప్రభావాల గురించి అవగాహన ఏర్పరచి “మిషన్ పరివర్తన్”ని తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తోందని వారు తెలిపారు. ప్రతి విద్యార్థి తానే ఒక సైనికుడిలా, ఒక బాధ్యతాయుతమైన పోలీస్ అధికారిగా భావించి స్పృహ కలిగి ఉండాలని, మెరుగైన సమాజం కోసం అందరం కలిసికట్టుగా కృషి చేద్దామన్నారు. డ్రగ్స్ దుర్వినియోగానికి దారితీసే ఒత్తిడిని అధిగమించడానికి యోగా, రోజువారీ శారీరక వ్యాయామాలను చేయాలనీ సూచించారు. తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో కళాశాల విద్యార్థుల్లో “మిషన్ పరివర్తన్”ని తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తోందని వారు తెలిపారు. ఈ క్యాంపస్లో ఈ రకమైన మాదకద్రవ్యాల దుర్వినియోగం వ్యతిరేక కార్యక్రమాన్ని నిర్వహించడంలో సహకరించినందుకు గురునానక్ విద్య సంస్థల యాజమాన్యాన్ని వారు అభినందించారు. ఇప్పటికే డ్రగ్స్ కు బానిసలైన వారిని ఆదుకునేందుకు టోల్ ఫ్రీ నంబర్ 14446 నిరంతరం పనిచేస్తోందని, విద్యార్థులు మాదకద్రవ్యాలకు సంబంధించిన విషయాలను తెలియజేయడానికి టోల్ ఫ్రీ నంబర్ 8712671111 ను ఉపయోగించాలని సూచించారు. విద్యాసంస్థల వైస్ చైర్మన్ గురునానక్ యూనివర్సిటీ ఛాన్సలర్ గగన్ దీప్ సింగ్ కోహ్లీ, విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హెచ్ ఎస్ సైని, అధికారులు తమ విలువైన సమయాన్ని కేటాయించి కార్యక్రమానికి విచ్చేసి విద్యార్థులకు విలువైన సూచనలు అందించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ రెడ్డి, డాక్టర్ సంజీవ్ శ్రీవాస్తవ, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకటరావు, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పార్థసారదే, డాక్టర్ రాజ్ కుమార్, యెన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్లు, ఇతర విభాగ అధిపతులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రస్తుత రాజకీయా పరిణామాలు యువతపై ప్రభావం

## భారత స్వాతంత్ర ఉద్యమంలో యువత పాత్ర

## జిల్లా సెమినార్భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ





**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిణామాలు యువతపై ప్రభావం భారత స్వాతంత్ర ఉద్యమంలో యువత పాత్ర పై జిల్లా సెమినార్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గెడం టీకానంద్ అధ్యక్షతన సెమినార్ జరిగింది, దీనికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జాదోవ్ రాజేందర్ హాజరయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో మతోన్మాదము రాజ్యమేలుతుంది, దానికి యువత ప్రలోభం కాకూడదు, దేశంలో విద్యార్థి యువజన సమస్యలను పరిష్కరించడంలో బిజెపి పూర్తిగా విఫలమైంది, దేశంలో విద్యా వ్యవస్థ గాడి తప్పిపోతుంది, విద్య రంగంపై పోరాడాలంటే భగత్ సింగ్ ను ఆదర్శం తీసుకోవాలి అన్నారు, దేశంలో కుల మత ఘర్షనుల తో ప్రజలను విద్యార్థులను యువకులను విచ్ఛిన్నం చేస్తున్నారు, ప్రజలను ఇచ్చిన మతోన్మాద శక్తులను తిప్పి కొట్టాలని అన్నారు భగత్ సింగ్ స్ఫూర్తిగా తీసుకోని మతోన్మాదాన్ని తరిమికొట్టాలని అన్నారు, అదేవిధంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటం లో యువత పాత్ర చాలా కీలకమైంది అందులో ముఖ్యంగా భగత్ సింగ్, రాజ్ గురు, సుగుదేవ్, కీలక పాత్ర పోషించి పొట్టి సామ్రాజ్యవాదాన్ని తరిమికొట్టే విధంగా పోరాటాలు నిర్వహించారు, వారు త్యాగం దేశం మరువలేనిది భగత్ సింగ్ 1907 సెప్టెంబర్ 28 తేదీన లాహోర్లో జన్మించారు బాల్యం నుండి ఉద్యమ స్ఫూర్తిని నింపుకొని భారత స్వాతంత్ర కీలకపాత్ర పోషించారని అన్నారు అనంతరం భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షురాలు కొరెంగ మాలశ్రీ, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం నిఖిల్, చపిడి శ్రావణి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు చట్టారి భీం రావ్ టీవైఎఫ్ఐ జిల్లా నాయకులు రాజు చిట్టి విద్యార్థులు పాల్గొన్నారు

# సర్దార్ భగత్ సింగ్ కి నివాళులర్పించిన మారిశెట్టి వెంకటేశ్వరరావు!!

**అక్షర విజేత నేలకొండపల్లి**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం నేలకొండపల్లి గ్రామంలోని కర్నాటి క్రిష్ణయ్య నగర్ లో సర్దార్ భగత్ సింగ్ 117 వ జయంతి వేడుకలను మారిశెట్టి వెంకటేశ్వరరావు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భగత్ సింగ్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించిన మారిశెట్టి వెంకటేశ్వరరావు. వేడుకల అనంతరం మారిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను తున ప్రాయంగా విడిచిన భరత మాత ముద్దు బిడ్డ సర్దార్ భగత్ సింగ్ అని అన్నారు. ఇంకా ఈకార్యక్రమంలో బోదులబండ సోసైటి డైరెక్టర్ గండారపు రామారావు, గుడిమెట్ల శ్రీనువాసరావు, బడుగు మాధవరావు,గుగులోతు స్వామినాయక్,దొండా వెంకన్న, మహేశ్వర అప్పారావు,అడికొప్పుల ఉమాచారి, పిట్టల వెంకన్న, కాశబోయిన చంద్రం తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



## సంపూర్ణ పోషకాహారాన్ని, ఆరోగ్యాన్ని అందించడమే లక్ష్యంగా

# పోషణ్ అభియాన్ కార్యక్రమం

### పోషణ్ అభియాన్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య నాగరాజు

**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో:**

కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పోషణ్ అభియాన్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ సంపూర్ణ పోషకాహారాన్ని లక్ష్యంగా చేసుకుని పిల్లలు గర్భిణీ స్త్రీలు మరియు పాలిచ్చే తల్లులకు పోషకాహార ఫలితాలను మెరుగుపరచడానికి భారత ప్రభుత్వ ప్రధాన కార్యక్రమంగా పోషణ్ అభియాన్ మార్చి 2018లో ప్రారంభించారు అని తెలియజేశారు దేశంలోని వ్యాధి మరియు పోషకాహార లోపానికి ఆరోగ్యం మరియు రోగనిరోధక శక్తిని పెంపొందించే పద్ధతులను అభివృద్ధి చేయడంపై పునరుద్ధరణతో పోషకాహార కంటెంట్ డెలివరీ ఔట్రీచ్ మరియు ఫలితాన్ని బలోపేతం చేయడానికి సమగ్రమైన ఏకీకృత వ్యూహాన్ని అమలు చేయడం లక్ష్యమని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిడిఓ వెంకటరమణమ్మ ఏసిడిపిఓ అనంతలక్ష్మి డాక్టర్ రోహిత్ కొల్లాపూర్ ఎంపీడీవో మనోహర్ హెల్త్ సూపర్వైజర్ వెంకటమ్మ జిల్లా ఉమెన్ హబ్ సునిత అనిత అంగన్వాడి అధికారులు అంగన్వాడి టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.





# డిఈఓ దిష్టిబొమ్మ దహనం

**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** శ్రీ చైతన్య పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని కోరుతూ శనివారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో డిఈఓ దిష్టి బొమ్మను దహనం చేసారు. ఈ సందర్భంగా ఏబివిపి కన్వీనర్ క్తెరి శశిధర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఇష్ట రాజ్యాంగ నడుపుతున్న శ్రీ చైతన్య పాఠశాల యొక్క గుర్తింపుని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. నగరంలోని శ్రీనగర్ కాలనీలో శ్రీ చైతన్య పాఠశాలకి ఏలాంటి అనుమతులు లేనప్పటికీ ఉదయం7:30 నుండి రాత్రి 8:30 వరకు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఇష్ట రాజ్యాంగ నడిపిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆయన ఆరిపించారు. ప్రిన్సిపాల్ సైతం అదే పాఠశాలలోని పడుకుంటున్నాడని, అలాగే 7వ తరగతి వరకే పర్మిషన్ ఉందని 8,9,10 పర్మిషన్ లేకున్నా ఇష్టరాజ్యంగా నడుపుతున్నారని, వెంటనే శ్రీ చైతన్య స్కూల్ యజమాన్యంపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని, ఈ విషయంపై డీఈఓ కి పలుమార్లు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదన్నారు. శ్రీ చైతన్య పాఠశాలపై విచారణ జరిపి చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని ఏబీవీపి డిమాండ్ చేస్తుందని, అలాగే స్కూల్ ని సీజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని, లేదంటే రాబోవు రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దామ సునీల్, దుర్గా దాస్, రాజకుమార్, అలంకార్, రాజేష్, శశాంక్, శివ, సాయి, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిస్తాం ఏఐఎస్ఎఫ్

**అక్షర విజేత: బోథ్**

భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా, ఆల్ ఇండియా స్టూడెంట్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) సెప్టెంబర్ 22, 2024న జరిగిన భగత్ సింగ్ టాలెంట్ టెస్ట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అర్హులైన అభ్యర్థులను సత్కరించడానికి ఒక అవార్డు ప్రదానోత్సవాన్ని సగర్వంగా నిర్వహించింది సెప్టెంబర్ 28 న ఎంపికైన అభ్యర్థులకు బహుమతులు మరియు స్కాలర్‌షిప్‌లను అతిథులు పోటీ పరీక్షల నిపుణులు రమణ గౌడ్, బి. గోవర్ధన్, జే.శ్రీకాంత్ మరియు షాకీర్ సమక్షంలో పంపిణీ చేశారు అనంతరం సుమేర్ పాషా మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ ధైర్యానికి, త్యాగానికి, దేశభక్తికి ప్రతీక భారతదేశ స్వాతంత్ర్యం కోసం అతని అచెంచలమైన నిబద్ధత భావి తరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంది వ్యక్తులను చంపడం చాలా సులభం, కానీ వారి ఆలోచనలను చంపలేరని ఏఐఎస్ఎఫ్ యువ మనస్సులను పెంపొందించడానికి మరియు సామాజిక మార్పు కోసం ఒక శక్తివంతమైన సాధనంగా విద్యను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉందని భగత్ సింగ్ టాలెంట్ టెస్ట్ ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది, దీనికి అద్భుతమైన స్పందన వచ్చిందని ఈ పరీక్షలో అనేక మంది విద్యార్థులు పాల్గొన్నారు మరియు ఎంపికైన



అభ్యర్థులకు వారి విద్యా నైపుణ్యానికి గుర్తింపుగా బహుమతులు మరియు స్కాలర్‌షిప్‌లు అందించబడుతాయని అన్నారు ఈ అవార్డుల ప్రదానోత్సవం లో జిల్లా అధ్యక్షుడు సుమేర్ పాషా, మండలాధ్యక్షుడు మున్సిఫ్, సిరిపురం దాస్, గోదావరి, భోజన్న, ఎల్ నరేష్, కార్తీక్, శ్రీనివాస్, విజయ్ విద్యార్థులు వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# జిఎంఆర్ ఆఫీసులో ఘనంగా సర్ధార్ భగతసింగ్ జయంతి

**అక్షర విజేత,నారాయణఖేడ్ :**

సర్ధార్ భగత్ సింగ్ జయంతి ని పురస్కరించుకొని జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుల్లపు మచ్చేందర్ భగత్ సింగ్ ఫోటోకి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు ఈ సందర్భంగా ఆయన చేసిన త్యాగం మరువలేనిది అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి,ఖేడ్ మండల తాజామాజీ జడ్పిటిసి,ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్,సిర్గాపూర్ మండల జెడ్పిటిసి పంచాయితీ రాజ్ స్టాండింగ్ కమిటీ మెంబెర్ ఎం రాఘవ రెడ్డి, ఖేడ్ ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ బాసిత్ , కృష్ణపూర్ తాజా మాజీ ఎంపిటిసి స గ ర సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పరి గుండమ్మ అంజయ్య,ర్యాలమడుగు తాజా మాజీ ఎంపీటీసీ పవార్ అమ్రు నాయక్,కృష్ణపూర్ సర్పంచ్ హెచ్ కృష్ణ రెడ్డి,సీతారామ్ తాండ తాజా మాజీ సర్పంచ్ రాజునాయక్, ఖేడ్ తాలూకా గీతా పారిశ్రామిక సహకార సంగం డైరెక్టర్ శంకర్ గౌడ్ , జగతి రాజు షెల్గిరా,పుల్క%శీ%టీ పండరి ముదిరాజ్, రాథోడ్ దేవిదాస్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ( మావి నెల్లి )శ్యామనాయక్ తాండ , దశరథ్ బి అర్ ఏస్ సీనియర్ నాయకులు గౌరారం



తాండ, తదితరులు పాల్గొన్నారున్నారు.

# విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి హామీ విద్యార్థులతో భోజనం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





**అక్షర విజేత,నారాయణఖేడ్ :**

నారాయణఖేడ్ మండల పరిధిలోని జూకల్ గ్రామ శివారులోని ఎం జె పి టి బిసి డబ్లు ఆర్ బాలుర పాఠశాల వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీశనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులకు భోజన సౌకర్యంపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలు విన్నవించారు. మిని వాటర్ ప్యూరిఫైయర్ పడయ్యిందని , అనగానే ఎమ్మెల్యే దాన్ని మరమ్మత్తులు చేయిస్తానని ఎమ్మెల్యే అన్నారు. తరువాత విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల సిబ్బంది బృందం, నారాయణఖేడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ సెట్, రమేష్ చౌహాన్, వివేకానంద, రామకృష్ణ, రాజేష్,సయ్యద్ కౌన్సిలర్లు,శంకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు .

# హైడ్రా బాధితులతో ముఖాముఖి కార్యక్రమంలో మాజీ మంత్రి తో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డీ

**అక్షర విజేత,నారాయణఖేడ్ :**

హైదరాబాద్ లోని భారత రాష్ట్ర సమితి కార్యాలయం (తెలంగాణ భవన్) లో హైడ్రా బాధితులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి వారి సమస్యలు వారి బాధలను తెలుసుకుంటున్న తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు , మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి , పాల్గొన్నారు . ఈ సందర్భంగా బాధితుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం పైడ్రా...పేరుతో డ్రామా చేస్తూ బీద ప్రజల ఇండ్లు టార్గెట్ గా పెట్టుకుని ఇష్టం వచ్చినట్టు సామాన్లు ఇంట్లో నుంచి తీసుకుని ఇవ్వకుండా సమయం ఇవ్వని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆగడాలను ఎండగడుతూ బాధితులకు ధైర్యంగా అండగా నిలుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు, హైడ్రా బాధితులు వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.



# బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :**

మహాత్మ జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 152వ ఆశీర్వదినం సందర్భంగా కుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. నగరంలోని అంబేద్కర్ కాలనీ లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ నిజామాబాద్ జిల్లా నాయకులు దుడ్డు గంగాధర్ మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా మనదేశంలోని హమానీయ దుర్మార్గ కుల వ్యవస్థ ఏర్పడిందని అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 1873 సెప్టెంబర్ 24వ సత్యశోధక్ సమాజ్ సత్యాన్ని బోధించడంను స్థాపించి కుల వ్యవస్థ నిర్మూలన కోసం జీవితమంతా కృషి చేశారన్నారు. కులంగిరి లాంటి పుస్తకాలు రాసి వర్ణ వ్యవస్థను దునిమాడారు అని అన్నారు. బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు శివరాజ్ అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ నాయకులు అబ్బయ్య సంజీవ్ నవీన్ రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.







# పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**అక్షర విజేత నందిపేట్ :**

నందిపేట్ లోని ప్రభు

త్వ పాలిటెక్నిక్ కళాశాల, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందిపేట్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొని కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ ఆవశ్యకత, ధూమపానం, మద్యపానం, డ్రగ్స్ వంటి దురలవాట్లు, ట్రిపుల్ రైడింగ్ యొక్క దుష్పరిణామాలు, యాంటీ రాగింగ్, డయల్ 100, మహిళా భద్రత, క్రమశిక్షణ తదితర అంశాలపైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రాజ్ కుమార్, ఎస్సై హరిబాబు కానిస్టేబుల్ లింగం, వసంతరావు విభాగాధిపతులు, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే అనిల్

**అక్షర విజేత: బోథ్**

మండలంలోని సోనాల గ్రామానికి చెందిన అందే రమ కూతురు సహస్ర శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందిన విషయం మరియు కామెర రాములు గురువారం అనారోగ్యంతో స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ శనివారం వారి ఇరువురి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు వీరి వెంట మాజీ ఎంపిపి తుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సదానందం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రుక్మన్ సింగ్ నియోజకవర్గ నాయకులు ఉన్నారు.



# వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సీడ్ బాల్స్ తయారీ

**అక్షర విజేత గజ్వేల్:**సిద్దిపేట జిల్లా గజ్వేల్ కస్తూరి బాయి బాలికల పాఠశాలలో శనివారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ చెట్ల విత్తనాలు మట్టి లో కలిపి చిన్న చిన్న మట్టి బాల్స్ తయారు చేశారు. ఈ సందర్భంగా వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు జిల్లా ప్రసాద్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ అధ్యక్షుడు రవిచంద్రన్ ఆదేశాల మేరకు సీడ్ బాల్స్ తయారు చేయడం జరుగుతుందని శనివారం దాదాపు పదివేల సీడ్ బాల్స్ తయారు చేయడం జరిగిందని ఇందుకు సహకరించిన విద్యార్థినులు, వాసవి క్లబ్ సభ్యులు అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ వాసవి క్లబ్ వారి బృహత్తర కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని భవిష్యత్తు తరాలకు అండగా ఉండే మంచి ఉద్దేశంతో పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అందులో భాగంగా వినూత్న ఆలోచనతో వివిధ రకాల చెట్ల విత్తనాలు ఉపయోగించి మట్టి బాల్స్ తయారు చేసి వాటిని అటవీ అటవీ శాఖ వారికి అప్పజెప్పడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గజల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ యూత్ ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి సంపత్, కోశాధికారి కాపర్తి సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ అమరుల త్యాగాలు మరువలేనిది చొప్పదండి సీఐ. ప్రకాష్ గౌడ్

**అక్షరవిజేత,చొప్పదండి:**
పోలీస్ అమరుల త్యాగాలు చరిత్రపుటల్లో మరువలేనివని చొప్పదండి సిఐ ప్రకాష్ గౌడ్ అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల కళాశాలలో చొప్పదండి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ అమరుల త్యాగాలు అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులను ప్రశంస పత్రాలను అందజేసి మాట్లాడారు 1959లో చైనా భారత్ సరిహద్దుల్లో జరిగిన కాల్పుల్లో మన భారత దేశ ఆర్మీ జవాన్లు 20 మంది మృతి చెందారని వారి జ్ఞాపకార్థం అప్పటినుండి దేశవ్యాప్తంగా అమరవీరుల వారోత్సవాలను జరుపుకుంటున్నామని అన్నారు పోలీసుల పనితీరు దేశ రక్షణ సమాజంలో పోలీసుల పాత్ర ఏమిటనే విషయము విద్యార్థి దశలో వారికి అర్థం కావాలనే ఆలోచనతో వ్యాసరచన పోటీలను తమ చొప్పదండి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించామని తెలిపారు పోలీసులు 24 గంటలు విధులను నిర్వర్తిస్తారని గుర్తు చేశారు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల సాధన కోసం చట్టాన్ని పరిరక్షించడం కోసం పోలీస్ శాఖ కృషి చేస్తుందని అన్నారు పోలీసులు లేని సమాజాన్ని మనము ఊహించుకోలేమని విద్యార్థులకు సూచించారు ప్రతి విద్యార్థి చట్టాన్ని పరిరక్షించడం కోసం వారి వంతు కృషి చేయాలని విద్యార్థులకు



సూచించారు విజేతలకు ప్రశంస పత్రాలను అందజేసి వారిని ప్రత్యేకంగా అభినందించారు విద్యార్థి దశ నుంచే నిర్దేశిత లక్ష్యాలను ఏర్పరచుకొని తల్లిదండ్రుల ఉపాధ్యాయుల కలలను నెరవేర్చాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్సై గొల్లపల్లి అనూష ప్రిన్సిపల్ ఎల్ స్వాతి వైస్ ప్రిన్సిపల్ పద్మజ దీప్తి గురుకుల సిబ్బంది పాల్గొన్నారు

# ఏఐఎస్ఎఫ్ - ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో విప్లవ వీరుడు భగత్ సింగ్ 117 వ జయంతి

**అక్షర విజేత ఖమ్మం:-**
బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి భారత స్వతంత్ర సంగ్రామంలో యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన విప్లవ వీరుడు సర్దార్ భగత్ సింగ్ అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంత్ రావు , సిపిఐ జిల్లా కార్యదర్శిపోటుప్రసాద్ పేర్కొన్నారు స్థానిక ఖమ్మం గురువారం నాడు గిరి ప్రసాద్ భవన్లో భగత్ సింగ్ 117 వ జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా భాగం హేమంత్ రావు పోటు ప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర ఆకాంక్షను నిలువెల్లా నింపుకొని ఉద్యమం తరంగం గా ఆంగ్లేయులపై . ఎగసిపడి యువతను స్వాతంత్ర ఉద్యమంలో భాగస్వామ్యులు చేసిన వీరుడు భగత్ సింగ్ అని వారన్నారు పన్నెండేళ్ళ కే భారత జాతి విముక్తి కోసం ఉద్యమం ప్రయాణాన్ని అవ్వ పోసుకొని ని 14 ఏళ్లకే భారత స్వతంత్ర సంగ్రామం లోకి అడుగులేసి 23 ఏళ్లకే ఉరితాళ్లు ముద్దాడిన వేగుచుక్క వారన్నారు ధైర్యానికి దేశ భక్తికి ప్రతీకగా వీరత్వానికి మారుపేరుగా నవతరానికి భగత్సింగ్ ఒక స్ఫూర్తిగా నిలిచాడని వారన్నారు జూలియన్ వాలాబాగ్. దారుణాలు చూసి రగిలిపోయి సామ్రాజ్యవాద బ్రిటిష్ పాలకులపై ఉద్యమాన్ని మహా ఉద్యమంలో సాగించాడు సహాయక నిరాకరణ. ఉద్యమంలో పాల్గొని 1926లో నవజీవన్ భారత్ సభ అనే మిలిటెంట్ సంఘాన్ని ఏర్పాటు చేసి యువత ను ప్రోత్సహించాడు హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ ఆర్మీ అనే సంస్థను స్థాపించి స్వాతంత్ర పోరాటాన్ని కొనసాగించాడు అని అన్నారు నేటి విద్యార్థులు యువత ఆయన స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు ఆనాటి వారి త్యాగాలను కేంద్రంలో మీ బిజెపి ప్రభుత్వం చరిత్రను వక్రీకరించి అమూర్ల త్యాగాలను కించపరిచే విధంగా వక్రీకరిస్తున్నారని ధ్వజమెత్తారు మత చాందస వాద విధానాలు సామ్రాజ్య వాద దోపిడి పాలసీపై తిరుగుబాటు చేసేందుకు త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఇంట్లో ఒక భగత్ సింగే అంతరాల వ్యవస్థను ధ్వంసం చేస్తూ సమాజ మార్పు కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ జానిమియ సింగ్ నరసింహారావు సిద్దినేని కరుణ కుమార్ రావి శివరామకృష్ణ. మేకల శ్రీనివాసరావు తాటి వెంకటేశ్వర్లు ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శిలు నానబాల రామకృష్ణ ఇటికాల రామకృష్ణఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గాదే లక్ష్మీనారాయణసిపిఐ జిల్లా నాయకులు బోడ వీరన్న సైదా. తాటి నిర్మల. ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్. జిల్లా నాయకులు శ్రావణ్ శ్రీనాథ్ రెడ్డి ఉపేందర్ ఉపేందర్ రవి. శివ నాయక్ వంశీ మనోజ్ ప్రతాప్ రాకేష్ గణేష్ గోపి రోహిత్ జీవన్ సబీర్ తదితరులు పాల్గొన్నారు.






# మంత్రివర్గ విస్తరణలో మొదటి స్థానం మల్ రెడ్డికే ఇవ్వాలి. కాంగ్రెస్ యూత్ బ్లాక్ మండల ఉపాధ్యక్షులు పోకల్కర్ హరినారాయణ జీ.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**
కాంగ్రెస్ అధిష్టానం మంత్రివర్గ విస్తరణలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి రంగారెడ్డి జిల్లా నుండి మంత్రి పదవి ఇవ్వాలని ఇబ్రహీంపట్నం బ్లాక్ కాంగ్రెస్ యూత్ మండల ఉపాధ్యక్షులు పోకల్కర్ హరినారాయణ జీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్ రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకునిగా ఉన్నారని ఈ ప్రాంత ప్రజలకు అండగా ఉంటు పార్టీ కోసం అహర్నిషలు కృషి చేశారని తెలిపారు. గతంలో రెండు పర్యాయాలు మలక్ పేట నుండి ఎమ్మెల్యేగా ప్రాతినిథ్యం వహించారని నేడు ఇబ్రహీంపట్నం నుండి ఎమ్మెల్యేగా సుమారు 40 వేల మెజార్టీతో గెలుపొందారని, ప్రజా మద్దతు గల సీనియర్ నాయకుడిగా రంగన్నకు మంత్రి పదవి ఇవ్వాలని ఈ ప్రాంత ప్రజలు, నాయకులు కోరుకుటున్నారని ఈ విషయాన్ని అధిస్థానం గుర్తించి మంత్రి పదవి ఇవ్వాలని, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం హైదరాబాద్ నగరానికి కూతవేటిలో ఉన్న అభివృద్ధిలో మాత్రం మొదటినుంచి వెనుకబడి ఉందని మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు



## రాజితోనే రాజమార్గం న్యాయమూర్తి మంథని శ్రీధర్ జాతీయ లోక్ అదాలత్ లో 570 కేసులు పరిష్కారం






**అక్షర విజేత,నారాయణఖేడ్ :**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్తిగా 570 కేసులు రాజీ మార్గం ద్వారా పరిష్కారం చేయడం జరిగిందని కోర్టు జడ్జి మంథని శ్రీధర్ శనివారం చేసుకోవాలని చేసుకో తెలిపారు. కక్షిదారులు రాజీమార్గంతో కేసులు పరిష్కారం చేసుకోవాలని సదుద్దేశంతో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రాజశేఖర్ , విద్య చరణ్ రెడ్డి, వెంకట్ రెడ్డి , న్యాయవాదులు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలి :మండల విద్యాధికారి వజ్జల పావని

**అక్షర విజేత: చిగురుమామిడి**
చిగురుమామిడి మండలం లో విద్యాభివృద్ధి కి ఉపాధ్యాయులు కృషి చేసి, జిల్లాలోనే చిగురుమామిడి మండలం ను ప్రథమ స్థానంలో నిలుపాలని మండల విద్యాధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వజ్జల పావని కోరారు. ఈ సందర్భంగా ఆమెను మండల డి.టి.ఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో డి.టి.ఎఫ్ మండల అధ్యక్షులు చెప్యాల మునిప్రసాద్, ప్రధాన కార్యదర్శి బండి రాజ్ కుమార్, జిల్లా కార్యదర్శులు రాంచంద్రారెడ్డి, కరుణాకర్, నిరంజన చారి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉద్యోగికి విరమణ సహజమే ఎమ్మెల్యే డా.పట్లోల్ల.సంజీవ రెడ్డి

**అక్షర విజేత,నారాయణఖేడ్ :**
ఖేఢ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని లోని బసవ కళ్యాణ మండపంలో శనివారం తున్నూర్ గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడుపతి రత్నమ్మ-బసవరాజ్ ఉద్యోగ విరమణ అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,... ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమేనని, వారు చేసిన సేవలు ఎల్లకాలం గుర్తుండిపోతాయని అని అన్నారు . అనంతరం ఎమ్మెల్యే దంపతులకు సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , వివిధ గ్రామాల ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు, రమేష్ చౌహాన్,శంకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ఐ కేర్ ఐ క్యారీ చొప్పదండి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో

**అక్షర విజేత,చొప్పదండి:**
చొప్పదండి పట్టణంలో శనివారము రోజున మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి గుర్రం నీరజ మున్సిపల్ కమిషనర్ కె. నాగరాజు ల ఆధ్వర్యములో స్వచ్ఛతా–హీ–సేవా కార్యక్రమములో భాగంగా ఐ కేర్ ఐ క్యారీ కాంపేన్ నిర్వహించారు ఇందులో భాగంగా బాన్ ఆఫ్ ప్లాస్టిక్ బ్యాగ్స్ ప్రారంభించడం జరిగినది. మున్సిపల్ కార్యాలయములో ప్లాస్టిక్ బ్యాగ్స్, ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్, ప్లాస్టిక్ లంచ్బాంక్స్ వాడకంను ఆపివేసి బదులుగా స్టీల్ బాటిల్స్, లంచ్బాక్ను వస్తువులు ఉపయోగించారుస్వచ్ఛతా–హీ–సేవా కార్యక్రమములో భాగంగా ఈ రోజు కుడిచెరువు వద్ద మాస్ స్కేల్ క్లీన్ నెస్ డ్రైవ్ లో భాగంగా చెరువు ప్రాంతమును శుభ్రము చేయడం జరిగినది.ఇట్టి కార్యక్రమములో చైర్పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, కౌన్సిలర్లు కొట్టె అశోక్, మాడూరి శ్రీనివాస్, మహేశుని సంధ్య, చేపూరి హేమ, బిజిలి అనిత, రాజన్నల ప్రణీత, కొత్తూరి మహేష్, కొత్తూరి స్వతంత్రభారతి, పెరుమాండ్ల మానస, నలుమాచు జ్యోతి, కో–ఆప్షన్ సభ్యులు యం.డి. అజ్జు, గండి లలిత, సమీనా సుల్తానా మరియు మున్సిపల్ మేనేజర్ డి.ప్రశాంత్కుమార్, జూనియర్



సహాయకులు, వార్డు అధికారులు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్, నాయకులు పెరుమాండ్ల గంగయ్య, మహేశుని మల్లేశం, నలుమాచు రామక్రిష్ణ, ప్రజలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలు యుగళగీతాంజలి ఈనెల 29న భక్త రామదాసు కళాక్షేత్రంలో

**అక్షర విజేత ఖమ్మం :–**
గాన గంధర్వులు డాక్టర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం గారి వర్ధంతిని పురస్కరించుకొని మొగిలి ఎంటర్టైన్మెంట్ వారి ఆధ్వర్యంలో బాలు యుగళ గీతాంజలి ఈనెల 29న ఆదివారం భక్త రామదాసు కళాక్షేత్రంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ కన్వీనర్ కొదుమూరు రమేష్ బాబు శనివారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలియజేసినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రముఖ గాయనీ గాయకులు బాలు గారి పాటలతో అలరించనున్నారు. ప్రముఖ గాయకులు ఎస్వీ రమణ వీవిరెడ్డి ఆకుల గణపతిరాజు ఆరేపల్లి పున్నయ్య మరియు గాయనీమణులు మాలతి నాయుడు కీర్తి స్వప్న కీర్తన తమ గాన మాధుర్యంతో ప్రేక్షకులను రంజింప చేయడానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ప్రముఖ కమెడియన్ యాంకర్ మొగిలి గుణకర్ తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో ప్రముఖ గాయకులు వివి రెడ్డి ఆర్గనైజర్ నాగసాయి సింగర్ విసనపల్లి నగేష్ మరియు



పేరం నవీన్ కుమార్లు పాల్గొన్నారు.

# మహాకవి గుర్రం జాషువా 129వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన దళిత ప్రజా సంఘాల నాయకులు.

**అక్షర విజేత నర్సంపేట**
నర్సంపేట పట్టణంలోని పాకాల సెంటర్లో విశ్వ మహాకవి గుర్రం జాషువా 129 వ జయంతి వేడుకలను నర్సంపేట దళిత ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ గద్ద వెంకటేశ్వర్లు అతిథులుగా దళిత రత్న కల్లేపల్లి ప్రణయ్ దీపు ఎస్.కె జావిద్ స్వేరో వ్యవస్థాపక సభ్యులు సదానందం హాజరై మాట్లాడుతూసమాజంలోని అసమానతలు అస్పృశ్యత అంటరానితనం దోపిడీ విధానానికి వ్యతిరేకంగా తన రచనల ద్వారా ప్రజలను చైతన్య పరిచి న మహాకవి గుర్రం జాషువా అని కొనియాడారు.జాషువా బాల్యం నుండి సమాజంలోని అంటరానితనం వలన ఎన్నో అవమానాలను చీత్కారాలను ధైర్యంగా ఎదుర్కొన్నారని అన్నారు జాషువా గారి రచనలలో గబ్బిలం ముఖ్యమైనదని ఆ రోజులలో చదువు మరియు రచనలు కొన్ని వర్గాలకే చెందేవి అని జాషువా గారి రచనలకు భారత ప్రభుత్వం పద్మ భూషణ్ జాతీయ సాహిత్య అకాడమీ పురస్కారం లాంటి ఎన్నో గొప్ప అవార్డులు మరియు పదవులు ఆయనను అలంకరించాయని అన్నారు.నర్సంపేట పట్టణంలోని పాకాల సెంటర్లో గుర్రం జాషువా విగ్రహాన్ని ఏర్పరచి వారిని గౌరవించాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. ఈ కార్యక్రమానికి దళిత రత్న దళిత ప్రజా సంఘాల కో కన్వీనర్ గుంటి వీర ప్రకాష్ అధ్యక్షత



వహించగా కోకన్వీనర్లు తడుగుల విజయ్ రిటైర్డ్ ఎంఈఓ గంజి లక్ష్మీనారాయణ రిటైర్డ్ ఉపాధ్యాయులు హనుమకొండ ఆనంద్ బోయిని నారాయణ దళిత రత్న అందే రవి శ్రీకాంత్ మాదాసి బాబు కరుణాకర్ కోడి భాస్కర్ అశోక్ రమేష్ విద్యార్థి సంఘ నాయకులు సిద్దు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అనుభవజ్ఞులచే రత్నసాగర్ నవోదయ కోచింగ్ సెంటర్ నవోదయ కోచింగ్ ఇవ్వడంలో 15 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం

**అక్షరవిజేత,చొప్పదండి:**
చొప్పదండి చుట్టుపక్కల గ్రామీణ ప్రాంత విద్యార్థులను విద్యారంగంలో అత్యున్నతులుగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో చొప్పదండి పట్టణంలో నవోదయ,ఐఐటి కోచింగ్, ట్యూషన్ సెంటర్ ను ప్రారంభించినామని కోచింగ్ సెంటర్ వ్యవస్థాపకుడు భక్తు సాగర్ తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూచొప్పదండి పట్టణ,చుట్టూ ఉన్న మండలాలు,గ్రామాల విద్యార్థులకు మంచి ఉన్నతమైన, నాణ్యమైన విద్యను అందివ్వాలనే దృఢ సంకల్పంతో గ్రామాలకు చుట్టూ ఉన్న మండలాలకు కేంద్రబిందువు అయిన చొప్పదండి పట్టణం కేంద్రంలో నవోదయ, ఐఐటీ కోచింగ్,ట్యూషన్ సెంటర్ ప్రారంభించామని విద్యారంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన అధ్యాపకులతో విద్యాబోధన,15 సంవత్సరాలుగా నవోదయ కోచింగ్ అందించి ఎన్నో నవోదయ సీట్లను సాధించిన ఉపాధ్యాయులతో విద్య బోధనను అందిస్తున్నామని అన్నారు. మీ పిల్లల కలలు నెరవేర్చేందుకు, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోగలరని ఆయన కోరారు.




# విజయవంతమైన లోక్ అదాలత్

**అక్షర విజేత: బోథ్**
మండలంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో బోథ్ కోర్టు పరిదిలో సుమారు 172 కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కారం చేయడం జరిగిందని బ్యాంకు ఆదాలత్ ద్వారా 46,84,000 రూపాయలు రికవరీ చేయడం జరిగిందని జడ్జి బి హుస్సేన్ తెలిపారు లోక్ ఆదాలత్ కార్యక్రమల నిర్వహణ వలన కక్షి దారులకు సమయం అదా అవ్వడమే కాకుండా కేసులను తక్కువ సమయంలో పరిష్కారం చేయడానికి అవకాశం ఉంటుందని జడ్జి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పిపి శ్రీధర్, ఏజిపి పంద్రం శంకర్, న్యాయవాదులు అంగద్, రూపేందర్ సింగ్, హరీష్, విజయ్, జమీర్, రాములు, దమ్మాపాల్, మజీద్ బోథ్ ఎస్ఐ ప్రవీణ్, బ్యాంకు అధికారులు, ఆయా పోలీస్ స్టేషన్ ల కోర్టు పిసిలు పాల్గొన్నారు.




# ఘనంగా గుర్రం జాషువా జయంతి వేడుకలు

**అక్షర విజేత గజ్వేల్:**
దళిత జాతి అణచివేత పై ధిక్కార స్వరం నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా అని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి మాదిగ అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో జరిగిన గుర్రం జాషువా జయంతి కార్యక్రమంలో పాల్గొన్న చేబర్తి యాదగిరి మాదిగ మాట్లాడుతూ చదువు అందుకోలేని కాలంలో మనుషులకు ఆత్మగౌరవం నిరాకరించిన సమాజం లో తాను జ్ఞానవంతుడు అవుతూ తన చుట్టూ తనపై తన సమాజంపై అణిచివేతలకు వ్యతిరేకంగా తన చదువును సాహిత్య రూపంలో సమాజానికి తెలియజేసిన గొప్ప కవి గుర్రం జాషువా అలాగే కవిత వస్తువులను తాను ఎంచుకున్న తీరు కూడా ధిక్కారంగానే ఉండింది. గబ్బిలం ద్వారా తన యొక్క బాధను ఆ పరమశివుడికి అందించాలని సంభాషించడం అలాగే ప్రతి జీవి మరణానంతరం స్మశాన వాటికలో ఒక కాటికాపరి భావాన్ని వ్యక్తీకరించడం, ఈ భూమి పైకి కొత్తగా వచ్చిన శిశువు ఆగమన నాన్ని కవిత రూపంలో సమాజం ముందు ఆవిష్కరించారు. పర్షియన్ చక్రవర్తి గజిని మహ్మద్ తన ఆస్థాన కవి ఫిరదౌసి ఆత్మహత్యకు కారణమైన సందర్భంగా ఒక కవి యొక్క ఆత్మఘోషను వినిపించే కావ్యం ఫిరదౌసి. ఇలా చెప్పుకుంటూ పోతే గుర్రం జాషువా తన కవితా వస్తువులను దిక్కారస్వరంగానే ఎంచుకొని సరళమైన భాషలో ఈ ప్రపంచానికి సాహిత్య%శీ% అందించాడు. ఈ సాహిత్య ప్రయాణంలో తనకు ప్రశంసలతో పాటుగా అవమానాలు చీత్కారాలు ఎదురైనాయి. అయినా ఏనాడు వెనుకడు చేయకుండా నిరాశ చెందకుండా సాహిత్య రంగంపై తన ముద్ర వేశారు యావత్ సమాజం గుర్రం జాషువా ను ఆదర్శంగా తీసుకొని సమాజంలో ఉన్నటువంటి అసమానతల్ని అన్యాయాలను వారి వారి స్థాయిల్లో నిర్మూలించడానికి కృషి చేయాలి అని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఉప్పరి పల్లి నాగభూషణం మాదిగ ఎంఈఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటేరి బెల్లి శ్యామల ఎంఈఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గజ్వేల్ నియోజకవర్గ నాయకులు జోగు రవి,ఎర్ర గంగాధర్ తదితరులు ఉన్నారు.



# అధికారులు ఇప్పటికైనా స్పందించండి గుండె పంగు వెంకటేశ్వర్లు

**అక్షరవిజేత కోదాడ**
మునగాల మండలం కోదండరామపురం గ్రామం లో ఇటీవల కురిసిన భారీ వర్షాల ప్రభావం వలన పలు ఇండ్లు గోడలు నాని వర్షానికి కురిసి ఇంటి పైకప్పు కుంగి కూలే పరిస్థితికి వచ్చాయని గ్రామ ప్రజలు వాపోయారు వివరాల్లోకి వెళ్తే గుండె పంగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూఇటీవల కాలంలో తెలంగాణ వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల వలనకోదండ రామాపురం గ్రామంలో ఎస్సీ కాలనీ లో పలు ఇల్లు తడిసి నాని ఇంటిపై కప్పు కుంగి ఇల్లు కూలే స్థితికి వచ్చినాయి అని ప్రాణాల్ని గుప్పిట్లో పెట్టుకొని ఇండ్లలో నివసిస్తున్నామని పూరి ఇల్లు పెంకుటిల్లు రేకు లిల్లు పూర్తిగా కురిసి కుంగి కూలే పరిస్థితికి వచ్చాయని పలువురు నా దృష్టికి తీసుకొచ్చారని అలాగే మా ఇల్లు కూడా కూలే పరిస్థితికి వచ్చిందని ప్రభుత్వం మా గ్రామాన్ని శిధిల వ్యవస్థకు వచ్చినటువంటి మాఇల్లుల కి అధికారులు ఇప్పటికైనా స్పందించి న్యాయం చేయాలని మీడియా ముఖంగా ఆయన కోరారు



# వేదం చదివిన రాక్షసుడు

ధారానగరానికి వెళ్తున్న ఏడుగురు మిత్రుల కథ ఇది. ముగ్గురు ఇప్పటికే ఆ నగరం చేరుకున్నారు. నాలుగోవాడైన కుచుమారుడు గొప్ప సిద్ధుడయ్యాడు. తన విద్య ప్రభావంతో పురందరపురాన్ని ఏలే సరస్వతిని పెళ్లి చేసుకోవాల్సి ఉంది. కానీ, మోసానికి బలయ్యాడు. బెస్తవారి వల్ల ప్రాణాలు దక్కించుకున్నాడు. అయిదోవాడైన గోనర్దీయుడు అతణ్ని కలుసుకున్నాడు.



"అయ్యో!ఇలా చిక్కిపోయావేంటి?! అయినా మిత్రమా! నువ్వేమిటీ.. ఈ బెస్తవాళ్లతో కలిసి నావల మీద పనిచేయడం ఏమిటి?! నువ్వేమో సరస్వతిని పెళ్లాడబోతున్నావని తెలిసి, నిన్ను కలుసుకోవడానికే ఇక్కడికి వస్తున్నాను. ఆ వార్త నిజం కాదా?! అసలేం జరిగింది" అని ఆదుర్దాగా ప్రశ్నించాడు గోనర్దీయుడు.అప్పుడు కుచుమారుడు జరిగిన సంగతులన్నీ తన మిత్రునితో పూసగుచ్చినట్లు చెప్పాడు.

"నన్ను బతికించడానికి ఆ పల్లె బెస్తవారు పడిన శ్రమను మరిచిపోలేను. పాపం.. వారు అప్పులపాలై మరీ నాకు వైద్యం చేయించారు. మరో జన్మ ఎత్తినా వారి రుణం తీర్చలేను" అన్నాడు ఆఖరుగా.

అంతా విన్న గోనర్దీయుడు ఒక్కసారి మిత్రుణ్ని కౌగిలించుకుని.."అయ్యయ్యో! ఎంత ప్రమాదం తప్పిపోయింది?! ఆ పల్లెవాళ్లు నిజంగా మనకు ప్రాతఃస్మరణీయులు. వారినిలా తీసుకురా! వాళ్ల ఇళ్లన్నీ బంగారు మయం చేస్తా" అన్నాడు. అంతలోనే మళ్లీ.."ఆ శంబరుడెక్కడ ఉన్నాడు?! నిన్ను చంపబోయిన ఆ కృతఘ్నుడిని నా కత్తికి ఎరవేస్తాను" అని హుంకరించాడు. కుచుమారుడు అతణ్ని వారించి..

"మిత్రమా! నేను బతికే ఉన్నాను కదా! ఊరడిల్లు. ఆ శంబరుణ్ని కాలమే శిక్షించగలదు. వాని తండ్రి చేసిన సహాయాన్ని పొందిన విశ్వాసంతోనే వాణ్ని విడిచిపెట్టాను. లేకుంటే నా మంత్రశక్తితోనే వాణ్ని శిక్షించి ఉండేవాణ్ని" అని సర్దిచెప్పాడు."మిత్రమా! నువ్వు పడిన కష్టాలు వింటుంటే నాకు దుఃఖం ఆగలేదు. దుర్జనులను చేరనిస్తే విపత్తు కలగక మానదు. ఆ శంబరుడు నిన్నిలా పరాభవించి, తానే కుచుమారుడినని ప్రకటించుకున్నాడు కాబోలు. అయ్యో! తొందరపడి.. తెలియక సరస్వతి వాణ్నే పెళ్లాడదు కదా!! నువ్వు చెప్పిన మాటలను బట్టి ఆమె చాలా ప్రజ్ఞావంతురాలని తెలుస్తున్నది. మళ్లీ పరీక్షించకుండా పెళ్లాడదు. సరే.. ఇంతకూ దైవసంకల్పం ఎలా ఉంటే అలా జరుగుతుంది" అన్నాడు గోనర్దీయుడు."అది సరే మిత్రమా! నీ కథ చెప్పనే లేదు. నువ్వీ రాజ్యాన్ని ఎలా సంపాదించావు?" అని ప్రశ్నించాడు కుచుమారుడు.

గోనర్దీయుడు తన కథ చెప్పడం మొదలుపెట్టాడు."మిత్రమా! నేను ముందుగా కాశీ నుంచి మా స్వగ్రామానికి వెళ్లాను. అక్కణ్నుంచి ధారానగరం బయల్దేరాను. నీకు తెలుసు కదా.. నాకు మొదటినుంచి అడవులంటే భయం. కానీ, ప్రయాణంలో అనేక అడవులు దాటక తప్పలేదు. నాకు తోడుగా ఎవరూ లేరు. అరచేతిలో ప్రాణాలు పట్టుకుని ఎలాగో నడుస్తున్నాను.ఒకనాడు చీకటిపడే సమయానికి ఒక రావిచెట్టు కిందికి చేరుకున్నాను. ఆ రావిచెట్టునే భగవంతునిగా ఎంచి.. రాత్రంతా ధ్యానంలో గడప సాగాను. కారుచీకట్లు కమ్మి, దాదాపు అర్ధరాత్రి అవుతున్న సమయానికి.. భీకరంగా భైరవాట్టహాసం చేస్తూ ఒక భూతం ఆ చెట్టుకొమ్మలపై వాలింది.

'అయ్య బాబోయ్! రావిచెట్టుపై బ్రహ్మరాక్షసులు ఉంటారని చెప్పుకొంటారు. దీని చేతిలో నా ప్రాణం ఇహనో ఇప్పుడో పోతుంది కాబోలు' అనుకున్నాను. అంతలో ఆ బ్రహ్మరాక్షసుడు చేస్తున్న ఘోషలో వేదనాదం ఉన్నట్లు నాకు అనిపించింది. నేను కూడా అంత్యసమయంలో వేదపఠనం చేయడం మంచిదనిపించింది. సుస్వరంగా సంహితను ఎలుగెత్తి చదవడం ప్రారంభించాను. చెట్టుమీద నుంచి అతను కూడా నాతో గొంతు కలిపాడు. అతను చెబుతున్న దానికి నేను వంత చెపుతూ ఇద్దరం జతగా చాలాసేపు వేదపఠనం సాగించాం.చివరికి అతను దిగివచ్చి.."ఎవడవురా నువ్వు? భయం లేకుండా నాతో సమంగా వేదం ఉచ్చరిస్తున్నావు?' అని గర్జించాడు.నేను వినయంగా లేచి నిలబడి రెండు చేతులూ జోడించాను."మహాత్మా! నన్ను గోనర్దీయుడు అంటారు. మా ఊరిలోనే కొంత విద్యాభ్యాసం చేశాను. ఆపై చదువులు చెప్పడానికి సరైన ఉపాధ్యాయుడు దొరకనందువల్ల నూతన విద్యాభిలాషతో అనేక దేశాలు తిరిగాను. చివరికి ఇక్కడికి ఉత్తరంగా పదియోజనాల దూరంలో ఉన్న ఒక గ్రామానికి చేరాను. అక్కడ ఒక బ్రాహ్మణుడు.. 'అబ్బాయీ! నువ్వు చిన్నవాడివైనా అనేక విద్యలలో పాండిత్యం సంపాదించావు. నీకు చదువు చెప్పగలవాడు ఈ గ్రామంలో లేడు. ఒక పనిచెయ్యి. ఇక్కడికి దక్షిణంగా పదియోజనాల దూరంలో ఒక రావిచెట్టు ఉంది. దానిపై ఒక బ్రహ్మరాక్షసుడు కాపురం ఉంటున్నాడు. అతనికి రాని విద్యలు లేవు. నీకు అతనే ఏవైనా కొత్తవిద్యలు ఉపదేశించగలడు' అని చెప్పాడు. ఆ మాట పట్టుకుని, నేను బయలుదేరాను" అని చెప్పి కొద్దిగా ఆపాను.బ్రహ్మరాక్షసుడు తలపంకిస్తూ నేను చెబుతున్న మాటలు శ్రద్ధగా ఆలకిస్తున్నాడు."దారిమధ్యలో మరో బ్రాహ్మణుడు కనిపించాడండీ. 'వెర్రివాడా! రాక్షసులు, పిశాచాలు ఎక్కడైనా విద్యలు నేర్పిస్తాయా? నువ్వు వెళ్తే నిన్ను నంజుకు తినేస్తాయి కానీ' అని బెదిరించాడండీ" అన్నాను.. నా మనసులో భయాన్ని బయటపెడుతూ. అందుకా బ్రహ్మరాక్షసుడు ఎంతగానో నొచ్చుకుంటూ.."అయ్యో నాయనా! ఇది నా ఇల్లు. నువ్వు అతిథిగా వచ్చావు. ఇంటికి అతిథిగా వచ్చినవాడు బాలుడైనా, వృద్ధుడైనా, తక్కువ కులంవాడైనా గౌరవించి తీరాలి. తగిన రీతిగా సత్కరించి తీరాలి. అందులోనూ నువ్వు చదివిన వేదస్వస్తితో నాలోని జాడ్యాలు వదిలిపోయాయి. నేను తరించినట్లుగా అనిపిస్తున్నది. నీకు అభయం ఇస్తున్నాను. నిన్నేమీ చేయను. నీ మనసులో మాట నిర్భయంగా చెప్పుకో" అన్నాడు.ఆ మాటతో.. 'బతికానురా భగవంతుడా!'అనుకున్నాను."స్వామీ! ఇంతకూ మీకీ రాక్షసరూపం ఎలా వచ్చింది?" అని ధైర్యంగా ప్రశ్నించాను.అందుకతను తన వృత్తాంతం అంతా వివరంగా చెప్పాడు.అతని పేరు దేవభూతి. యవ్వన దశలోనే తల్లిదండ్రులను కోల్పోయాడు. చిన్ననాడే పెళ్లయింది కానీ, భార్య రూపవతి కాదు. తాను చదువుకున్న చదువులన్నీ వ్యర్థం అవుతున్నాయని, తన శృంగారాభిలాష తీరడం లేదని దిగులు పట్టుకుంది. అంతలో పొరుగింటిలో ఒక కొత్త జంటవచ్చింది. పాడు బుద్ధి ఆ స్త్రీతో అక్రమ సంబంధం పెట్టుకునేలా చేసింది. తమ గుట్టు బయటపడే వేళకు ఆమె భర్తను చంపి, ఇద్దరూ కలిసి ఊరినుంచి లేచిపోవాలని ప్రయత్నించారు. దారిమధ్యలో దొంగలు అటకాయించారు. తనను చంపి, ఆమెను ఎత్తుకుపోయారు."బలవన్మరణానికి గురికావడం, పరదారా గమనం అనే రెండు పాపాలకు గానూ నేను మరుజన్మలో బ్రహ్మరాక్షసుడినయ్యాను" అని చెప్పాడతను. ఆ తరువాత.."ఇంతకూ నీ అభీష్టం ఏమిటో చెప్పు" అన్నాడు."నాకు కొత్త విద్యలు కావాలి" అన్నాను నేను."నువ్వేం చదువుకున్నావు?" అని గంభీరంగా ప్రశ్నించాడు దేవభూతి.నేను చదువుకున్న విద్యలన్నీ ఏకరువు పెట్టాను.అప్పుడతను గుండెలమీద చెయ్యి వేసుకుని..

"ఇన్ని విద్యలు నేను కూడా నేర్వలేదు కదయ్యా! ఇంకా నీకు కొత్త చదువులెందుకు?" అన్నాడు. అంతలోనే ఏదో స్ఫురించినట్లు.."ఇలా చెయ్యి.. ఉభయతారకంగా ఉంటుంది" అంటూ నా చెవిలో ఏదో చెప్పి.. రావిచెట్టుమీద నుంచి ఎగిరి వెళ్లిపోయాడు. అతను చెప్పిన ప్రకారమే జయపురానికి వెళ్లాను. ఆ రాజు తన కోటముందు ఒక ప్రకటన పత్రం వేలాడదీశాడు.అందులో ఇలా ఉంది.. మా రాకుమారి మదయంతి భూతపీడ చేత బాధించబడుతున్నది. అదేమి భూతమో తెలియదు కానీ, బగళాముఖీ మంత్ర పారాయణుని పళ్లు రాలగొట్టింది. ఉగ్రభైరవ మంత్రోపాసకుని ఎముకలు విరగ్గొట్టింది. నారసింహ మంత్రోపాసకుడి రక్తం కళ్ల జూసింది. తన ఎదుట జ్వాలానృసింహ మంత్రాన్ని ఉచ్చరించిన వాడి బ్రహ్మరంధ్రం బద్దలయ్యేలా గుద్దింది. ఆంజనేయ భక్తుడిని గుండెలవిసేలా పరుగెత్తించింది. గణపతి ఉపాసకుడిని పొట్ట చీల్చింది. చండిక ఆరాధకుడిని కాలితో చిదిమేసింది. ఇటువంటి హింసాక్రియలకు పాల్పడే భూతాన్ని విదిలించేవారు ఎవరైనా సరే.. నా కుమార్తెనిచ్చి పెళ్లి చేస్తాను. అంతేకాకుండా ఈ రాజ్యాన్ని కూడా అతనికే అప్పగిస్తాను..ఇట్లు జయపురాధీశ్వరుడు.నేను ఆ ప్రకటన చదువుకుని కోట లోపలికి వెళ్లాను. మహారాజు నన్ను చూసి, నేనా పని సాధించగలనా అని సంకోచించాడు. నేను ధైర్యంగా మదయంతి ముందుకు వెళ్లాను. ఆమెను ఆవేశించింది నాకు వరమిచ్చిన బ్రహ్మరాక్షసుడే కనుక, తేలికగా నేను పని సాధించుకోగలిగాను. ఆ తరువాత రాజ్యం, మదయంతి కూడా నా

పరమయ్యాయి....అని గోనర్దీయుడు తన కథను ముగించాడు."మిత్రమా! ఈ రాజ్యం నా ఒక్కడిదే కాదు.. మనం ఏడుగురం సమానంగా పంచుకుందాం" అన్నాడు.

కుచుమారుడు అతని సౌహార్దానికి కృతజ్ఞతగాకౌగిలించుకున్నాడు."కుచుమారా! ముందుగా నిన్ను రక్షించిన బెస్తవారికి తగిన కృతజ్ఞత చెల్లించాలి" అంటూ కొన్ని వేల వరహాలు వారికి కానుకలుగా అందించాడు.

ఈ కథను ఇక్కడితో కొద్దిసేపు ఆపి.. ఏడుగురు మిత్రులలో ఆరోవాడైన చారాయణుడి కథ కొంత తెలుసుకోవాల్సి ఉంది.చారాయణుడు విద్యాభ్యాసం ముగిసిన తరువాత తన స్వగ్రామానికి తిరిగివెళ్లాడు. అక్కడ కొంతకాలం ఉన్న తరువాత, ధారానగరానికి బయల్దేరాడు. దారి మధ్యలో ఒక పల్లెటూరిలో బ్రహ్మదత్తుడు అనే బ్రాహ్మణుడి ఇంట అతిథిగా ఉన్నాడు. ఇతని పాండిత్యాన్ని గమనించిన బ్రహ్మదత్తుడు తన కూతురైన మల్లికను ఇచ్చి పెళ్లి చేశాడు. కొంతకాలం అత్తవారింట భార్యతో సుఖంగా గడిపాడు చారాయణుడు. తరువాత తాను ధారానగరానికి వెళ్లి మిత్రులను కలుసుకోవాలని, తాను తిరిగి వచ్చేవరకు తన భార్యను కాపాడవలసిందని అత్తమామలను ఒప్పించి బయల్దేరాడు.కొన్ని రోజులపాటు అడవిలో ఒంటరి ప్రయాణం చేసిన తరువాత చారాయణుడు ఒకానొక వింతైన ప్రదేశానికి చేరుకున్నాడు.అక్కడ ఒక పర్ణశాల వంటిది ఉన్నది. అడవి జంతువులన్నీ ఆ పర్ణశాల ముందు విరోధాలు మరిచిపోయి స్నేహంగా మెలుగుతున్నాయి. అంతేకాకుండా వాటి చేష్టలు చూడగా చారాయణుడికి మరింత వింత గొలిపింది.చమరీ మృగం ఆ పర్ణశాల ముందు కసవు ఊడ్చింది. ఏనుగులు నీళ్లు తెచ్చి కళ్లాపి చల్లుతున్నాయి. తరువాత, ఏనుగుల కుంభస్థలాలలోని ముత్యాలను సేకరించి.. సింహాలు ముగ్గులు పెడుతున్నాయి. అక్కడ చిలుకలు, గోరింకలు గీతాలు పాడుతున్నాయి. నెమళ్లు పింఛాలు విప్పి ఆడుతున్నాయి.ఆ పర్ణశాలకు ఒకపక్క చెట్టుకింద విభూతి, రుద్రాక్షలు ధరించిన ఒకానొక సిద్ధుడు తపస్సు చేసుకుంటున్నాడు. మరికొన్ని క్రూరమృగాలు భక్తి విశ్వాసాలతో కందమూలాలు తెచ్చి ఆయనకు సమర్పించాయి. ఆయన అనుగ్రహం కోరి దూరంగా ఆయననే చూస్తూ కూర్చున్నాయి.కొంతసేపటికి పర్ణశాల నుంచి సిద్ధుని శిష్యుడొకడు ఈవలకు వచ్చాడు.అతను వచ్చిన కొద్దిసేపటికి సిద్ధుడు కన్నులు తెరిచాడు. శిష్యుడు దారిచూపుతుండగా ఒక తటాకంలో స్నానానికి బయల్దేరాడు.అప్పటివరకూ జరుగుతున్నదంతా దూరంనుంచి గమనిస్తున్న చారాయణుడు ఒక్కసారిగా వెళ్లి.. సిద్ధుని పాదాలపై పడ్డాడు. సిద్ధుని శిష్యుడు వారించబోయాడు."స్వామీ! ధారానగరానికి వెళుతూ ఈ అడవిలో దారి తప్పి ఇటువచ్చాను. మీ తపస్సుకు నేనేవిధంగా భంగం కలిగించను. కాకపోతే మృగాలకు భయపడుతున్నాను. దయచేసి కాపాడండి" అని విన్నవించుకున్నాడు చారాయణుడు."సరే నాయనా! నీకేం భయం లేదు. నువ్వు మాతో ఉండవచ్చు" అంటూ అభయమిచ్చాడు సిద్ధుడు.స్నానానంతరం ముగ్గురూ పర్ణశాలకు చేరుకున్నారు."భైరవా! అతిథికి కావాల్సిన ఏర్పాట్లు చూడు" అన్నాడు సిద్ధుడు.శిష్యుడు కొన్ని కందమూలాలను, పళ్లను తెచ్చి చారాయణుడి ముందు పెట్టాడు. అలసట పోయేలా వాటిని సేవించిన తరువాత కొంత విశ్రాంతి తీసుకున్నాడు చారాయణుడు.ఆ సాయంత్రం తన కథనంతా సిద్ధునికి వినిపించాడు.అది విన్న సిద్ధుడు ఆనందించాడు. చారాయణుని విద్యా వైదుష్యాలకు ముచ్చట పడ్డాడు. ప్రస్థాన త్రయాన్ని గురించి అతనితో కొంతసేపు సంభాషించాడు. చారాయణుడిని తమతోపాటు ఉండవచ్చని చెప్పాడు. మృగాలేవీ బాధించకుండా ఉండేందుకు ఒక తంత్రాన్ని నేర్పించాడు. దానిసాయంతో చారాయణుడు అక్కడ నిర్భీతిగా ఉండసాగాడు.(వచ్చేవారం.. గాడిదగా మారిన శిష్యుడు)

–అనుసృజన:
నేతి సూర్యనారాయణ శర్మ

# కాశ్మీర్‌పై పాక్ ప్రేలాపనలు

కాశ్మీర్‌లో ఎన్నికలు ప్రశాంతంగా సాగాయి. ఉగ్రవాదులు విజృంబిస్తూ..భారత్‌ను అల్లకల్లోలం చేయాలన్న లక్ష్యంతో బరితెగించి కాల్పులకు తెగబడుతున్నారు. పాక్ ఉగ్రవాదులను ఎగదోస్తున్నా..అక్కడి ప్రజలు శాంతినే కోరుకుంటున్నారు. భారత్‌నుంచి విడివడ్డ మనతాను ముక్క పాక్ కుయుక్తులు ఆగడం లేదు. ఉగ్రవాదుల కంపెనీని పెట్టి మనమీదకు ఎగదోస్తూనే ఉంది. ఇది చాలదన్నట్లుగా ఐక్యరాజ్య సమితి వేదికగా పాక్ ప్రధాని షెహబాజ్ కాశ్మీర్‌పై ప్రేలాపనలు దారుణంగా ఉన్నాయి. ఇలాంటి వారిని మన ప్రజాస్వామ్య వాదులు అంటే ఇండియా కూటమి పార్టీల సభ్యులు ప్రోత్సహిస్తున్నారు. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ పునరుద్ద రిస్తామని వీరంతా కంకణం కట్టుకున్నారు.వీరికి మద్దతుగా పాక్ ప్రధాని ప్రేలుతున్నారు.దేశానికి గుదిబండగా ఉన్న కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు అయ్యింది. ప్రజలంతా జనజీవన స్రవంతిలో కిశారు. ఇప్పుడు అక్కడున్న సమస్యల్లా పాక్ ప్రేరేపిత ఉగ్రవాదం తప్ప మరోటి కాదు. దరిమిలా ఉగగ్రవాద గ్రూపులు పెట్రేగుతు న్నాయి. బిజెపి అధికరాంలోకి వచ్చాక జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన బిల్లును రద్దు చేయడంతో ఉగ్రవాదులకు పాలుపోవడం లేదు. కాశ్మీర్‌లో ఉగ్రవాదు ఏరివేతతో పాటు రావణకాష్టంలా రగులుతున్న కాశ్మీర్‌కు చికిత్స చేయడం ద్వారా బిజెపి ప్రభుత్వం సాహసోపేత చర్యలకు పూనుకుంది. దీనిని సమర్థించాల్సిన రాకీయ పార్టీలు తమ స్వార్థ రాజకీయం కోసం కాశ్మీర్‌ను మళ్లీ భారత్ నుంచి వేరు చేసే దుర్మార్గపు ఆలోచనలు చేస్తున్నారు. అదే 370 ఆర్టికల్ పునరుద్దరణ. ఈ దశలో పక్క దేశం పాక్ ప్రధాని కూడా వీరు కోరుకున్నట్లుగానే ఐక్యరాజ్యసమితిలో మాట్లాడారు. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదం కారణంగా ఇంతకాలం కాశ్మీర్‌లో లక్షలాది మంది ప్రాణాలు అర్పించారు. ఈ క్రమంలో కాశ్మీర్ సమస్యలను సవాల్‌గా తీసుకుని, కాశ్మీర్‌ను జల్లెడ పట్టి ఉగ్రవాదుల ఏరివేతకు సంకల్పం తీసుకోవాలి. ఇజ్రాయిల్ తరహా లో కాశ్మీర్‌ను చక్కబెట్టుకోవాలి. శ్రీలంక తరహాలో సైనిక చర్యకు దిగాలి. ప్రపంచ దేశాలు, విపక్షాలు ఎవరు ఏమి చెప్పినా ఇక ఉపేక్షించడానికి ఇది సమయం కాదు. తక్షణమే ఉగ్రవాద నిర్మూలనమే లక్ష్యంగా కాశ్మీర్ ఆపరేషన్ జరగాలి. దేశాన్ని రక్తపాతంలోకి నెడుతున్నక ఉగ్ర మూకలను కత్తికో కండగా చీల్చి చెండాడాలి. భారత్ గడ్డపై ఉగ్రవాదం చేయలేమన్న భయం ఉగ్రవాదుల్లో, ప్రధానంగా పాక్‌లోనే కల్పించాలి. ఉగ్రమూక లను పెంచి పోషిస్తున్న పాక్‌కు మాటలు చెప్పడం మాని అవసరమైతే ఉగ్రమూకలపై దాడులకు తెగించాలి. ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేయాలి. మరోమారు కాశ్మీర్‌లో అడుగు పెట్టలేమన్న రీతిలో ఉగ్రవాదులకు బుద్ది చెప్పాలి. 370 ఆర్టికల్ రద్దు తరవాత కశ్మీర్‌లో ఉగ్రవాదులు ఘాతుకాలను అరికట్టే క్రమంలో సైన్యం చేస్తున్న కృషి అభినందనీయం. వారు ప్రాణాలకు తెగించి పోరాడుతున్నారు. తమ ప్రాణాలు పణంగా పెడుతున్నారు. క్రమంగా పరిస్థితి గాడిలో పడేలా చేస్తున్నారు. ఇంతకాలం ఇస్లామిక్ తీవ్రవాద ముసుగులో ఉగగ్రవాదులు హిందూ పండిట్లు లక్ష్యంగా కాల్చివేతలకు తెగబడుతూ వచ్చారు. అందుకే కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేతను సీరియస్‌గా తీసుకోవాలి. అలాగే అక్కడి పండంట్లతో పాటు సామాన్య ప్రజలకు రక్షణ కల్పించాలి. 370 ఆర్టికల్ రద్దు తరవాత పాక్ ప్రేరేపిత్ ఉగ్రవాదులు మరింతగా పెట్రేగి పోతున్నారు. పాకిస్థాన్ కూడా ఉగ్రవాదులకు మద్దతు ఆపడం లేదు. శ్రీలంకలో తమిళ తీవ్ర వాదులను ఏరేసినట్లుగా అక్కడా ఏరి పారేయాలి. కాశ్మీర్ విషయంలో పాక్‌ను ఏకాకిని చేయడంతో పాటు అవసరమైతే ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రవాద శిబిరాలపై దాడులకు దిగాలి. ప్రధానంగా చొరబాట్లను అరికట్టడం, ఉగ్రవాద ప్రేరేపిత కార్యక్రమాలకు దూరంగా ఉండడం పాక్ చేయలేక పోతోంది. అందుకే ప్రపంచంలో దాని పరువు పోయింది. ద్వైపాక్షిక చర్చలు పట్టాలపైకి ఎక్కి, సామరస్య పూర్వక సంబంధాలు ఏర్పడాలన్న భావనను పాక్ అలవర్చుకోవడం లేదు. అంతేగాకుండా తమ ఉగ్రవాద కార్యకలాపాలను కప్పి పుచ్చుకోవడానికి ఐక్యరాజ్య సమితి వేదికగా అప్పుడప్పుడూ మాటలు పేలుతోంది. ఇరు దేశాల ప్రజల శాంతి కోరుకుంటున్నా అక్కడి పాలకులు, ఉగగ్రవాదులకు ఇస్తున్న ఊతం కారణంగా ఏళ్లుగా నరమేథం సాగుతోంది. పాకిస్తాన్‌లో రాజకీయాలను ప్రత్యక్షంగా, పరోక్షంగా శాసించే సైన్యం, అక్కడి మత ఛాందసవాద శక్తులు భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని ఎగదోయడానికి ప్రయత్నిస్తున్నంత కాలం కాశ్మీర్‌లో శాంతి నెలకొనదని గుర్తించాలి. గత అనుభవాల దృష్ట్యా సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం పాక్ ఎప్పుడూ ప్రయత్ని స్తూనే ఉంటుంది. భారత్‌తో సత్సంబంధాలు నెలకొనడం పాకిస్తాన్ సైన్యానికి కానీ, అక్కడి మత ఛాందస శక్తులకు కానీ ఎంత మాత్రమూ ఇష్టముండదు. సైన్యం, మతఛాందసవాద గ్రూపుల అభిమతానికి విరుద్ధంగా అక్కడి పాలకులు స్వతంత్రంగా వ్యవహరిస్తారా..అన్నది ప్రశ్నార్థకమే. కాశ్మీర్‌పై వేర్పాటువాద గ్రూపులకు సాయాన్ని నిలిపివేయడంలో పాక్ పాలకులు తీరు మారడం లేదు. అందువల్ల మనమే వ్యూహం మార్చాలి. కాశ్మీర్ ప్రజల్లో భరోసా కల్పించడానికి చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవడం ద్వారా ఏమీ సాధించలేమని గుర్తించాలి. కాశ్మీర్‌లో కల్లోలం సృష్టించేందుకు జిహాదిస్టు గ్రూపులు పాకిస్తాన్ భూ భాగాన్ని ఎట్టి పరిస్థితుల్లో ను ఉపయోగించు కోకుండా భారత్ దాడులకు తెగించాలి. సరిహద్దుకిరువైపులా వున్న విచ్ఛిన్నకర గ్రూపు లను నిర్మూలించడంలో భారత్ ముందడుగు వేయాలి. పాకిస్థాన్ గడ్డపై బలం పెంచుకున్న జైష్ ఎ మహ్మద్ ఉగ్రవాద సంస్థ పై ఇక యుద్ధం ప్రకటించాలి. ఎన్ని దాడులు చేసినా భారత్ ఏమి చేస్తుందిలే అన్న ఉగ్రవాదుల ధీమాకు గట్టి సమాధానం ఇవ్వాలి. కాశ్మీర్‌లో శాంతిని నెలకొల్పాలని బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు ఓ రకంగా మెహబూబా ముఫ్తీ, ఒమర్ కుటుంబాలకు తోడు ఇండియా కూటమి సభ్యులు తూట్లు పొడుస్తున్నారు. అక్కడ ఉగ్రవాదులను ఏరివేయాలన్న సంకల్పాన్ని దెబ్బతీస్తున్నారు. కాశ్మీర్ అభివృద్ధికి వేలకోట్ల రూపాయను కేటాయించినా, అక్కడ యువత పాక్ ఉగ్రవాద ఉచ్చులో ఇరుక్కుంటూ భవిష్యత్‌ను సర్వనాశనం చేసుకుంటోంది. తొలిదశలో స్వాతంత్ర్యానంతరం నెహ్రూ అవలంబించిన విధానాల కారణంగా అక్కడ తీవ్రవాదం వేల్లూనుకుంది. ఉగ్రమూకలు తిష్టవేసి హిందువు లను ఊచకోత కోశాయి. లక్షలాది కుటుంబాలను తన్ని తరిమేశాయి. అక్కడే ఉండాలనుకున్న వారిని బలవంతంగా మతం మార్చారు. కాశ్మీర్ పండిట్లను ఊచకోత కోసి,మతం మార్చి నానాహింసలు పెట్టిన సంగతిని మరచిపోలేం. ఇన్ని ఘోరాలు జరిగినా ఏనాడు పట్టించుకోని ప్రభుత్వాలు అక్కడ రాజ్యం ఏలాయి. తమ జాగీర్‌గా వారు అధికారం సాగించారు. కశ్మీర్ సమస్య ఈనాటిది కాదని, ఎప్పటి నుంచో ఉందని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. అందుకు తగిన చికిత్స చేయాల్సిందే.

# వక్రబుద్దిని వీడని పాక్ ప్రధాని

**- ఐక్యరాజ్య సమితిలో కాశ్మీర్ ప్రస్తావన**

**- 370 ఆర్టికల్‌పైనా ప్రేలాపనలు**

**- గట్టిగా తిప్పికొట్టిన భారత్ ప్రతినిధి భవిక మంగళానందన్**

న్యూఢిల్లీ,అక్షర విజేత,



భారత్ చేతిలో ఎన్నిసార్లు భంగపడినా.. దాయాది దేశం పాకిస్థాన్ మాత్రం తన వక్రబుద్ధిని మార్చుకోవడం లేదు. ఐక్యరాజ్య సమితివేదికగా భారత్‌పై పాకిస్థాన్ మరోసారి అక్కసు వెళ్లగక్కగా.. మన దౌత్యవేత్త భవిక మంగళానందన్ గట్టిగా తిప్పికొట్టారు. పాక్ ప్రధాని షెహబాజ్ కశ్మీర్ అంశాన్ని లేవనెత్తి, ఆర్టికల్ 370 రద్దుపై మాట్లాడుతూ.. ఉగ్రవాదం విషయంలో పాకిస్థాన్, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ గురించి మాట్లాడటమేంటో అని గట్టిగా కౌంటర్ ఇచ్చారు. ఈ ప్రపంచ వేదిక దురదృష్టవశాత్తూ అవాస్తవాలను వినాల్సి వచ్చింది. పాకిస్థాన్ ప్రధాని భారతదేశం గురించి ప్రస్తావించడంపై నేను మాట్లాడుతున్నాను. పాక్ సుదీర్ఘకాలంగా సీమాంతర ఉగ్రవాదాన్ని పొరుగు దేశాలపై ఆయుధంగా ఉపయోగిస్తోందని అందరికీ తెలుసు. అలాంటి దేశం హింస గురించి మాట్లాడటం వంచనే అవుతుంది.ఎన్నికల్లో రిగ్గింగ్ చేసే దేశం..ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతోంది. వాస్తవమేంటంటే.. ఆ దేశం మా భూభాగాన్ని కోరుకుంటోంది. జమ్మూకశ్మీర్‌లో ఎన్నికలకు అవాంతరం కలిగించేందుకు నిరంతరం ఉగ్రవాదాన్ని ఉపయోగిస్తోంది. మిలిటరీ సాయంతో నడుస్తూ, ఉగ్రవాదం విషయంలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపుపొందిన పాక్.. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ గురించి మాట్లాడటమా అని భవిక తీవ్రంగా స్పందించారు. ఐరాస జనరల్ అసెంబ్లీ 79వ సెషన్‌లో సాధారణ చర్చ సందర్భంగా ఊహించినట్లుగానే ప్రధాని షహబాజ్ షరీఫ్ జమ్మూకశ్మీర్ అంశాన్ని లేవనెత్తడంతో పాటు ఆర్టికల్ 370 గురించి మాట్లాడటం గమనార్హం. దాదాపు 20 నిమిషాల పాటు చేసిన ప్రసంగంలో తమ దేశంలోని సమస్యలను వదిలేసిన షరీఫ్.. కేవలం కశ్మీర్ గురించే సుదీర్ఘంగా మాట్లాడారు. పాలస్తీనా ప్రజల మాదిరిగా నే జమ్మూకశ్మీర్ ప్రజలు కూడా స్వేచ్ఛ, నిర్ణయాధికారం కోసం పోరాడుతున్నట్లు వ్యాఖ్యానించారు. ఆర్టికల్ 370 రద్దును ప్రస్తావిస్తూ.. శాంతిస్థాపన కోసం 2019 ఆగస్టులో భారత్ ఏకపక్షంగా, చట్టవిరుద్ధంగా చేపట్టిన చర్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. ఐరాస భద్రతా తీర్మానాలకు అనుగుణంగా కశ్మీర్ సమస్యపై శాంతియుత పరిష్కారం కోసం చర్చలు జరపాలన్నారు. ప్రపంచ వేదికలపై జమ్మూకశ్మీర్ అంశాన్ని ప్రస్తావించి భంగపాటుకు గురికావడం పాకిస్థాన్‌కు కొత్తేమీ కాదు. గతంలోను పలుమార్లు ఆయా ఫోరమ్‌లలో చర్చిస్తున్న అంశాలు, వాటి ప్రాముఖ్యతతో సంబంధం లేకుండా భారత్‌పై విషం చిమ్మడమే పనిగా పెట్టుకున్న సందర్బాలు అనేకం. మరోవైపు, జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌లు భారత్‌లో అంతర్భాగమని, విడదీయరాని భాగమంటూ భారత్ ఎప్పటికప్పుడు స్పష్టం చేస్తూ వస్తోంది. కశ్మీర్ సమస్యను లేవనెత్తడం, భారత్‌పై విషం చిమ్మడం మానుకొని తమ దేశంలోని అంతర్గత సమస్యలను పరిష్కరించడంపై దృష్టిపెట్టాలని భారత్ చెబుతున్నా పాకిస్థాన్ వైఖరిలో మార్పు కనబడటం లేదు.

# తెలంగాణ భవన్‌లో జనతా గ్యారేజ్

**- రండి ..సమస్యలు చెప్పండని నేతల పిలుపు**

**క్యూ కట్టిన హైడ్రా బాధితులు.. సమస్యలు వింటున్న నేతలు**



హైదరాబాద్ అక్షర విజేత,

అధికారంలో ఉన్నప్పుడు సమస్యలు చెప్పుకోవాలని వచ్చిన ప్రజలను పట్టించుకోని బిఆర్ఎస్ ఇప్పుడు జనతా గ్యారేజ్ ప్రారంభించింది. సిఎంను కలవాల్సిన అవసరమేముందన్న పెద్దమనిషి ఇప్పుడు మేము ప్రజల సమస్యలు వింటామని ప్రకటించారు. వివిధ సమస్యలు చెప్పుకోవడానికి రండి అంటూ..తెలంగాణ భవన్ తలుపులు తెరిచారు. హైడ్రా చర్యలతో తల్లడిల్లుతున్న ప్రజలు ఇప్పుడు బీఆర్ఎస్ ఆఫీస్‌కు క్యూ కడుతున్నారు. శనివారం ఉదయం నుంచి ఆ ప్రాంతమంతా జనంతో కిక్కిరిసిపోయింది. ప్రజా సమస్యలు వినేందుకు మాజీ మంత్రులు, బీఆర్ఎస్‌లో కీలక నేతలంతా ఆఫీస్‌లోనే తిష్ట వేశారు. బాధితులు చెబుతున్న సమస్యలను వింటున్నారు. వాటిని నోట్ చేస్తున్నారు. అధికారంలో ఉండగా ఇలాంటి ప్రయత్నం చేసివుంటే ప్రజలు బాగు పడేవారు. వారు ఆశీర్వదించే వారు. కానీ చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా ఇప్పుడు జనం గుర్తుకు వచ్చారు.

అధికారంలో ఉండగా అక్రమ కట్టడాలపై కెసిఆర్ మీడియా సమావేశంలో మాట్లాడారు. అక్రమాలను తొలగించాల్సిందేనని అన్నారు. మీడియా సహకరించాలన్నారు. అధికారం పోవడంతో ఇప్పుడు వారి స్టాండ్ రివర్స్ అయ్యింది. హైడ్రా కూల్చివేతలపై కెటిఆర్ మండిపడ్డారు. ప్రజలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారి ఇళ్లను కూల్చేస్తున్న ప్రభుత్వం పెద్దలను మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇలా హైడ్రా బాధితుల కోసం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. వివిధ మార్గాల్లో వారంతా బీఆర్ఎస్‌కు ఫిర్యాదు చేయవచ్చని వెల్లడించారు. న్యాయ సహాయం కూడా చేస్తామని అన్నారు. సోషల్ మీడియా, ఫోన్, మెయిలస్‌తోపాటు నేరుగా వచ్చి ఫిర్యాదులు చేయవచ్చని కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. పక్కా అనుమతులతోనే కట్టించుకున్న భవనాలను ఎలా కూలుస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇలాంటి వారికి బీఆర్ఎస్ ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. తెలంగాణ భవన్ గేట్లు ఎప్పుడూ తెరిచే ఉంటాయని వాళ్లు వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చని పిలుపునిచ్చారు. కేటీఆర్ సహా బీఆర్ఎస్ నేతల పిలుపుతో హైడ్రా బాధితులంతా తెలంగాణ భవన్‌కు క్యూ కట్టారు. ఈ ఉదయం ఏడు గంటల నుంచే ప్రజలంతా అక్కడకు చేరుకున్నారు. మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, హరీష్‌రావు సహా ఇతర ముఖ్య నేతలంతా బాధితులతో మాట్లాడుతున్నారు. వారికి అండగా ఉంటామని చెబుతున్నారు. జ్వరంతో బాధపడుతున్న కేటీఆర్ రావడం లేదని బాధితులకు నేతలు వివరిస్తున్నారు. తనకు ఫీవర్ ఉన్న విషయాన్ని మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పేరుతో నోటీసులు ఇవ్వకుండానే హైడ్రా తమ ఇళ్లను కట్టడాలను కూల్చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు. మరోవైపు నుంచి ఆపరేషన్ మూసీ పేరుతో అధికారులు మార్కింగ్ చేస్తున్న విషయాన్ని నేతల దృష్టికి తీసుకొచ్చారు. ఓవైపు నుంచి హైడ్రా, మరోవైపు ఆపరేషన్ మూసితో తీవ్ర ఒత్తిడికి గురి అవుతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఆందోళన తమలో ఉందని చెప్పుకున్నారు. రాత్రి పూట నిద్ర పట్టడం లేదని కన్నీటి పర్యంతమవుతున్నారు. ఇప్పుడు కట్టిన ఇళ్లకు ప్రభుత్వమే అనుమతులు ఇచ్చిందని.. విద్యుత్ బిల్లులు కూడా అధికారులు వసూలు చేస్తున్నారని గుర్తు చేశారు. టాక్స్ కూడా కడుతున్నామని అన్నింటినీ తీసుకున్న తర్వాత అక్రమ కట్టడాలు ఎలా అవుతాయ న్నారు. బ్యాంకులు లోన్ కూడా ఇచ్చాయని వివరించారు. అధికారికంగా ఇన్న ఉన్నవాటిని అక్రమ కట్టడాలు అని ఎలా అంటారని ప్రశ్నిస్తున్నారు. ఇవే సమస్యలను వారు బిఆర్ఎస్ నేతల ముందు విన్నవిస్తున్నారు. మొత్తంగా ప్రభుత్వంలో ఉండగా వారికి ప్రజలు గుర్తుకు రాలేదు. ప్రతిపక్షంలోకి వచ్చాక గుర్తుకు వచ్చారు. ఇప్పుడయినా ప్రజల కోసం పనిచేసే పార్టీగా బిఆర్ఎస్ గుర్తింపు తెచ్చుకుంటే మంచిదే.